పోలీసుల కాసుల కక్కుర్తిపై

ఎస్పీ కొరడా

- గోరంట్ల హెడ్‌కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు
- వీఆర్‌కు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు

6

ఇన్‌పుట్ సబ్సిడీ స్వాహాపై కలెక్టర్

ఆగ్రహం


- ఉద్యోగం నుంచి చిలమత్తూరు ఎంపీఈఓ తొలగింపు

12

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 అనంతపురం

శనివారం 12 ఆగస్టు 2017

బకాయిల ఘనులు..!





గనులశాఖకు రావాల్సిన మొత్తం

రూ. 146 కోట్లు

- పైసా కూడా చెల్లించని వైనం
- వసూలు చేయలేని దైన్యంలో ఉన్నతాధికారులు
- కోర్టు పరిధిలో కేసులు
- కిందిస్థాయిలో కొట్టేయడంతో కోర్టుకెళ్లిన యాజమాన్యాలు
- పదేళ్లుగా పెండింగ్‌లోనే జరిమానాలు



అనంతపురం జిల్లాపరిషత్తు

ఒకటి కాదు.. రెండు కాదు.. అక్షరాలా 146 కోట్ల రూపాయలు. జిల్లాలోని వివిధ గ్రానైట్ క్వారీల నుంచి గనుల శాఖకు రావాల్సిన బకాయిలివి. జరిమానాల రూపంలో గనులశాఖ ద్వారా ప్రభుత్వ ఖజానాకు చే రాల్సిన ఈ మొత్తంలో ఒక్క పైసాకూడా అందలేదు. జరిమానాలు చెల్లించకుండా పలువురు జగమొండిలా మారారు. అయితే వారి నుంచి గనుల శాఖ ఉన్నతాధికారులు బకాయిలు వసూలు చేయలేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ ఏమీ చేయలేని దైన్య స్థితిలో ఆ శాఖ కొట్టుమిట్టాడుతోంది. బెదిరించి.. అదిరించి.. వసూలు చేసే శక్తి ఆ శాఖకు లేదు. దీనికితోడు సంబంధిత క్వారీలు, పరిశ్రమల యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించాయి. దీంతో వందల సంఖ్యలో వివాదాలు కోర్టు పరిధిలోనే ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ పరిష్కారమై న్యాయస్థానం నుంచి ఆదేశాలు వస్తే తప్ప యాజమాన్యాలు జరిమానాలు చెల్లించే స్థాయిలో లేనట్లు తెలుస్తోంది.

జిల్లాలో గనులు, భూగర్భ శాఖకు భారీస్థాయిలో బకాయిలున్నాయి. గ్రానైట్, క్వార్ట్జ్, ఇతర మైనింగ్ క్వారీల నుంచి కోట్లాది రూపాయలు జరిమానాల రూపంలో రావాల్సి ఉంది. జిల్లావ్యాప్తంగా పదేళ్ల నుంచి ప్రభుత్వ ఖజానాకు అందాల్సిన మొత్తం రూ.146 కోట్లు పెండింగ్‌లోనే ఉండిపోయాయి. జరిమానా లు చెల్లించకుండా జాప్యం చేస్తున్న క్వారీల వెనుక కొందరు రాజకీయ నాయకులు ఉండడం గమనార్హం. జిల్లాలోని మైనింగ్ విభాగంలో గ్రానైట్ క్వారీల నుంచి అక్రమరవాణా భారీ స్థాయిలో జరుగుతున్న ...మిగతా 6లో

వర్షాభావం ఎఫెక్ట్

- నర్సరీలలో కోటి మొక్కలున్నా.... నాటింది 7 లక్షలే
- 40 లక్షల మొక్కలకు డిమాండ్
- నీరుంటేనే ఇస్తామంటున్న అటవీశాఖ

14



ఇసుక ధరలు ఖరారు

- లోడింగ్, రవాణా చార్జీలకు కటీఫ్
- ట్రాక్టర్‌కు రూ.2వేలు, టిప్పర్‌కు రూ.4వేలు
- నిర్ణయించిన ప్రభుత్వం

6

దేశానికి ఆయువు పట్టు కుటుంబ వ్యవస్థ

- సీబీఐ మునుపటి జేడీ లక్ష్మీనారాయణ
- పురంలో వివేకానంద మిలీనియం పాఠశాల ప్రారంభం

14



జ్యోతిని వెలిగిస్తున్న వీవీ లక్ష్మీనారాయణ



విద్యార్థికి బహుమతి ప్రదానం చేస్తున్న యండమూరి వీరేంద్రనాథ్

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్

రాప్తాడు : మంచి నడవడిక, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులు ఎలా చదవాలి.... ఎలా శ్రద్ధ పెట్టాలి... చదువుకున్న అంశాలు గుర్తు పెట్టుకోవడం ఎలా వంటి విషయాలను ప్రయోగాత్మకంగా వివరించారు. విద్యార్థుల జీవిత ప్రమాణాలు, లక్ష్యాలు, సాధనలను తెలియజేశారు. విద్యలో ఉన్నతంగా రాణింపు, విజయాల సాధింపు ప్రయోగాత్మకంగా వివరించారు. ఇదే సందర్భంలో విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ విద్యార్థులను మానసికంగా ఉత్తేజపరుస్తూ ఉపన్యసించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సోమశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సూర్యశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చక్రధర్ రెడ్డి, కోశాధికారి రామసుబ్బమ్మ, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు నాయక్, పీడీలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు

సాగు చేయండి : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలో ప్రస్తుతం ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నట్లు కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ శేషగిరిరావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం జిల్లాలో ఓ మోస్తారు వర్షాలు పడుతున్నాయన్నారు. ఈ వర్షాలకు వేరుశనగకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. డ్రిప్‌ను ఉపయోగించుకొని ఉద్యాన పంటలను మరింతగా ప్రోత్సహించేలా చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో జేసీ రమామణి, జేడీఏ శ్రీరామమూర్తి, సీపీఓ వాసుదేవరావు పాల్గొన్నారు.

జగన్ చిల్లరోడు... 420

ఓటమి భయంతోనే అనుచిత వ్యాఖ్యలు

నంద్యాలలో విజయం టీడీపీదే

ప్రతిపక్ష నేతపై బీకే ఫైర్

అనంతపురం అర్బన్: ప్రతిపక్ష నాయకుడు జగన్ చిల్లర వ్యక్తి, 420 అని జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారధి మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ప్రభుత్వం పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. శుక్రవారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో మేయర్ మదమంచి స్వరూప, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నెట్టెం వెంకటేష్‌తో కలిసి బీకే విలేకరులతో మాట్లాడారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తర్వాత నంద్యాలలో ఉప ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా అక్కడికి వెళ్లి ఓట్లు అడుగొచ్చు.... చేసిన అభివృద్ధి చెప్పుకోవచ్చన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పక్ష నేత జగన్ నోటికొచ్చినట్లు అనుచిత వ్యాఖ్యలు చేస్తుండటం దురదృష్టకరమన్నారు. టీడీపీ పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతి పక్ష నేత దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎంను కాల్చాలి.... ఉరి తీయాలని మాట్లాడుతూ సిగ్గుతో తలదించుకునేలా ప్రవర్తిస్తున్నా డన్నారు. జగన్ కుటుంబం నేర చరిత్రతోనే రాజకీయాల్లోకి వచ్చిందన్నారు. వాళ్ల తాత నరసయ్య అనే వ్యక్తిని చంపి గనులు స్వాధీనం చేసుకున్నారన్నారు. తండ్రి రాజశేఖర్‌రెడ్డి స్వయంగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావుపైనే చెప్పులు వేయించారన్నారు. జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. మారణకాండ సృష్టించి అనేక కుటుంబాలను పొట్టనపెట్టుకున్నారన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా... అరాచకాలు సృష్టించాలను కున్నా నంద్యాలలో విజయం మాదేనన్నారు. మంచి మెజార్టీతో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుస్తున్నారన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా ముఖ్యమంత్రి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఏడాదిలో పట్టిసీమ నిర్మించారన్నారు. అభివృద్ధి పనులు చేసి నందుకే సీఎంను కాల్చిచంపాలా.... ఉరితీయాలా... బుద్ధి, జ్ఞానం లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నీవు ఎన్ని నాటకాలు ఆడినా జనం నమ్మరు... సీఎం కాలే వన్నారు. బుద్ధి, జ్ఞానం తెచ్చుకుని బతుకు... లేదంటే భవిష్యత్తులో నీవు కనుమరుగు కావడం ఖాయమని హెచ్చరించారు.



మాట్లాడుతున్న బీకే పార్థసారధి.. మేయర్ స్వరూప, వెంకటేష్

ఎన్నికల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

రాష్ట్ర ఎన్నికల అధికారి భన్వర్‌లాల్

అనంతపురం కలెక్టరేట్ : భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ ఆదేశించారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. 2014 ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చులపై నమోదైన కేసుల వివరాలు అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రత్యేక కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై విచారించి అర్హుల జాబితా తయారు చేసి పంపాలని సూచించారు. 2014 సంవత్సరం నుంచి ఈ ఏడాది జూలై నెలాఖరు వరకు సంభవించిన మరణాల వివరాలు సేకరించి వారి పేర్లను జాబితాలో నుంచి తొలగించాలన్నారు. కలెక్టర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదులో వచ్చిన దరఖాస్తులను ఈనెల 16వ తేదీలోగా విచారణ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జేసీ రమామణి, డీఆర్‌ఓ మల్లీశ్వరి, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్బయ్య, డీటీ భాస్కర్‌నారాయణ పాల్గొన్నారు.

ఎంపీపీ అమరేంద్రకు మంత్రి పరిటాల పరామర్శ



ఎంపీపీ అమరేంద్రను పరామర్శిస్తున్న మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్

చెన్నేకొత్తపల్లి: హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీకే పల్లి ఎంపీపీ అంకే అమరేంద్రను స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత, తనయుడు పరిటాల శ్రీరామ్ శుక్రవారం పరామర్శించారు. శంషాబాద్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎంపీపీ, జడ్పీటీసీ గాయపడిన విషయం తెలిసిందే. దీంతో విషయం తెలుసుకున్న మంత్రి, తనయుడు శ్రీరామ్‌లు ఉదయం నిమ్స్‌కు వెళ్లి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరాతీశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

కసాపురం

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం తెల్లవారుజామున శ్రీసీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులకు ఊంజల సేవ నిర్వహిస్తారు. 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో 12 న శనివారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.



మినీ లోకం



ఎస్ఎస్ఏ ఎఫ్ఏఓగా విమలాదేవి

అనంతపురం అర్బన్ : సర్వశిక్షా అభియాన్ శాఖ ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ (ఎఫ్ఏఓ)గా విమలాదేవి నియమితులయ్యారు. జిల్లా ట్రెజరీ శాఖ పరిధిలో ముదిగుబ్బ ట్రెజరీ ఎస్‌టీఓగా ఆమె పనిచేస్తున్నారు. అయితే ఆమెకు ఏఓగా పదోన్నతి కల్పించి ఎస్ఎస్ఏ రాష్ట్ర శాఖకు అలాట్ చేశారు. ఆమెను ఖాళీగా ఉన్న అనంతపురం ఎస్ఎస్ఏ ఎఫ్ఏఓగా నియమిస్తూ ఎస్పీడీ గుర్రం శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం ఉత్తర్వులు జిల్లా ఎస్ఎస్ఏకు చేరాయి. ఆమె సోమవారం బాధ్యతలు చేపట్టే అవకాశాలున్నట్లు సమాచారం.

16న అనియత విద్యా బోధకులు, పర్యవేక్షకుల సమావేశం

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలో 2001వ సంవత్సరం మార్చి నెల వరకు పనిచేసిన అనియత విద్యా బోధకులు, పర్యవేక్షకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తాడిమర్రి వెంకటేశు ఒక ప్రకటనలో తెలిపారు. జీవో నెంబర్ 93 మేరకు ఈ పథకంలో పనిచేసిన పదో తరగతి నుంచి డిగ్రీ, బీఈడీ పూర్తి చేసిన వారికి సీఆర్‌పీఎస్‌లుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈనేపథ్యంలో గతంలో పనిచేసిన అనియత విద్యా బోధకులు, పర్యవేక్షకులతో ఈనెల 16వతేదీన కదిరి సమీపంలోని మలకవేముల క్రాస్‌లోని కాసిరెడ్డి నాయన ఆశ్రమంలో ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 9441950789 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పారిశ్రామిక వాడలో జేసీ పర్యటన

హిందూపురం రూరల్ : హిందూపురం మండలం తూమకుంట పారి శ్రామికవాడలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ రమామణి పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన, చేయబోయే పరిశ్రమల గురించి ఆమె అధికారులతో ఆరా తీశారు. దేవరపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన ఎక్సెల్ రబ్బర్ ఫ్యాక్టరీకి చెందిన గోడౌన్ పరిశీలించారు. గోడౌన్‌లో భద్రపరిచిన ముడిసరుకు, రబ్బర్ ఫ్యాక్టరీలో తయారుచేసే వస్తువుల గురించి ఫ్యాక్టరీ యాజమాన్యం, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలో రబ్బ ర్ టైర్లు, ట్యూబ్‌ల తయారీలో వాడే సల్ఫర్ డయాక్సైడ్ రసాయనాన్ని జనావాస ప్రాంతాలకు దూరంగా భద్రపరచాలని ఆమె సూచించారు. ఎ క్స్‌ప్లోజివ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీటీ మైను ద్దీన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి రికార్డుల నిర్వహణపై..

జాయింట్ కమిషనర్ అసంతృప్తి

నాలుగు మండలాల్లో ఉపాధి పనుల పరిశీలన

అనంతపురం అర్బన్ : గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. శుక్రవారం ఉదయం జిల్లాకు చేరుకున్నారు. తొలుత గార్లదిన్నె మండల కార్యాలయంలో ఉపాధి పథకం రికార్డులు పరిశీలించారు. కొన్ని సక్రమంగా లేకపోవడంతో అసం తృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అంశం పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. పంచాయతీల స్థాయిలోనూ రికార్డులు అమలు పక్కాగా ఉండాలన్నారు. లేదంటే ఉద్యోగాలు ఊడిపోతాయని ఉపాధి సిబ్బందిని ఆయన హెచ్చరించారు. అటు నుంచి కూడేరు మండలం కమ్మూరు, సీకే పల్లి మండలం గంగినేపల్లి, కొత్తచెరువు మండలం నీరజాపురం గ్రామాలకు వెళ్లి ఉపాధి పనులు పరిశీలించారు. ప్రధానంగా బోడి కొండలపై చెట్ల పెంప కాన్ని తనిఖీ చేశారు. నాటిన మొక్కలు ఏ మాత్రం బతికాయి... ఉపాధి శాఖ అధికారులు, సిబ్బంది ఏ విధంగా పని చేశారు వంటి వాటిని పరిశీలించారు. శనివారం కూడా జాయింట్ కమిషనర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పనులను పరిశీలించనున్నారు. దీంతో ఉపాధి అధికారులు, సిబ్బంది మరింత అలర్ట్ అయ్యారు.

జెండా పండుగ

ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

జేసీ-2 ఖాజామొహిద్దీన్

అనంతపురం కలెక్టరేట్ : జెండా పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జేసీ-2 ఖాజామొహిద్దీన్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దిన వేడుకల నిర్వహణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. సభావేదిక, ప్రొటోకాల్, పార్కింగ్, మార్చ్‌ఫాస్ట్, ఫొటో ఎగ్జిబిషన్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు, అవార్డుల ప్రదానోత్సవం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన ఆరా తీశారు. నిర్ధేశించిన మేరకు జెండా పండుగ వేడుకలు నిర్వహించాలన్నారు. అన్ని శాఖాధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా యంత్రాంగానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈనెల 15వ తేదీ ఉదయాన్నే తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఆ తర్వాత పోలీసు పరేడ్ మైదానంలో జరిగే కార్యక్రమానికి అధికారులు హాజరుకావాలన్నారు. వేడుకలకు హాజరయ్యే వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈనెల 14వ తేదీ లోగా నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేసేలా పనులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ మలోల, తహసీల్దార్ అన్వర్‌హుస్సేన్, నగర పాలక సంస్థ కమిషనర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దేశ, రాష్ట్ర వ్యాప్త

సమస్యలపై ప్రచారోద్యమం

ఆగస్టు 15 నుంచి 30 వరకూ కొనసాగింపు

సీపీఎం కేంద్రకమిటీ సభ్యుడు శ్రీనివాసరావు వెల్లడి

రెండోరోజూ కొనసాగిన సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

అనంతపురం టౌన్ : దేశ, రాష్ట్ర వ్యాప్త సమస్యలపై ఆగస్టు 15 నుంచి 30వ తేదీ వరకు ప్రచారోద్యమాన్ని చేపట్టనున్నట్లు సీపీఎం కేంద్రకమిటీ సభ్యుడు శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక జీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో భాగంగా శుక్రవారం రెండోరోజున పలు అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. అనేక రాష్ట్రాల్లో రైతాంగం వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనూ గిట్టుబాటుధర, కరువు సమస్యలతో రైతులు సతమతమవుతున్నారని తెలిపారు. రుణమాఫీ, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచేలా ఇక్కడ ప్రచారోద్యమాన్ని నిర్వహించాలన్నారు. రైతు పంట పండించడానికయ్యే ఖర్చుపై అదనంగా 50శాతం ఆదాయం లభించేలా చూడాలన్నారు. ఇది ఎన్నికలకు ముందు బీజే పీ ఇచ్చిన హామీనేనని గు ర్తు చేశారు. దీన్ని అమలు చేయాలని తాము కోరు తున్నట్లు తెలిపారు. మ హిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో ఇటీవలి కాలంలో దళితలపై దా డులు పెరిగాయని ఆం దోళన వ్యక్తం చేశారు. గ రగపర్రు, దేవరపల్లి త దితర ప్రాంతాల్లోనే కాకుం డా ఇతర చోట్లా దళితులపై దాడులు అధిక మయ్యాయన్నారు. ఈ అంశాలపై పోరాటం నిర్వహించాలని సీపీఎం భావిస్తోందన్నారు. దేశవ్యాప్త సమస్యలతో పాటు రాష్ట్రంలోని పలు అంశాలనూ చేర్చి ప్రచారోద్యమాన్ని 15 రోజుల పాటు రాష్ట్రంలో కొనసాగించాలని రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశాల్లో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కరువును జాతీయ విపత్తుగా గుర్తించాల్సిందే..

కేంద్రమే సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలి

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు దిగుతాం

సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్

ఆర్డీఓ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

నిరసనకారుల అరెస్టు... విడుదల



అనంత కరువుపై ఆర్డీవో కార్యాలయం ఎదుట అన్నం ప్లేట్లలో మట్టి, రాళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

అనంతపురం సెంట్రల్ : జిల్లాలో నెలకొన్న కరువును జాతీయ విపత్తుగా గుర్తించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆందోళన ఉధృతం కావడంతో నాయకులు, పోలీసుల వాగ్వాదంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ జిల్లా కరువును జాతీయ విపత్తుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. 27 ఏళ్లుగా జిల్లా రైతులను కరువు పట్టిపీడిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 63 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందన్నారు. అయితే సహాయ చర్యలు మాత్రం నేటికీ చేపట్టలేదన్నారు. జిల్లాను ప్రత్యేక ప్యాకేజీతో కేంద్రమే ఆదుకోవాలన్నారు. ప్రభుత్వాలు ఇదే నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. అ నంతరం ఆర్డీఓ కార్యాలయంలోకి నిరసన కారులు చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు అడ్డుకోవ డంతో ఉద్రిక్తత చోటుచేసు కుంది. ఈ నేపథ్యంలో పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేశారు. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కా ర్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు జాఫర్, నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మ ల్లికార్జున, కాటమయ్య, వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, మహిళా సమా ఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, ఏఐ వైఎఫ్ నాయకులు రమణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు జాన్సన్, మనోహర్ పాల్గొన్నారు.

తుంగభద్ర నుంచి హెచ్చెల్సీకి నీటి విడుదలపై

బళ్లారి కలెక్టర్ హామీ

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా ప్రజల తాగునీటి అవసరాల కోసం తుంగభద్ర నుంచి హెచ్చెల్సీకి నీటి విడుదలపై బళ్లారి కలెక్టర్ హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి బళ్లారి కలెక్టర్‌తో ఆయన ఫోన్ ద్వారా మాట్లాడారు. శ్రీశైలం డ్యాంలో నీటి కొరత, పీఏబీఆర్, ఎంపీఆర్, చిత్రావతి రిజర్వాయర్లల్లో జిల్లాలో తాగునీటి అవసరాలకు తగిన నీరు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బళ్లారి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. తుంగభద్ర నుంచి హెచ్చెల్సీకి నీరు విడుదల చేసేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. బళ్లారి కలెక్టర్ రాంమనోహర్ ప్రసాద్ స్పందిస్తూ ఈనెల 13వ తేదీ జరిగే తుంగభద్ర బోర్డు కమిటీ సమావేశంలో ఈ విషయంపై చర్చించి జిల్లాలో తాగునీటికి అవసరమైన నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

సౌకర్యాలను మెరుగుపరచండి : ఆర్‌ఎస్‌వైఎఫ్

కళ్యాణదుర్గం టౌన్: పట్టణంలోని రాజాజీ ఐటీఐ కళాశాలలో సౌకర్యాలు మెరుగుపరచాలంటూ ఆర్‌ఎస్‌వైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమనాథ్, శివ, చిత్తయ్య, తదితరులు తహసీల్దార్ శ్రీనివాసులుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, కళాశాలలో సౌకర్యాలు, సాంకేతిక పరికరాలు కూడా లేవని, ఫీజు రియంబర్స్‌మెంట్ కింద మంజూరైన మొత్తాన్ని కూడా విద్యార్థులకు సక్రమంగా అందించడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామన్నారు.



నిఘా నేత్రం చూస్తోంది

దొంగతనాల నివారణలో పోలీసుల ముందడుగు

సత్ఫలితాలనిస్తున్న నూతన విధానం

కళ్యాణదుర్గం టౌన్: ప్రజలు ఇంటికి తాళం వేసి ఏదైనా ఊళ్లకు కానీ, యాత్రలకు కానీ వెళుతున్నారా.? మీఇంట్లో విలువైన వస్తువుల భద్రతపై ఆందోళన చెందుతున్నారా... లేక దొంగల భయం వెంటాడుతోందా.. ఇకపై ఎలాంటి అనుమానం లేకుండా నిశ్చింతగా ఉండవచ్చు. అందుకు పోలీస్ శాఖ సరికొత్త విధానాన్ని అమలులోకి తెచ్చింది. మీవద్ద ఉన్న ఆండ్రాయిడ్ ఫోన్‌లో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని దాని ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తే ఇళ్లలో సీసీ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటుచేస్తారు. ఇంట్లోకి ఎవరైనా ప్రవేశిస్తే పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూంను అలర్ట్ చేసి మెసేజ్‌తో పాటు సైరన్ మోగుతుంది. దీంతో వెంటనే దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుందని డీఎస్పీ వెంకటరమణ వివరించారు. తొలుతగా కళ్యాణదుర్గం పట్టణంలో ప్రయోగాత్మకంగా అమలుచేస్తున్నట్లు వివరించారు. సాంకేతికతను అందిపుచ్చుకునే విషయంలో పోలీస్ శాఖ ముందడుగు వేసింది. ఇంటి దొంగలను పట్టుకునేందుకు ఆధునిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇంటర్‌నెట్ ద్వారా ఇంటికి భద్రత కల్పించేందుకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం అమలుకు శ్రీకారం చుట్టింది. గత ఎస్పీ రాజశేఖర్‌బాబు సాంకేతికతకు పెద్దపీట వేస్తూ ఈ యాప్‌ను రూపొందించారన్నారు.

రిజిస్ట్రేషన్ ఇలా

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను అవసరమైన వారు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో మొబైల్ అప్లికేషన్ ద్వారా ముందు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంది. ఇంటికి తాళం వేసే ముందు ఆండ్రాయిడ్ మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. తరువాత ఇంటి అడ్రస్, సెల్ నెంబర్ నమోదు చేయాలి. ఈ ప్రక్రియ అంతా ఇంటి లోపలే జరగాలి. బయట ఉండి చేయకూడదు. తరువాత వారి ఫోన్‌కు ఓటీపీ నెంబర్‌తో యూజర్ ఐడీ వస్తుందని, ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో ఈ యూసర్ ఐడీతో యాప్‌లోని రిక్వెస్ట్ పోలీస్ వాచ్ ద్వారా మీరు ఏ రోజు ఎక్కడికి వెళుతున్నారు, తిరిగి ఎప్పుడు వస్తారో తెలియజేయాల్సి ఉంటుంది. పోలీసులు వెంటనే ఇంటికి వచ్చి సీసీ కెమెరాలు మాత్రమే ఏర్పాటుచేస్తారు. వాటిని స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు జిల్లా కమాండ్ కంట్రోల్ రూంకు కూడా అనుసంధానం చేస్తారు.

పనితీరు ఇలా.

ఇంట్లో ప్రత్యేక వైఫై కెమెరాలను ఏర్పాటుచేసి దానిని ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తారు. ఈ కెమెరా మనిషి కదలికను పసిగట్టి ఆయా కంట్రోల్ రూంలకు సమాచారం అందిస్తుంది. దీంతో అప్రమత్తమైన పోలీసులు యజమానిని సైతం అలర్ట్ చేసే మెసేజ్‌లతో పాటు వీడియో క్లిప్‌లను కూడా నిక్షిప్తం చేస్తూ దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుంది.

ప్రజలు సహకరించాలి : డీఎస్పీ వెంకటరమణ

లాక్డ్ హౌస్ మొబైల్ మానిటరింగ్ సిస్టంను ప్రయోగాత్మకంగా పట్టణంలో అమలుచేస్తున్నాం. ఇప్పటికే ఎనిమిది కెమెరాలతో నిఘా వ్యవస్థను పటిష్టం చేశాం. ప్రజలు కూడా ఇంటి భద్రతపై దృష్టి సారిస్తున్నారు. వారి స్పందనను బట్టి వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాం. ప్రజల స్పందనలు బట్టి సేవలను అందుబాటులోకి తీసుకొస్తాం.



యాప్ గురించి వివరిస్తున్న డీఎస్పీ, సీఐ



బాదన్న కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ జేసీ, టీడీపీ నాయకులు

బాదన్న కుటుంబానికి ఎంపీ జేసీ పరామర్శ

కళ్యాణదుర్గం టౌన్: వాల్మీకి సమాఖ్య డైరెక్టర్ బాదన్న ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. టీడీపీ నాయకులు ఉన్నం మారుతీచౌదరి, చౌళం మల్లికార్జున, ఆర్‌జీ శివశంకర్, బీకే గోవిందప్ప, జేసీ రామన్న, జయం పురుషోత్తం తదితరులతో కలిసి ఎంపీ.. బాదన్న ఇంటికెళ్లారు. కుటుంబికులను పరామర్శించారు. ఎంపీ మాట్లాడుతూ.. అంచెలంచెలుగా బీసీ నాయకుడిగా ఎదిగిన బాదన్న.. ఇతరులకు సాయం చేయబోయి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. రాజకీయ నాయకుడు తమ దగ్గరికి వచ్చే వారికి సాయం చేయాలనుకుంటాడనీ, ఇలా కూడా ముప్పు వాటిల్లుతుందని గ్రహించలేకపోయారన్నారు. బాదన్న కుటుంబానికి పార్టీతోపాటు తామందరం అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొల్లాపురప్ప, నారాయణ, గౌరీనాథ్‌రెడ్డి, రమేష్, రమణ పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

శెట్టూరు: మండల పరిధిలోని కైరేవు ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్, సర్పంచ్ గొర్ల జయమ్మ, ఎంపీటీసీ తిప్పారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్దతో విధులు నిర్వర్తించినప్పుడే సమాజంలో గురువుకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మురళీకృష్ణారెడ్డి, షషావలీఖాన్, తిప్పేస్వామి, హరిణిలను పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, బజ్జేనాయక్, విజయ్, కృష్ణమూర్తి, రమణమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ ఓబులపతి విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ

బ్రహ్మసముద్రం: వినాయక చవితిని పురస్కరించుకుని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ రెహమాన్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి వినాయక చవితి సందర్భంగా పాటించాల్సిన నిబంధనలపై వివరించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన నాగిరెడ్డిపల్లి, కపటనింగనహళ్లి గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు వీలులేదని పేర్కొన్నారు. విగ్రహాలను ఏర్పాటుచేసే సమయంలో నిబంధనలను పాటించి ఘర్షణలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన ఉత్సవ కమిటీలదేనన్నారు. ఊరేగింపు సమయంలో నిబంధనలను అతిక్రమించి ఘర్షణలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

సమస్యాత్మక గ్రామాన్ని పరిశీలించిన పోలీసులు

బ్రహ్మసముద్రం: మండలంలో సమస్యాత్మక గ్రామమైన నాగిరెడ్డిపల్లిని ఎస్ఐ రెహమాన్ శుక్రవారం పరిశీలించారు. గ్రామస్తులతో ఎస్ఐ మాట్లాడుతూ మారెమ్మ జాతర, వినాయక చవితి పండుగలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు దిగకూడదని సూచించారు. వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేయకూడదని, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇచ్చేది లేదన్నారు. గ్రామస్తులు పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై ఆర్డీఓ సమీక్ష

కళ్యాణదుర్గం టౌన్: ఈనెల 15వ తేదీన తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించే స్వతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆర్డీఓ కేఎస్ రామారావు మండల స్థాయి అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 71వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నదే లక్ష్యమని, అందుకోసం ప్రగతి నివేదికలను సమగ్రంగా సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఆయా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించడంతో పాటు వివిధ శాఖల అధికారులతో ప్రగతి నివేదికలపై చర్చించారు. ఈ సమావేశంలో తహసీలార్ శ్రీనివాసులు, ఎస్ఐ శంకర్‌రెడ్డి, ఎంఈఓ విజయకుమారి, మున్సిపల్ మేనేజర్ అస్లాంబాషా, ఏపీఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి : ఎమ్మార్పీఎస్

కళ్యాణదుర్గం రూరల్: మండల పరధిలోని దాసంపల్లిలో ఈనెల 30న జరిగే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కుంటిమిద్ది ఓబుళేషు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశానికి ఆయనతో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కణేకల్లు కృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. దళితులు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహాసభకు స్థానిక ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరితో పాటు పలువురు ప్రపజాప్రతినిధులు హాజరవుతారని, ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీస్ నాయకులు ఆంజినేయులు, కుళ్లాయప్ప, తిప్పేస్వామి, గూబనపల్లి నాగరాజు, వన్నూరుస్వామి, నీలకంఠ, ఎంఎస్ఎఫ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి : ఎంపీడీఓ

బొమ్మనహాళ్ : గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ప్రభుత్వం అన్ని సహాయ సహకారాలు అందిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అన్నారు. శుక్రవారం దర్గాహోన్నూరు ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఏ ద్వారా క్రీడామైదానాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను పర్యవేక్షించారు. ప్రధానంగా విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఇతర ఆటల పోటీల్లో నైపుణ్యం పెంచుకుని మండల స్థాయి నుంచే కాక జోనల్, జిల్లా స్థాయి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేందుకు తర్ఫీదు పొందాలన్నారు. కార్యక్రమంలో ఈసీ మునెప్ప, హెచ్ఎం క్రైస్ట్ మేరీ, సర్పంచ్ కేశప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూగేపల్లిలో వనం - మనం కార్యక్రమం

బ్రహ్మసముద్రం: మండలంలోని సూగేపల్లిలో చన్నమల్లేశ్వర స్వామి సమాధుల వద్ద శుక్రవారం వనం - మనం కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ సత్యనారాయణ, మఠం ఏజెంట్ మల్లికార్జున గౌడ్‌లు మొక్కలు నాటారు. గురువారం రాత్రి వర్షం కురవడంతో మొక్కలు నాటేందుకు అనువుగా ఉండడంతో నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న సర్పంచ్ తదితరులు

మధ్యాహ్న భోజన వివరాలను యాప్‌లో పొందుపరచండి

శెట్టూరు: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం తీసుకున్న విద్యార్థుల వివరాలను సంబంధిత యాప్ ద్వారానే పంపాలని ఎంఈఓ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా పాఠశాలకు కేటాయించిన బియ్యాన్ని ప్రతినెలా 10వ తేదీలోగా డీలర్ల వద్ద నుంచి తీసుకోవాలన్నారు. ప్రతిభా పురస్కారాల అవార్డుల కోసం విద్యార్థుల వివరాలను, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్‌లను ఎమ్మార్సీలో అందజేయాలన్నారు. గడువుతేదీ లోగా వివరాలను యాప్‌లో పొందుపరచాలని సూచించారు.

రాయదుర్గం సమాచారం

ఘనంగా షాబాజ్ దివాన్ వలీ షంషేర్ ఉరుసు



షంషేర్‌ను ఊరేగిస్తున్న భక్తులు

బొమ్మనహాళ్ : మండలంలోని కళ్లుహోళలో వెలసిన షాబాజ్ దివాన్ వలీ ఉరుసు సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున షంషేర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన షంషేర్‌ను భక్తులు, నిర్వాహకులు గ్రామవీధులలో ఊరేగించారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. షంషేర్‌ను అనేక మంది భక్తులు, గ్రామస్థులు దర్శించుకున్నారు. భక్తులు, ముస్లింలు స్వామివారి దర్గాను దర్శించుకుని పుష్పమాలలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ సర్పంచ్ పవిత్ర ఈరణ్ణగౌడ్, కుటుంబ సభ్యులు స్వామివారికి పుష్పమాలలు సమర్పించారు. గ్రామవీధులలో షంషేర్‌ను డప్పువాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి దర్గా వద్దకు చేర్చారు. యూసుఫ్ ఖాజీ ఆధ్వర్యంలో స్వామివారికి చదివింపులు, ప్రార్థనలు నిర్వహించారు.

బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

గుమ్మఘట్ట : ప్రభుత్వం గ్రామాల్లో బెల్టు షాపులను నిర్వహించకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీచేసినా కొంతమంది అక్రమంగా నిర్వహిస్తున్నట్లు గుమ్మఘట్ట ఎస్ఐ హైదర్‌వలీ తెలిపారు. అందిన సమాచారం మేరకు గొల్లపల్లి, రంగచేడు గ్రామాల్లో అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులను బైండోవర్ చేసి ఇకపై నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జే వెంకటాంపల్లిలో పారిశుధ్య పనులు

గుమ్మఘట్ట : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో ఆరోగ్య సిబ్బంది పారిశుధ్య పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం జే వెంకటాంపల్లి గ్రామంలో ఆరోగ్య కార్యకర్త మమత, అంగన్‌వాడీ కార్యకర్త పార్వతమ్మ, ఆశ వర్కర్లు గ్రామంలోని డ్రైనేజీలన్నీ శుభ్రపరచి, బ్లీచింగ్ చల్లించారు. దోమలు పుట్టకుండా మురికి వాడలను శుభ్రం చేయించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

గుమ్మఘట్ట : వేదావతి హగరి నుంచి రాయదుర్గం పట్టణానికి ట్రాక్టర్ ద్వారా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను తహసీల్దార్ అఫ్జల్ ఖాన్ శుక్రవారం సీజ్ చేశారు. పట్టణానికి చెందిన జగదీష్ మండలంలోని భూపసముద్రం గ్రామం వద్ద ఉన్న వేదావతి హగరి నుంచి రాయదుర్గం పట్టణానికి ఇసుక అక్రమంగా రవాణా చేస్తుండగా దేవరెడ్డిపల్లి వద్ద తహసీల్దార్ సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. అనంతరం రూ.3 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఇకపై ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే అధిక మొత్తంలో అపరాధ రుసుం విధించనున్నట్లు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో నగదు రహిత లావాదేవీలు జరపండి

కణేకల్లు : రైతులకు ఎరువులు అందించే దుకాణాల్లో నగదు రహిత లావాదేవీలను జరపాలని టెక్నికల్ డీడీవో రంగస్వామి సూచించారు. శుక్రవారం కణేకల్లులోని వ్యవసాయ కార్యాలయంలో కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో ఎరువుల దుకాణదారులతో ఆయన సమావేశమయ్యారు. ప్రతి దుకాణదారుడు రైతులకు ఎరువులు అందించేటప్పుడు వారి వేలిముద్రలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రైతులకు ఎరువులు విక్రయించి వారి ఖాతాల ద్వారా దుకాణదారుల ఖాతాలకు నగదు జమ చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను ప్రతి దుకాణదారుడు పాటించి నగదు రహిత లావాదేవీలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కణేకల్లు ఏవో శ్రీనివాసులు, అహ్మద్‌బాషా, ఏఈవో విజయ్‌కుమార్, చెన్నవీర స్వామి పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

కణేకల్లు : మండల కేంద్రంలోని హిందూ ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాలల్లో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులను శుక్రవారం తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. హిందూ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న హరినాథరెడ్డి, చెన్నారెడ్డితో పాటు హిందూ బాలుర పాఠశాలలో పనిచేస్తున్న గోపాల్‌రెడ్డి, సూర్యకాంతరెడ్డి ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియలో ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. వీరందరినీ ఆయా పాఠశాలల్లో తోటి ఉపాధ్యాయులతో పాటు ఎంఈవో బసవరాజుగౌడ్ శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషారెడ్డి సుజాత, శివారెడ్డి, ఓబన్న, రామ్మోహన్‌రెడ్డి, సువర్ణ, మంజుల, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

కళాశాల చదువు విద్యార్థులకు కీలకం : డీఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటరమణ

కళ్యాణదుర్గం టౌన్: ప్రతి విద్యార్థి జీవితంలో కళాశాల చదువు ఒక మైలురాయి వంటిదని, దానిని చదువుల ఒడిగా భావిస్తే భవిష్యత్తు వెలుగులు నింపుతుందని డీఎస్పీ వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల అధ్యక్షత వహించగా, డీఎస్పీతో పాటు మల్లెల నరసింహమూర్తి, సీఐ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఎక్కువని, కష్టానికి తగ్గ ఫలితాన్ని నైపుణ్యం వారి సొంతమన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడం గురు వృత్తిపైనే ఆధారపడి ఉందన్నారు. దోచుకోవడానికి కూడా దొరకనిది ఒక్క విద్య మాత్రమేనని, దానికి పేదరికం ఏమాత్రం అడ్డుకాదన్నారు. అనంతరం సీఐ శివప్రసాద్ విద్యా ప్రాముఖ్యతతో పాటు ర్యాగింగ్ చట్టాలు, వేధిస్తే విద్యార్థులకు పడే శిక్షలు, విద్యార్థులు కళాశాలల్లో పాటించాల్సిన నియమాలను గురించి సమగ్రంగా వివరించారు. అలాగే ప్రతిభ సాధించిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందించారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సభికుల్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రగతి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'రైతు సేవలో రెవెన్యూ శాఖ' కార్యక్రమం

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభలో భూసంబంధిత సమస్యలు, సర్వే నెంబర్లకు సంబంధించి రికార్డుల్లో నమోదు చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఇందుకు సంబంధించి 15అర్జీలు అందజేశారు. అదే విధంగా తమకు రేషన్‌కార్డులు లేనందున ఎన్టీఆర్ గృహ గ్రామీణ పథకానికి దరఖాస్తు చేసుకోలేదని, మొదట రేషన్‌కార్డులు అందజేసి ఇళ్లు మంజూరుచేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తహసీల్దార్‌ను కోరారు.

కంబదూరు (కురాకులపల్లి): ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు అవుతేనే వందశాతం విజయవంతం చేసేందుకు అవకాశం ఉంటుందని ఎంపీడీఓ శివారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కురాకుపల్లిలో ఎన్టీఆర్ పక్కా గృహాల మంజూరు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సూర్యప్రకాష్, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలోని ఆర్డీటీ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సుకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించకపోతే నిర్మాణాలు ఎలా చేపట్టాలి?

కంబదూరు: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ముందుగా బిల్లులు చెల్లిస్తేనే నిర్మాణాలు చేపడుతామని, అలాకాకుండా బిల్లులు చెల్లించకపోతే నిర్మాణాలు ఎలా చేపట్టాలో మీరే సమాధానం చెప్పాలంటూ తహసీల్దార్ రఫీక్ అహ్మద్‌ను గ్రామస్తులు ప్రశ్నించారు. శుక్రవారం మండల పరిధిలోని రాళ్లపల్లి, రాళ్ల అనంతపురంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు వెళ్లిన అధికార బృందానికి గ్రామస్తులే ఎదురు ప్రశ్న వేశారు. రాళ్ల అనంతపురంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని నెలలు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు చెల్లించకపోవడంతో లబ్ధిదారులందరూ అప్పుల పాలవుతున్నారు. బిల్లుల మంజూరులో భరోసా ఇస్తే నిర్మాణాలను వేగవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ అశోక్ పాల్గొన్నారు.

బుడిమేపల్లిలో సామూహిక సీమంతాలు

బ్రహ్మసముద్రం: మండలంలోని బుడిమేపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1లో శుక్రవారం గర్భవతులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త సబీహా అంగన్‌వాడీ కేంద్రంలోని గర్భవతులకు పసుపు, కుంకుమ, జాకెట్ ఇచ్చి సీమంతాలను నిర్వహించారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లితో పాటు బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, క్రమం తప్పకుండా వైద్య చికిత్సలు చేయించుకుని ఐరన్ మాత్రలను తీసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం సురక్షితమన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

కురిసిన వర్షం... రైతు మోములో ఆనందం

కళ్యాణదుర్గం రూరల్: మండలవ్యాప్తంగా గురువారం రాత్రి కురిసిన వర్షం రైతు మోములో ఆనందం నింపింది. ఖరీఫ్ విత్తన వేరుశెనగ సాగుచేసినప్పటి నుంచి ఇప్పటివరకు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే పంట దిగుబడిపై ఆశలు వదులుకున్న రైతులకు ఓ మోస్తరు వర్షం కాస్త ఊరటనిచ్చింది. పలు ప్రాంతాల్లో చిన్న చిన్న నీటి కుంటలు, ఇంకుడు గుంతల్లో వర్షపు నీరు చేరడంతో కొద్దిపాటి ఆశలు మొలకెత్తాయి. గురువారం రాత్రి 59.2మి.మీ. వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. గూబనపల్లి వద్ద ప్రధాన రహదారిపై వర్షపు నీరు ఎక్కువగా రావడంతో రాయదుర్గం వైపు వెళ్లే బస్సులకు కాస్త ఇబ్బందిగా మారింది. ఏదిఏమైనా కురిసిన వర్షం రైతులకు కాస్త ఊరటనిచ్చినట్టే.



నిలిచిన వర్షపు నీరు

రైతు సమస్యల పరిష్కరిస్తాం

కుందుర్పి: రెవెన్యూ శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ రమేషన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకాలు, రస్తా, ఆన్‌లైన్ నమోదు, పట్టాదారు పాసుపుస్తకాల్లో మార్పులు చేర్పులు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సంబంధిత వీఆర్‌ఓలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. పట్టాదారు పాసుపుస్తకంలో భూ వివరాలు తక్కువగా ఉన్నాయని తదితర వాటికి సంబంధించి ఐదు అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ ఓబులపతి, సర్పంచ్ పెద్ద నరసింహప్ప, ఎంపీటీసీ లక్ష్మిదేవి, మి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కురాకులపల్లిలో ఎంఆర్ వ్యాక్సినేషన్



వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

కంబదూరు: ఎంఆర్ వ్యాక్సిన్ టీకా కార్యక్రమం మండలవ్యాప్తంగా 90శాతం ప్రగతిని సాధించామని వైద్యాధికారి కళ్యాణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కురాకులపల్లిలో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ కేంద్రాన్ని వైద్యాధికారితో పాటు సూపర్‌వైజర్లు పరిశీలించి అక్కడే ఉన్న చిన్నారులకు టీకాను వేశారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లోని విద్యార్థులందరికి టీకాలు వేసి 90శాతాన్ని సాధించామన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ వంద శాతాన్ని పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ కుమార వెంకటేశ్వర్లు, పీహెచ్‌ఎన్ రాజేంద్రమ్మ, సూపర్‌వైజర్లు మహమ్మద్ రఫీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బకాయిల్లో ఘనులు

(మొదటిపేజీ తరువాయి)

విషయం తెలిసిందే. పెం డింగ్‌లో ఉన్న జరిమానాలన్నీ 2007వ సంవత్సరం నుంచే ఉన్నవి కావడం విశేషం. జిల్లాలో అక్రమ రవాణాను నిరోధించడానికి గనుల శాఖ 2007లో గుత్తిలో అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ)ను నియమిస్తూ విజిలెన్స్ కార్యాలయం(మైనింగ్) ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో పలు అక్రమాలు వెలుగుచూశాయి. ఆయా సందర్భాల్లో వాటికి జరిమానాలు విధించారు. అయితే ఆ కేసులన్నీ కోర్టు పరిధిలోనే ఉండడంతో అధికారులు సైతం వసూళ్లపై చేతులెత్తేయాల్సిన పరిస్థితి. మరి ఎప్పుడు ఆ సమస్య పరిష్కారమవుతుందో?, ఆ మొత్తం ఎప్పుడు ప్రభుత్వ ఖజానాకు చేరుతుందో తేలాలంటే మరికొంతకాలం వేచి చూడాల్సిందే.

ఆ బకాయిల జాబితా ఇదే..

బ్రెజిల్‌కు చెందిన ఓ సంస్థ తాడిపత్రి వద్ద గెర్డవ్ స్టీల్‌ప్లాంట్ నిర్వహిస్తోంది. అంతకుముందు ఎస్‌జేకే స్టీల్స్ పేరుతో దీన్ని మరొకరు నిర్వహించేవారు. మేజర్ మినరల్స్‌కు చెందిన లైన్ స్టోన్, డోలమైట్, క్వార్జ్, ఐరన్‌ఓర్, మాంగ నీస్‌ను ఇతర ప్రాంతాల నుంచి తీసుకు వచ్చి ఇందులో వినియోగించారు. వీటికి రాయల్టీ చె ల్లించలేదు. విజిలెన్స్ అధికారులు 2007లో రూ.42కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. ఇందుకు 2007 నుంచి 2015వరకు ఆ సంస్థలో ఎలాంటి చలనం లేదు. 2015లో జిల్లాకు ఏడీగా వచ్చిన ఓ అధికారి ఆ సంస్థకు వరుసగా నోటీసులిచ్చారు. దీంతో స్పందించిన ఆ సంస్థ జరిమానా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఆ విషయం తమ పరిధిలో లేదని, కేంద్రానికి చెప్పుకోవాలని రాష్ట్రం సూచించింది. ప్రస్తుతం సెంట్రల్ సెక్రటేరియట్ (ఢిల్లీ)లో ఈ వివాదం నడుస్తోంది. 2015లో అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు గోరంట్ల మండలం వడిగేపల్లిలో సర్వే నెంబర్ 299, 303, 301లో ఆర్‌ఆర్ మినరల్స్ పేరుతో ఉన్న క్వారీలో తనిఖీలు చేపట్టారు. అక్కడున్న కలర్ గ్రానైట్‌ను అక్రమ రవాణా చేస్తున్నట్లు నిర్ధారించి 201 బ్లాక్ కలర్ గ్రానైట్లు(1284 క్యూబిక్ మీటర్లు) సీజ్ చేశారు. ఈ సందర్భంగా రూ.2.94 కోట్లు జరిమానా విధించారు. ఆ మెత్తం ఇంకా చెల్లించాల్సి ఉంది. ఆ క్వారీని త్వరలోనే వేలం వేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇక తాడిపత్రి పరిధిలో 400కు పైగా గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు ఉన్నాయి. ఐదేళ్ల క్రితం విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో పర్మిట్లు లేకుండా, నకిలీ బిల్లులతో గ్రానైట్ బండలు రవాణా చేస్తున్నట్లు తేలింది. దీంతో 150కి పైగా కేసులు నమోదు చేసి రూ.6కోట్లపై చిలుకు జరిమానా విధించారు. ఆ మొత్తం ఇంకా చెల్లించనేలేదు. అలాగే ఉరవకొండ పరిధిలోని లత్తవరంలో గణేష్ ట్రేడర్స్‌పై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి రూ.2,13,90,675లు జరిమానా వేశారు. ఈ మొత్తం కూడా గనుల శాఖకు చేరలేదు. డీ హీరేహాళ్ మండల పరిధిలో శ్రీరామనారాయణ పేరుతో ఉన్న క్వారీలో తనిఖీలు చేపట్టి రూ.66,41,000లు జరిమానా విధించారు. క్రిష్ణమరెడ్డిపల్లిలో వెంకటసుబ్బయ్య పేరుతో ఉన్న స్టోన్ క్రషర్‌పై దాడులు నిర్వహించి రూ.2,34,13,500లు చెల్లించాలని నోటీసులిచ్చారు. బుక్కరాయసముద్రం మండలం సిద్దరాంపురంలో రమేష్ నాయుడు పేరుతో ఉన్న ఓ క్వారీలో తనిఖీలు చేపట్టిన విజిలెన్స్ అధికారులు రూ.2,96,85,600లు జరిమానా వేశారు. అదే సిద్దరాంపురంలో ఓ క్వారీలో 2016లో అధికారుల తనిఖీల్లో అక్రమాలు వెలుగుచూడడంతో రూ.61 లక్షల జరిమానా విధించగా.. తక్షణమే రూ.5 లక్షలు చెల్లించారు. మిగిలిన మొత్తం బకాయిగానే ఉంది. బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో వీఎస్‌ఏ రావు పేరుతో ఉన్న క్వారీపై దాడులు నిర్వహించిన అధికారులు రూ.3,97,15,800 రుసుం చెల్లించాలని ఆదేశించారు. అయితే ఆ క్వారీ యజమానులు ఇంకా చెల్లించలేదు. రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురంలో తిమ్మారెడ్డి పేరుతో ఉన్న క్వారీపై రూ.1,20,75,600లు జరిమానా వేశారు. అలాగే వారం రోజుల క్రితం చెన్నెకొత్తపల్లిలోని ఓ క్వారీపై అధికారులు దాడులు చేసి రూ.20 లక్షల జరిమానా విధించారు. ఇలా జిల్లావ్యాప్తంగా కలర్ గ్రానైట్, బ్లాక్ గ్రానైట్, క్వార్జులు, కంకర క్వారీలు 330 వరకూ ఉన్నాయి. అక్రమాలకు పాల్పడ్డ క్వారీల్లో రూ.20 లక్షల నుంచి రూ.2 కోట్ల వ రకూ బకాయి పడ్డ క్వారీల సంఖ్య కూడా ఎక్కువే. ఈ మొత్తం ప్రభుత్వ ఖజానాకు ఎప్పుడు చేరుతుందో మరి.

కిందిస్థాయిలో తిరస్కరిస్తే.. కోర్టులోనే

గనుల శాఖ పరిధిలో అక్రమ గ్రానైట్, పర్మిట్లు లేని గ్రానైట్, ఇతర క్వారీలపై దాడులు చేసే అధికారం విజిలెన్స్ అధికారులకే ఉంది. వారు తనిఖీలు చేసి ఆ యా క్వారీలపై జరిమానా విధిస్తారు. ఈ విషయాన్ని ఆ శాఖ ఉన్నతాధికారులకు తెలియజేస్తారు. ఎంత జరిమానా వేయాలో అక్రమంగా జరిగే రవాణాను, క్వారీని బట్టి నిర్ణయిస్తారు. ఉన్నతాధికారుల నుంచి జిల్లా విజిలెన్స్ అధికారులకు డిమాండ్ నోటీస్ అందుతుంది. ఆ నోటీసును ఇక్కడి అధికారులు క్వారీ, పరిశ్రమ యజమాన్యానికి అందజేస్తారు. నోటీసు అందగానే యాజమాన్యాలు జరిమానాలు చెల్లించాలి. లేని పక్షంలో ఆ జరిమానా కేసు గనుల శాఖ డైరెక్టర్ వద్దకు వెళుతుంది. అయితే యాజమాన్యాలు నేరుగా హైకోర్టును ఆశ్రయించడానికి అవకాశం లేదు. నేరుగా అప్పీలు చేస్తే అక్కడ తిరస్కరణకు గురవుతుంది. దీంతో ఆ కేసు తొలుత ఆ శాఖ డైరెక్టర్ వద్దకు వెళుతుంది. అక్కడ జరిమానా చెల్లించాల్సిందేనని ఆ డైరెక్టర్ తేల్చి అప్పీలు చేసిన దరఖాస్తును కొట్టివేస్తారు. ఆ తరువాత గనుల శాఖ మంత్రి వద్దకు వెళుతుంది. అక్కడ కూడా ప్రభుత్వానికి జరిమానా చెల్లించాల్సిందేనని.. మంత్రి కేసు కొట్టివేసే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. చివరిగా మూడవ దశలో యాజమాన్యాలు కోర్టును ఆశ్రయిస్తున్నాయి. అక్కడ కోర్టు పరిధిలో ఈ కేసులు తేలడానికి సమయం పడుతోంది. దీంతో ఆ బకాయిలు అలాగే ఉండిపోతున్నాయి.

కోర్టులో తేలాల్సిందే....

రాజబాబు, డిప్యూటీ డైరెక్టర్, అనంతపురం

ఇన్‌చార్జి ఏడీ, గనుల శాఖ

జిల్లాలో పలు గ్రానైట్ క్వారీల నుంచి కోట్లాది రూపాయల బకాయిలు రావాల్సిన మాట వాస్తవమే. జరిమానా చెల్లించాల్సిందిగా యాజమాన్యాలకు డిమాండ్ నోటీసులు పంపాం. అయితే వారు చెల్లించలేదు. స్టే తెచ్చుకోండి లేదా జరిమానా కట్టాల్సిందేనని చెప్పాం. అలా చెల్లించని వారు మూడు దశలుగా డైరెక్టర్, మంత్రి, చివరగా కోర్టును ఆశ్రయిస్తున్నారు. కోర్టులో పరిష్కారమైతే తప్ప ఆ బకాయిల వసూలు విషయంలో ఏమీ చేయలేని పరిస్థితి. మా అధికారాలు కూడా అంతే ఉంటాయి.

పోలీసుల కాసుల కక్కుర్తిపై ఎస్పీ కొరడా

గోరంట్ల హెడ్‌కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

వీఆర్‌కు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : సొంత శాఖలో కొందరు అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఆరోపణలు, విమర్శలపై ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ దృష్టి సారించారు. కాసుల కక్కుర్తికోసం అడ్డదారులు తొక్కే సిబ్బందిపై చర్యలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా మట్కా, పేకాట నిర్వాహకులు, బీటర్లతో సంబంధాలు నెరిపే అధికారులు, సిబ్బందిపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలోనే గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్వరయ్యను ఎస్పీ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. మట్కా నిర్వాహకులతో సదరు హెడ్‌కానిస్టేబుల్ కుమ్మక్కయినట్లు నిఘా విభాగం ద్వారా ఎస్పీ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో పుట్టపర్తి డీఎస్పీ శివరామిరెడ్డితో విచారణ చేయించారు. నివేదిక ఆధారంగా మల్లేశ్వరయ్యను సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా అదే స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు రామకృష్ణ, రవినాయక్‌లను వీఆర్‌కు పంపుతూ శుక్రవారం ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. వీరు ఫిర్యాదుదారులతో డబ్బులు వసూళ్లతో పాటు ఓ యువతి అదృశ్యం కేసులో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో ఆ ఇద్దరు కానిస్టేబుళ్ల కాసుల కక్కుర్తిపై డీఎస్పీ శివరామిరెడ్డితో విచారణ చేయించగా ఆరోపణలు వాస్తవమేనని బహిర్గతమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఇద్దరు కానిస్టేబుళ్లను ఎస్పీ వీఆర్‌కు పంపినట్లు పోలీసువర్గాలు పేర్కొన్నాయి.

నాణ్యత లేని నాసిరకం విత్తనాలతోనే

మొక్కజొన్న పంటకు నష్టం

రేగడికొత్తూరు ఘటనలో శాస్త్రవేత్తల తుది నివేదిక

బుక్కరాయసముద్రం : మండలంలోని రేగడికొత్తూరు గ్రామంలో నాణ్యత లేని, నాసిరకం విత్తనాలు సాగు చేయడం వల్లనే మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వచ్చిందని శాస్త్రవేత్తలు తుది నివేదిక ఇచ్చారు. శుక్రవారం గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను నంద్యాల ఏఆర్‌ఎస్, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త చంద్రమోహన్, డీడీఏ అగ్రానమి శ్రీనివాసులు, ఎంటమాలజీ శాస్త్రవేత్త కామాక్షి, జిల్లా వ్యవసాయాధికారులు మరోసారి మొక్కజొన్న పంటను పరిశీలించారు. నాసిరకం విత్తనాలతో సాగు చేసి నష్టపోయిన పం టను, రైతుల అభిప్రాయాలను మండల, జిల్లా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు పర్యటించి తెలుసుకున్నారు. నాణ్యతలేని విత్తనాలతోనే పంట నష్టం వాటిల్లిందని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. శుక్రవారం నంద్యాల నుంచి మరోసారి శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల బృందం పర్యటించి మొక్కజొన్న పంటలో కంకి దిగుబడి రాకపోవడంపై పలు పరీక్షలు చేశారు. నూజవీడు కంపెనీకి చెందిన శేష్ఠ విత్తన రకంలో విత్తనాల్లో నాసిరకంతో పాటు, నాణ్యత లోపించడం వల్లనే పంట దిగుబడి రాలేదని శాస్త్రవేత్తలు తుది నివేదిక ఇచ్చారు. అయితే అక్కడే ఉన్న కంపెనీ ప్రతినిధులు రైతులు సక్రమంగా నీరు పెట్టకపోవడం వల్ల దిగుబడి రాలేదని శాస్త్రవేత్తలకు చెప్పారు. ఒక రైతు నీరు పెట్టలేదంటే ఇలా జరగవచ్చని, గ్రామంలోని రైతులందరూ నీరు పెట్టరా? అంటూ కంపెనీ ప్రతినిధులను శాస్త్రవేత్తలు ప్రశ్నించారు. శాస్త్రవేత్తలు ఇచ్చిన తుది నివేదికలో నాణ్యత లేని విత్తనాల వల్లనే పంట నష్టం జరిగిందని చెప్పడంతో రైతులు లీగల్ ఫోరానికి వెళతామని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ పీపీ విద్యావతి, టెక్నికల్ ఏఓ వెంకట ప్రసాద్, ఏఓ చిన్నమ్మ పాల్గొన్నారు.



నాలుగు పిల్లలతో మేక

మేకకు ఒకే ఈతలో నాలుగు పిల్లలు

రొద్దం : మండలంలోని కోగిర గ్రామానికి చెందిన చిలకల రామాంజినేయులు పెంచుకున్న మేక ఒకే ఈతలో నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. గత రెండు ఈతల్లో ఒక్కో పిల్లకే జన్మనిచ్చిందని, మూడో ఈత లో నాలుగు పిల్లలు పుట్టినట్లు యజమాని శుక్రవారం తెలిపారు.

ఇసుక ధరలు ఖరారు

లోడింగ్, రవాణా చార్జీలకు కటీఫ్

ట్రాక్టర్‌కు రూ.2 వేలు, టిప్పర్‌కు రూ.4 వేలు

ధరలు నిర్ణయించిన ప్రభుత్వం

అధిక ధరలు వసూళ్లు చేస్తే.....

టోల్ ఫ్రీ నెంబర్ 1100కు ఫిర్యాదు చేయొచ్చు

ఆంధ్రజ్యోతి, అనంతపురం :

ఇసుక ధరలను నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజనా రంగారావు ధరలు అధికారికంగా ప్రకటించారు. లోడింగ్, రవాణా చార్జీలకు సంబంధించి 55 కిలోమీటర్ల లోపు 3 క్యూబిక్ మీటర్ల ఇసుకను ట్రాక్ట ర్ ద్వారా కొనుగోలుదారుడికి చేరిస్తే రూ.2వేలు, అదేవిధంగా టిప్పర్‌తో అయితే 6 క్యూబిక్ మీటర్ల ఇసుకకు రూ.4వేలు చెల్లించేలా ధరలు నిర్ణయించారు. అంతేకాకుండా ఆ పైన ప్రతి కిలోమీటర్‌కు ట్రాక్టర్‌కు రూ.36లు, టిప్పర్‌కు రూ.76లు అదనంగా వసూలు చేసుకునే విధంగా అవకాశం కల్పించారు. అనంతపురం, తాడిపత్రి, కళ్యాణదుర్గం, ధర్మవరం, కదిరి, గుంతకల్లుల్లో ట్రాక్టర్‌కు రూ.2 వేలు, టిప్పర్‌కు రూ.4 వేలుగా ధరలు నిర్ణయించారు. హిందూపురంలో ట్రాక్టర్‌కు రూ.2360, టిప్పర్‌కు రూ.4760 వసూలు చేసుకునే విధంగా ధరలు నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గనులు, భూగర్భ శాఖ, రెవెన్యూ అధికారులకు ఆదేశాలు అందాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే ఇసుక రవాణా చేయాల్సి ఉంటుంది. లోడింగ్, రవాణా చార్జీలను కలుపుకుని ఖరారు చేసిన ధరల కంటే ఎక్కువ చెల్లించాలని ఎవరైనా డిమాండ్ చేస్తే పరిష్కార వేదిక టోల్ ఫ్రీ నంబరు 1100కు ఫోన్ చేస్తే చర్యలు తీసుకుంటారు.

అధిక మొత్తాన్ని డిమాండ్ చేస్తే రెండేళ్ల జైలు, రూ. రెండు లక్షల దాకా జరిమానా వేస్తామని మంత్రి జారీచేసిన ఉత్తర్వుల్లో హెచ్చరించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేనా అనే సందేహం వ్యక్తమవుతోంది. ఇదివరకు ఇసుక అక్రమ రవాణాలో దొందూ దొందేగా అటు రాజకీయనాయకులు, ఇటు అధికారులు వ్యవహరించారన్న విమర్శలు లేకపోలేదు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా ఇసుక వ్యాపారంలో దోపిడీకి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు ఇసుక రవాణాను అమలు చేసి పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అదనపు భారాన్ని తగ్గించాల్సిన అవసరం అధికారులపై ఉంది.

నిర్ణయించిన ధరల వివరాలిలా.....

పట్టణం పేరు	టిప్పర్	ట్రాక్టర్
అనంతపురం	4000	2000
ధర్మవరం	4000	2000
కళ్యాణ దుర్గం	4000	2000
రాయదుర్గం	4000	2000
గుంతకల్లు	4000	2000
కదిరి	4000	2000
హిందూపురం	4760	2360
తాడిపత్రి	4000	2000



పసికందు శవాన్ని పుష్‌కార్ట్‌లో పడేసిన దృశ్యం

మురుగులా.. చెత్తలా..

మురికి కాలువలో పసికందు శవం..

చెత్తలా పుష్‌కార్ట్‌లో పడేసిన వైనం..

ఆంధ్రజ్యోతి, అనంతపురం: ఓ పసికందు శవాన్ని మురుగులా కాలువలో పడేశారు. ఆనక.. చెత్తాచెదారంలా పుష్‌కార్ట్‌లో వేశారు. 9 నెలలు మోసి, కన్న బిడ్డ, విధి వక్రీకరించి చనిపోతే... కాకులుగద్దలకు పడేస్తున్నారు. అంతకంటే హీనంగా చూస్తున్నారు. అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. మురికి కాలువలోనో... ముళ్లకంపల్లోనో... రహదారుల పక్కనో పడేసి చేతులు దులిపేసుకుంటున్నారు. పందులు, కుక్కలు ఆ పసిగుడ్డు శరీరాన్ని పీక్కుతింటున్నాయి. స్థానికుల సమాచారంతో... పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లడం కుక్కలు, పందులు పీక్కుతిన్న తరువాత మిగిలిన శరీరాన్ని స్వాధీనం చేసుకోవడం, మున్సిపాలిటీ సిబ్బందికి అప్పజెప్పడం రివాజుగా మారింది. నగరంలో ఇలాంటివి నిత్యకృత్యమయ్యాయి. ఇటీవల ఎన్టీఆర్ మార్గ్ రోడ్డులో నాలుగురోజుల పసికందు శవాన్ని ముళ్లపొదల్లో పడేసిపోయారు. శరీర భాగాలన్నింటినీ కుక్కలు పీకేశాయి. సాయినగర్‌లో మురికి కాలవలో మగశివువు శవాన్ని పడేశారు. ఇలా ఇటీవల ఐదు దాకా పసికందు శవాలను పడేశారు. తాజాగా శుక్రవారం లక్ష్మీనగర్‌లో ఈ తరహా ఘటనే తలెత్తింది. కొన్ని గంటల ముందు జన్మించిన మగబిడ్డ శవాన్ని కాలువలో గుర్తించారు. కుక్కలు సగం శరీరాన్ని పీక్కుతిన్నాయి. వెంటనే స్థానికులు మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారమిచ్చారు. వారు అక్కడికి చేరుకుని, కుక్కలు మిగిల్చిన ఆ సగం శరీరాన్ని గోనెసంచిలో వేసుకుని పుష్‌కార్ట్‌లో పడేశారు. చెత్తను పుష్‌కార్ట్‌లో వేసినట్లు.. పసిగుడ్డు శవాన్ని అందులో వేసుకుని వెళ్లిపోయారు. ఈ చర్య స్థానికులను కలచివేసింది. పిల్లోడు చనిపోతే ఇలా పారేస్తారా..? గోతి తీసి పాతిపెట్టేంత తీరిక ఆ తల్లికి లేకపోయిందా? అంటూ నిట్టూర్చారు. ఇలా ఎన్ని ఘటనలు జరిగినా మార్పు కనిపించకపోవడం గమనార్హం. పసికందు చనిపోతే బాధ్యతగా ఖననం చేసి, మానవత్వాన్ని కాపాడతారని ఆశిద్దాం.

ఆకతాయికి 20 రోజుల జైలు

యాడికి: మండలంలోని కోనుప్పలపాడు గ్రామానికి చెందిన ఆంజనేయులు మద్యం సేవించి, అల్లర్లకు దిగుతుండటంతో న్యాయస్థానం 20 రోజుల జైలు శిక్ష విధించింది. ఇతడు అల్లర్లకు దిగుతుండటంతో అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరిచారు. సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ సూర్యప్రకాష్‌రావు 20 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఆకతాయిలు అల్లర్లకు దిగితే అరెస్టుచేసి, కోర్టుకు హాజరు పరుస్తామని ఆయన హెచ్చరించారు.

అనంతలో అదృశ్యం...

సూరత్‌లో ప్రత్యక్షం..!

ఆంధ్రజ్యోతి, అనంతపురం: అనంతపురం రూరల్ మండలం సిండికేట్‌నగర్‌కు చెందిన యువతి హేమావతి అదృశ్యమై, గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌లో ప్రత్యక్షమైంది. ఆమె రెండ్రోజుల క్రితం ఇంటి నుంచి బయటికెళ్లింది. తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం తల్లిదండ్రులు.. బంధువులు, మిత్రులను అడిగారు. అయినా.. ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆమె తండ్రి చలపతి శుక్రవారం అనంతపురం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. హేమావతి సూరత్‌లో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆమెను ఇక్కడికి తీసుకొచ్చేందుకు పోలీసులు చర్యలకు ఉపక్రమించారు.

బెల్ట్‌షాపులపై పోలీసుల దాడులు

గోరంట్ల రూరల్: మండలంలోని కరావులపల్లి తండా, గడ్డం తండాల్లో ఎక్సైజ్, లోకల్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. హిందూపురం ఎక్సైజ్ ఎస్‌ఐ సతీష్, లోకల్ ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కరావులపల్లి తండాలో బెల్టుషాపు నిర్వహిస్తున్న బీమ్లానాయక్‌ను అరెస్టు చేసి, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. హిందూపురం ఎక్సైజ్ అధికారులు అతడిపై కేసు నమోదు చేశారు.

మతం మార్చుకుంటేనే కాపురం!

ఓ కోడలికి అత్త అల్టిమేటం..

అత్తింటి ఎదుట అభాగ్యురాలి ఆందోళన..





అత్తింటి ఎదుట దీక్ష చేస్తున్న దీప, పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

పెనుకొండ టౌన్: మతమౌఢ్యం.. ఓ అభాగ్యురాలిని రోడ్డున పడేసింది. ప్రేమించి, పెళ్లి చేసుకున్న వాడిని దూరం చేసింది. ఆఖరుకు అత్తింటి ఎదుట ఆందోళన చేసే స్థితికి దిగజార్చింది. ప్రేమించానన్నాడు.. జీవితాంతం తోడుంటానన్నాడు.. గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని నమ్మబలికి, కట్టుకున్న భార్యను వీధిపాలు చేశాడు. తన కాపురం నిలబెట్టమని అత్తను వేడుకోగా మతం మార్చుకుంటేనే కొడుకుతో కాపురమని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో పెనుకొండలో గురువారం రాత్రి ఆ యువతి అత్తింటి ఎదుట ఆందోళనకు దిగింది. బుక్కపట్నానికి చెందిన దీపకు పెనుకొండ వాసి అనిల్‌కుమార్‌తో 2014లో పరిచయమైంది. పుట్టపర్తి కళాశాలలో ఇద్దరూ చదువుకున్నారు ఆ పరిచయం కాస్తా.. ప్రేమకు దారితీసింది. వేర్వేరు మతాలకు చెందిన తమ పెళ్లికి పెద్దలు అంగీకరిస్తారా అని దీప అడగ్గా.. ఎవరు అవునన్నా.. కాదన్నా.. వివాహం చేసుకుంటానని అనిల్ భరోసా ఇచ్చాడు. రెండేళ్లపాటు వారు ప్రేమించుకున్నారు. 2016లో కుటుంబ సభ్యుల సమక్షంలో తిరుపతిలో పెళ్లి చేసుకున్నారు. కొన్నాళ్లు హైదరాబాద్, బెంగళూరులో కాపురం ఉన్నారు. పెళ్లైన కొద్దిరోజులకే తల్లి, బంధువుల మాటలు విని.. అనిల్.. వేధింపులు మొదలెట్టాడు. ఏడాదిగా వారి చిత్రహింసలను మౌనంగా భరిస్తూ వచ్చింది. రూప. ఏరోజైనా భర్త మారి ఆదరించకపోతాడా అని ఎదురు చూసింది. ఇప్పటికే పెద్దల సమక్షంలో పంచాయితీ, పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చినా.. వారి ప్రవర్తనలో మార్పు రాలేదు. చివరకు ఆమెను వదిలించుకునే ప్రయత్నాలు మొదలెట్టారు. దీంతో ఆమె అత్తింటికి చేరింది. అత్త బయటకు గెంటేసి, ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. భర్త ఎక్కడున్నాడో తెలీక న్యాయం కోసం ఆందోళనకు దిగాల్సి వచ్చిందని దీప కన్నీటి పర్యంతమైంది. తనకెలాగైనా న్యాయం చేయాలని కనబడినందరినీ వేడుకుంది. సమాచారం అందుకున్న సీఐ వెంకటేశ్వర్లు రంగ ప్రవేశం చేసి, సమస్యను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ జనార్దన్ దర్యాప్తు చేపట్టారు.

నేర నియంత్రణలో సాంకేతికత కీలకం





మాట్లాడుతున్న ఎస్పీ జీవీపీ అశోక్‌కుమార్, హాజరైన ట్రైనీ ఎస్‌ఐలు

ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలకమని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పోలీసు విధుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం అవసరమన్నారు. పోలీసు శిక్షణా విభాగ ఐజీ సంజయ్ పర్యవేక్షణలో పీటీసీలోని ఆడిటోరియంలో శిక్షణ ఎస్‌ఐలకు సాంకేతిక వినియోగంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీసు శాఖలో అమలు చేస్తున్న వివిధ రకాల సాంకేతిక విభాగాల పనితీరుపై శిక్షణ ఎస్‌ఐలకు ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అవగాహన కల్పించారు. రాష్ట్ర పోలీసు శాఖలోని ఆధునిక పోకడలు తదితర అంశాలపై ఆయన హితబోధ చేశారు. సాంకేతికతను ఉపయోగించడం మూలంగా నేరాలను ఛేదించడం సులభమవుతుందన్నారు. అదేస్థాయిలో నేరస్థులను గుర్తించేందుకు దోహదపడుతుందన్నారు. నేరాల నియంత్రణకు సాంకేతికతను ఎలా వినియోగించుకోవాలో ఆయన శిక్షణా ఎస్‌ఐలకు వివరించారు. నేరం, ఘటన జరిగినప్పటి నుంచి నిందితుల గుర్తింపు, దర్యాప్తు దశ వరకు సాంకేతికతను జోడించే విధానాలను తెలియజేశారు. పోలీసు స్టేషన్ల పరిధిలో నేరాలు, ఫిర్యాదులు, కేసుల నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, చార్జ్ షీటు దాఖలు తదితర అంశాలను సీసీటీఎన్ఎస్(క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ సిస్టమ్)లో పొందుపర్చి దేశంలో ఎక్కడి నుంచైనా వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ముఖ్యంగా జిల్లాలో కమాండ్ కంట్రోల్, డయల్ 100, సీసీ కెమెరాల పనితీరు గురించి వివరించారు. కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి, డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, పలువురు సీఐలు పాల్గొన్నారు.

మేకల మందపై చిరుత దాడి

మడకశిర రూరల్: మండలంలోని కోడిగానపల్లి గ్రామంలో మహిళా రైతు హనుమక్కకు చెందిన మేకల మందపై గురువారం తెల్లవారుజామున చిరుత దాడి చేసింది. నాలుగు మేకలను చంపేసింది. గురువారం రాత్రి భారీ వర్షం కురుస్తుండటంతో మేకలను పాకలో వదిలి, ఇంట్లో నిద్రించారు. గ్రామానికి ఆనుకుని ఉన్న కొండ ప్రాంతం నుంచి వచ్చిన చిరుత మేకల మందలోకి ప్రవేశించింది. నాలుగు మేకలను చంపేసింది. వీటి విలువ రూ.20వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. దీనిపై అటవీశాఖ అధికారులకు సమాచా రం అందించారు. సెక్షన్ ఆఫీసర్ చాంప్లానాయక్, వెటర్నరీ అధికారులు చిరుత దాడిలో మృతి చెందిన మేకలకు పోస్టుమార్టం నిర్వహించారు. పరిహారం నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు వారు తెలిపారు.



చిరుత దాడిలో మృతిచెందిన మేకలు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ముదిగుబ్బ: మండలంలోని సంకేపల్లి సమీపంలో కృష్ణాపురం క్రాస్ వద్ద జాతీయరహదారిపై శుక్రవారం సాయంత్రం ద్విచక్రవాహనాన్ని వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో డీ.చెర్లోపల్లికి చెందిన సోమశేఖర్ (33) మృతిచెందాడు. ఇతడు ముదిగుబ్బ నుంచి బత్తలపల్లి మండలంలోని డీ.చెర్లోపల్లికి ద్విచక్రవాహనంలో వెళ్తుండగా, సంకేపల్లి వద్ద వ్యాన్ ఢీకొంది. దీంతో సోమశేఖర్ అక్కడికక్కడే మృతిచెందాడు. భార్యను ఆటోలో ఎక్కించి, తాను సరుకులు తీసుకురావడానికి ద్విచక్రవాహనంలో వెళ్తుండగా వ్యాన్ ఢీకొట్టింది. పట్నం ఎస్‌ఐ రాఘవ, ఏఎస్‌ఐ భాస్కర్‌రాజు అక్కడికి చేరుకుని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని, శవాన్ని కదిరి ఆస్పత్రికి తరలించారు.

మహిళ దారుణ హత్య



మహిళ మృతదేహం

కదిరిరూరల్: మండలంలోని యర్రదొడ్డి గంగమ్మ మోరీ సమీపంలో గుర్తుతెలియని మహిళను దారుణంగా హత్య చేసిన ఉదంతం శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. బ్రిడ్జి సమీపంలోని బీడు భూముల్లో మృతదేహాన్ని కనుగొన్న గ్రామస్థులు.. పోలీసులకు సమాచారం అందించారు. గుర్తుతెలియని మహిళ తలపై బండరాయితో మోది హతమార్చిన ఆనవాళ్లున్నాయి. హత్యాస్థలాన్ని తహసీల్దార్ పీవీ రమణ, కదిరి అర్బన్ సీఐ శ్రీనివాసులు, పట్నం ఎస్‌ఐ రాఘవ, వీఆర్ఓ మనోహర్.. సందర్శించి పంచనామా అనంతరం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

కదిరిలో చోరీ..



చిందరవందరగా పడివున్న బీరువాలోని వస్తువులు

కదిరి: పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల సైదాపురం ఆంజనేయస్వామి గుడి ఎదురుగా ఉన్న సూరి ఇంట్లో గురువారం రాత్రి దొంగలు పడి, 6 తులాల బంగారు నగలు, రూ.40 వేల నగదు అపహరించుకెళ్లారు. సూరి కుటుంబ సభ్యులు వివాహ కార్యక్రమానికి కడప వెళ్లారు. సూరి ఇంటర్నెట్‌లో కంప్యూటర్ వర్క్సు చేసుకుంటూ బయట ఉండిపోయాడు. ఇదే అదనుగా భావించిన దొంగలు గురువారం రాత్రి సూరి ఇంట్లోకి చొరబడ్డారు. రూ.50 వేల విలువ చేసే ఎల్‌ఈడీ టీవీ, బీరువాను పగులకొట్టి రూ.40 వేల నగదు, 6 తులాల బంగారు నగలు దోచుకెళ్లారు. అర్ధరాత్రి దాటాక సూరి ఇంటి కెళ్లాడు. తాళం పగుల కొట్టి ఉండటం, బీరువాలోని వస్తువులు చిందరవందరగా పడివుండటాన్ని చూసి, చోరీ అయినట్లు గ్రహించాడు. పట్టణ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ గోపాలుడు ఘటనా స్థలాన్ని పరిశీలించాడు. కేసు నమో దు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



మృత్యువేగం!

బైక్ రైడ్

- అనంతకూ పాకిన బైక్ రేస్ కల్చర్..
- రయ్‌మంటున్న స్పోర్ట్స్ బైక్‌లు..
- రాకెట్ వేగంతో దూసుకెళ్తున్న యువత..
- గంటకు 150 కిలోమీటర్ల స్పీడ్...
- ఇరుకైన వీధుల్లోనూ అదే తీరు..
- భయాందోళనల్లో జనం..
- పట్టించుకోని పోలీసులు..





హైస్పీడ్ కిక్ యువతను కమ్మేస్తోంది. స్పోర్ట్స్ బైక్‌లు ఇందుకు ఊతమిస్తున్నాయి. లక్షలాది రూపాయలు పోసి, కొనుగోలు చేసిన స్పోర్ట్స్ బైక్‌లలో నెమ్మదిగా ఎలా పోవాలన్న ప్రశ్న యువత నుంచి ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో థ్రిల్లింగ్ కాస్తా... కిల్లింగ్‌గా మారుతోంది. విపరీతమైన వేగం కాస్తా.. మృత్యువేగంగా మారుతోంది. మృత్యు కుహరానికి దారితీస్తోంది. ప్రధాన రహదారులే కాదు... ఇరుకైన వీధుల్లోనూ అదే స్పీడ్‌తో మెరుపుతీగల్లా రయ్‌మంటూ దూసుకుపోతుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఎక్కడ కింద పడిపోతాడేమోనన్న సందేహాలతోపాటు ఎవరిని బైక్‌తో ఢీ కొడతాడోనన్న అభద్రతాభావం నగరవాసుల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మత్తెక్కిన రేసు గుర్రాల్లా బైక్‌లు దూసుకుపోతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయం వెంటాడుతోంది. యువత స్పోర్ట్స్ బైకుల సరదా ప్రాణం మీదకు తీసుకొస్తోందన్న సంకేతాలు క్షేత్ర స్థాయిలో కనిపిస్తుండటం గమనార్హం.

ఆంధ్రజ్యోతి, అనంతపురం

ప్రతి ఆదివారం బళ్లారి బైపాస్ ఫ్లై ఓవర్ నుంచి స్పోర్ట్స్ బైకులతో ఓ పది మంది యువకులతో కూడిన బృందం బైక్ రైడ్‌కు వెళ్తోంది. 50 కిలోమీటర్ల దూరం దూసుకుపోతున్నారు. ఎవరైనా బైక్ రైడ్‌లో పాల్గొనాలంటే... హెల్మెట్, ఆర్సీ బుక్, లైసెన్సు తీసుకుని రావాలంటూ ఫేస్‌బుక్ ద్వారా ఓ రైడర్ ఆహ్వానిస్తున్నాడంటే... అనంతకు బైక్ రైడింగ్ పాకిందనేందుకు ఇదో నిదర్శనం. ఈ బృందంలో వ్యాపారులల కుమారులు ఉండటంతో బెట్టింగులు కూడా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. అంతేకాకుండా నగర శివారులోని పంగల్‌రోడ్డు నుంచి ఎస్కేయూ వరకూ విద్యార్థులు బైక్ రేస్‌లకు దిగుతుండటం గమనార్హం.

SUNDAY.. SUNDAY.. SUNDAY.. SUNDAY.. SUNDAY.. SUNDAY.. SUNDAY..




రోడ్లపై దూసుకెళ్తున్న బైకులివే...

ప్రధానంగా 150 సీసీ నుంచి 500 సీసీ వరకూ సామర్థ్యం ఉన్న స్పోర్ట్స్ బైకులు అనంత రోడ్లపై దూసుకుపోతున్నాయి. అందులో వివిధ కంపెనీలకు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్, హార్లీ డేవిడ్ సన్, కేటీఎం, ఆర్ 15, పైకే, ఎఫ్‌జెడ్, జెడ్ఎంఆర్, కరిజ్మా తదితర ద్విచక్రవాహనాలు దూకుడుతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రూ.లక్ష నుంచి రూ. 10 లక్షల విలువచేసే బైకులు కూడా ఉన్నాయి. వీటి సీసీ ఎక్కువ. అత్యంత హైస్పీడ్ టూవీలర్లు అందుకున్న యువత రెట్టించిన ఉత్సాహంతో... మద్యం మత్తులో బుల్లెట్‌లా దూసుకెళ్తున్నారు. కన్నుమిన్ను కానకుండా రేసు గుర్రాల్లా పరుగులు తీస్తున్నారు. దీంతో అటు ప్రజలు, ఇటు తోటి వాహనచోదకులు సదరు యువత వేగానికి ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే... ఆ తరహా బైక్‌లు రోడ్లపై వెళ్తున్నపుడు సైడుకు వెళ్లి కొంత సేపు ఆగి వెళ్తున్నారంటే.. పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

బయటకు రావాలంటే భయమేస్తోంది : రామచంద్రారెడ్డి, విశ్రాంత ఉద్యోగి

మేం ముసలోళ్లం. రిటైరయ్యాం. ప్రశాంతంగా అలా రోడ్ల మీదకొస్తే... పెద్ద పెద్ద బైకులేసుకుని స్పీడుగా వెళ్తుంటే... రోడ్లపై నడవాలంటేనే భయమేస్తోంది. స్కూటీలో రావాలంటే... మరింత భయం. వాళ్ల స్పీడ్‌ను తగ్గిస్తే బాగుంటుంది. ఎవరిని గుద్దేసి పోతారో తెలియని పరిస్థితి. పోలీసులు వారిపై దృష్టి పెట్టి, పట్టుకుని బుద్ధి చెప్పాలి.




ప్రాణాలకు ముప్పు తెస్తున్న బైక్ రైడింగ్..

అనంతకు పాకిన బైక్‌రైడ్...!

మహానగరాల్లో... అందులోనూ ఫ్లైఓవర్లు విరివిగా ఉన్న సిటీల్లో బైక్ రేసులు జరగడం సర్వసాధారణం. రయ్‌మంటూ 150 నుంచి 200 కిలోమీటర్ల స్పీడ్‌తో హల్‌చల్ చేసినా... ప్రమాదాలు తక్కువే. ఎందుకంటే... విశాలమైన రోడ్లవి. అనంత రహదారులు ఇరుకైనవి. దీనికితోడు ట్రాఫిక్‌తో నిత్యం సమస్యలే. అనంతపురం నగరానికి కార్పొరేషన్ స్థాయి వచ్చినా... మున్సిపాలిటీ సౌకర్యాలతోనే నెట్టుకొస్తున్నారు. ఇలాంటి పట్టణానికి బైక్ రైడ్ సంస్కృతి పాకింది. స్పోర్ట్స్ బైక్‌లు నగరంలో హల్‌చల్ చేస్తున్నాయి. ఆ తరహా స్పోర్ట్స్ బైకులతో యువత అనంత ప్రధాన రహదారుల్లోనే కాకుండా, ఇరుకైన వీధుల్లోనూ 125 నుంచి 150 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతున్నారు. ఆకాశంలో మెరుపు ఎలా తళుక్కుమంటూ మాయమవుతుందో... ఆ తరహాలో స్పోర్ట్స్ బైకులు రయ్‌మంటూ చక్కర్లు కొడుతున్నాయి. కళ్లు మూసి, తెరిసే సమయానికే కనుచూపునకు అందనంత దూరంలో ప్రత్యక్షమవుతున్నాయి. యువత స్పోర్ట్స్ బైక్‌ల వేగంతో వెళ్తుండటంతో జనం బెంబేలెత్తుతున్నారు. కొందరు 'వీడికేం పోయేకాలం అంటూ' తిట్టుకుంటుండగా... మరికొందరు 'పోతావ్ రోయ్' అంటున్నారు. ఇంకొందరు 'తల్లిదండ్రులకు బుద్ధుండాలంటూ' మండిపడుతున్నారు. ఇలా యువత స్పోర్ట్స్ బైక్ క్రేజీ రైడింగ్ కాస్తా... అనంత వాసుల గుండెల్లో గుబులు రేపుతోంది.

పట్టించుకోని పోలీసులు...

ప్రజలను భయకంపితులను చేసేలా యువత స్పోర్ట్స్ బైక్‌లతో అత్యంత వేగంగా దూసుకుపోతున్నా... పోలీసులు కట్టడి చేయడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు ట్రాఫిక్ విధుల్లో ఉండగానే... వారి కళ్లెదుటే యువత స్పోర్ట్స్ బైక్‌తో చక్కర్లు కొడుతూ అతి వేగంగా దూసుకుపోతున్నా... మిన్నకుండిపోతున్నారు. బైక్ రేసర్లు, క్రేజీ యువత వికృత చేష్టలతో అటు వాహనదారులు, ఇటు పాదచారులు తీవ్ర భయాందోళనలకు లోనవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ తరహా స్పోర్ట్స్ బైకుల విన్యాసకులను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనితోపాటు ఆ క్రేజీ యువత తల్లిదండ్రుల్లోనూ అవగాహన తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకుని, బైక్ రైడ్స్, బైక్ రేసులకు అడ్డుకట్ట వేస్తారని ఆశిద్దాం.





క్షణాల్లో దూసుకెళ్తారు

భార్యాపిల్లలతో కలసి సుభాష్ రోడ్డులో నడిచి వెళ్తున్నా. మా పక్కనే యమహా ఎఫ్‌జెడ్ బైక్‌లో ఓ యువకుడు అతి వేగంతో దూసుకుపోయాడు. ఆ వేగం గాలి మాకు సోకిందంటే ఆశ్చర్యం లేదు. భయం వేసింది. పోలీసులు ట్రాఫిక్‌లో ఉన్నా... పట్టించుకోవడం లేదు. మరోసారి కమలానగర్‌లో వెళ్తున్నపుడు ఇదే పరిస్థితి ఎదురైంది. రోడ్లయినా, వీధులైనా.. వాళ్లకు ఒకటే.

- వెంకటరమణ, ఉద్యోగి



లేపాక్షి పశువైద్య శాలలోకి చేరిన వర్షపు నీరు



హమ్మయ్య!

వానొచ్చింది..

లేపాక్షి: గురువారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని కల్లూరు ప్రభుత్వ వైద్యశాల జలమయమైంది. దీంతో ఆస్పత్రిలో నిలువ ఉన్న జొన్నలు, మందులు తడిసి ముద్దయ్యాయి. ఇటీవల ఆస్పత్రి ఆవరణలో చేపట్టిన మరమ్మతుల్లో భాగంగా మట్టిని ఆస్పత్రి ప్రహరీ వద్ద మట్టి వేయడంతో వర్షం నీరు ఎటూపోకుండా వైద్యశాలలో నిలువ ఉండిపోయింది. దీంతో పశువైద్యశాల మొత్తం జలమయమైంది. వర్షపు నీరు లోపలికి చేరడంతో పశువైద్యుడు కూర్చోవడానికి కూడా వీలులేకుండా పోయింది. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి నీరు వెళ్లడానికి దారి చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పురం, మడకశిర ప్రాంతాల్లో భారీ వర్షం..

- పొంగిపొర్లిన వాగులు, వంకలు..
- నిండిన కుంటలు, చెక్ డ్యాంలు..
- ప్రజలు, రైతుల్లో హర్షం..
- వేరుశనగ పంటకు ఉపయోగం..
- ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవకాశం..

కుంటల్లో చేరిన నీరు



కరుణించిన వరుణుడు.. రైతుల్లో హర్షం

- వర్షం రాకతో రైతులు, ప్రజలకు కాస్త ఉపశమనం

హిందూపురం రూరల్: గురువారం రాత్రి కురిసిన వర్షానికి రైతులు, ప్రజలు ఉపశమనం పొందారు. ఇప్పటికే సిద్ధం చేసుకున్న వేరుశనగ విత్తనాలను కొంతమంది రైతులు మార్కెట్‌లో అమ్మేసుకున్నారు కూడా. మండలంలో రాత్రి కురిసిన వర్షాలు అటు రైతులు, ఇటు ప్రజలకు కాసింత ఉపశమనం కలిగించాయి. నీటి కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేరుశనగ, కంది, సజ్జ, తదితర పంటలు వేసుకోవడానికి అదును దాటిపోయింది. మొక్కజొన్న, జ్యోతిజొన్న, ఉలవ వంటి పంటలు వేసుకునే అవకాశం ఉండటంతో రైతుల్లో కాసింత ఆనందం కనిపించింది. మండలంలోని కగ్గల్లు, కొటిపి, కిరికెర, గోళ్లాపురం, తూమకుంట, పూలకుంట తదితర గ్రామ పంచాయతీల్లో విరివిగా వర్షాలు కురవగా.. మిగిలిన గ్రామాల్లో ఓ మోస్తారు వర్షం పడింది. ఇకపోతే మండలంలోని చాలా గ్రామాల్లో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు.. చాలాకాలం తరువాత జలకళను సంతరించుకున్నాయి. వీటివల్ల భూతాపం కాస్త తగ్గి, కాస్తో కూస్తో నీటిని అందిస్తున్న బోర్లలో భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉంది. గడ్డి మొలకెత్తి.. మూగజీవుల వ్యథ కాస్త తగ్గుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హిందూపురంలో....



జలమయమైన సీపీఐ కాలనీ



ఇళ్లలోకి చేరిన వర్షపునీరు

హిందూపురం అర్బన్: ఎండ వేడిమి, నీటి ఎద్దడితో అల్లాడిపోతున్న జిల్లాపై వరుణుడు ఎట్టకేలకు కరుణించాడు. గురువారం జిల్లాలోని హిందూపురం, మడకశిర తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. చెక్ డ్యాంలు, నీటి కుంటలు జల కళను సంతరించుకున్నాయి. భారీ వర్షంతో పురం పులకించిపోయింది. వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. వర్షాకాలంలో కూడా వేసవిని తలపించేలా ఎండలు భగ్గుమంటున్న తరుణంలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారు వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. వరుణదేవుడు కరుణించాడటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చిన్న చిన్న కుంటలు, చెరువుల్లోకి నీరు చేరింది. ఇలాగే మూడు రోజులు కురిస్తే చెరువులు నిండి, బోర్లకు నీరు చేరుతుందని ఎండిపోయిన బోర్లలో నీరు చేరి నీటి ఇబ్బందులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వినాయక పండుగకు ముందే వర్షం రావడంతో నిమజ్జనానికి అనుకూలించిందని, ఇది శుభసూచకమని ప్రజలు ఆనందం చెందుతుందన్నారు. గుడ్డం కోనేరుకు నీరు చేరింది. సీపీఐ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో రాత్రంతా జాగరణ చేశారు. ఎగువన డ్రైన్‌లు చెత్తాచెదారంతో నిండిపోవడంతో వర్షపునీరు లోతట్టు ప్రాంతాలకు చేరింది. సీపీఐ కాలనీ వద్ద డ్రైన్‌లు లేకపోవడంతో నీరు ఇళ్లలోకి చేరింది. డ్రైన్‌లు చేర్పాటు చేయాలని అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోలేదని కాలనీ వాసులు ఆవేదన చెందారు. మేళాపురం, దండ్‌రోడ్డు తదితర చోట్ల పాఠశాలల్లో పైకప్పు రేకులు పగిలిపోయి ఉండటంతో వర్షపునీరు తరగతి గదుల్లోకి చేరింది. విద్యార్థులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడ్డారు. ఉపాధ్యాయులు నీటిని తోడేసి, విద్యార్థులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు చేపట్టారు. మేళాపురం ఉర్దూ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్తిన్ కోసం వచ్చిన ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వర్షపునీరు తరగతి గదుల్లో ఉండటంతో ఇబ్బందులు పడ్డారు. తెలుగు మీడియం పాఠశాల వద్ద రోడ్డుపై నీరు నిలవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. పురంలో 52.4, మి.మీ, లేపాక్షిలో 53.2 మి.మీ, చిలమత్తూరులో 7.4 మి.మీ, పరిగిలో 65.3 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది.



గుడ్డం కోనేరులో చేరిన వర్షపు నీరు

పాఠశాలలో నిలబడివున్న విద్యార్థులు



చిన్నపాటి వర్షానికే చిత్తడవుతున్న

పాఠశాల గదులు

కొత్తచెరువు: చిన్నపాటి వర్షం కురిస్తే చాలు పాఠశాలలోని గదులు చిత్తడిగా మారుతున్నాయి. మండలంలోని కే.లోచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో రెండు భవనాలుండగా, ఒకటి శిథిలావస్థకు చేరుకుంది. ఈ భవనంలో 3 గదులున్నాయి. చిన్నపాటి వర్షం వచ్చినా గోడలు నెమ్మెక్కి, నీరు కారి, విద్యార్థులు కూర్చోవడానికి కూడా వీలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో 112 మంది విద్యార్థులు, 9 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. గురువారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి ఆ భవనంలోని గదులు తేమతో నిండిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పాఠశాలలను తనిఖీ చేసిన అప్పటి ఎంపీడీఓ నెహెమ్యా.. భవనం అధ్వానంగా ఉందనీ, దీనిని పడగొట్టడానికి నివేదికలు పంపినట్లు ఉపాధ్యాయుడు నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు తగు చర్యలు తీసుకుని, శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని పడగొట్టి నూతనంగా నిర్మించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

పరిగిలో 65.4మి.మీ. వర్షపాతం

పరిగి: మండలంలో 65.4మి.మీ., వర్షపాతం కురిసినట్లు తహసీల్దార్ సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని ఫారం పాండ్లు పూర్తిస్థాయిలో నీటితో నిండిపోయాయి. గుంతలు, కుంటలు నీటితో కళకళలాడాయి. పలుచోట్ల వృక్షాలు నేలకొరిగాయి. మరో రెండుమార్లు ఇలాగే వర్షాలు కురిస్తే తాగునీటి కొరత తీరుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



పాఠశాల ముందు నీటిలో విద్యార్థులు..

మడకశిరలో భారీ వర్షం



దయ్యాలపల్లి వద్ద కుంటకు చేరిన నీరు

చెరువులకు చేరిన నీరు



కల్లుమర్రి చెరువుకు చేరిన నీరు



హెచ్‌ఆర్‌పాళ్యం వద్ద నిండిన చెక్‌డ్యాం

మడకశిర రూరల్: మడకశిర మండల వ్యాప్తంగా గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. 35 మి.మీ., వర్షపాతం నమోదైంది. గురువారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు వర్షం కురిసింది. దీంతో కల్లుమర్రి, ఎల్లోటి చెరువులకు నీరు చేరింది. వంకలు, వాగులు ప్రవహించి చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి. వర్షం లేక ఎండుతున్న వేరుశనగ పంటకు ఇది ఎంతగానో తోడ్పడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మరో పదును వర్షం కురిస్తే ముందస్తుగా వేసిన వేరుశనగ మంచి దిగుబడినిచ్చే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. వంకలు, వాగులు ప్రవహించడంతో చెక్‌డ్యాంలు, కుంటలకు నీరు చేరింది. దీంతో పరిసర ప్రాంతాల్లోని బోర్లలో నీటిమట్టం పెరగడంతోపాటు పశువుల దాహార్తి కూడా తీరనుంది. ఆర్డీటీ నిర్మించిన చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి.

ఎక్కడ.. ఎంత వర్షపాతం

అనంతపురం కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం వర్షం కురిసింది. రాయదుర్గంలో సాయంత్రం భారీ వర్షం పడింది. మడకశిరలో ఓ మోస్తారు, అనంతపురం, గుడిబండ, అమరాపురంలో చిరుజల్లులు పడ్డాయి. గురువారం సాయంత్రం, రాత్రి సమయాల్లో జిల్లాలోని 58 మండలాల్లో వర్షం పడింది. అత్యధికంగా పరిగిలో 65.4 మి.మీ., వర్షపాతం నమోదైంది. తాడిపత్రి 29.2, పెద్దపప్పూరు 14.7, శింగనమల 19.9, కూడేరు 16.6, ఉరవకొండ 16.9, బెళుగుప్ప 26.0, బ్రహ్మసముద్రం 14.1, కళ్యాణదుర్గం 23.8, ఆత్మకూరు 14.1,బీకేఎస్ 11.3, నార్పల 22.9, పుట్లూరు 13.1, యల్లనూరు 22.3, కనగానపల్లి 14.2, తలుపుల 17.4, మడకశిర 31.4, గుడిబండ 19.0, పెనుకొండ 39.1, రొద్దం 33.6, సోమందేపల్లి 60.4, లేపాక్షి 35.6, హిందూపురం 35.8 మి.మీ., వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో 9 మి.మీ.,లోపు పడింది. ఈనెల సాధారణ వర్షపాతం 88.7 మి.మీ., కాగా ఇప్పటి వరకు 34.7 మి.మీ., నమోదైంది.

1976 మే 25 ఏ వారం అవుతుంది?

Panditi Meenakshi Pavan
Senior Faculty



Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకీ, మూడో అంకెను నాలుగో స్థానంలోకీ, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవ

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

			19) సి	26) ఎ	33) బి
			20) ఎ	27) బి	34) సి
1) డి	7) ఎ	13) ఎ	21) బి	28) డి	35) ఎ
2) ఎ	8) సి	14) బి	22) ఎ	29) సి	36) బి
3) సి	9) బి	15) ఎ	23) సి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	16) సి	24) ఎ	31) బి	38) ఎ
5) బి	11) సి	17) బి	25) డి	32) సి	
6) సి	12) బి	18) డి			

ఉద్యోగాలు

టీఎస్‌సీఏబీ

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టీఎస్‌సీఏబీ)- ఆర్‌బీఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డీసీసీబీ బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డీసీసీబీ బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్ల మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సీఏఐఐబీ/ డిబీఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడీసీఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేటెడ్, నాన్ ఇన్విజిలేటెడ్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేటెడ్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నువముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్థిష్కం డి) మస్థిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్థిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్


ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ


19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే ఫాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్థిష్కం
బి) అనుమస్థిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు		17) ఎ	27) ఎ	37) సి	47) డి
1) సి	9) బి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
2) బి	10) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
3) ఎ	11) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
4) డి	12) ఎ	21) ఎ	31) ఎ	41) బి	51) సి
5) బి	13) సి	22) ఎ	32) సి	42) సి	52) సి
6) ఎ	14) బి	23) ఎ	33) డి	43) బి	53) సి
7) డి	15) డి	24) సి	34) బి	44) సి	54) బి
8) సి	16) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

అనంతపురం కలెక్టరేట్ : పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నంద్యాల పత్తి పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రామారెడ్డి, కీటక శాస్త్రవేత్త సీతారామశర్మ సూచించారు. జిల్లా పర్యటనకు వచ్చిన వారు శుక్రవారం పత్తి పంట సాగులో పాటించాల్సిన మెలకువలు వివరించారు. అక్కడక్కడ పత్తిలో గులాబీ రంగు కాయతొలుచు పురుగును పుష్పాలలో గుర్తించామన్నారు. ఈ పురుగు ఉధృతిని తగ్గించేందుకు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎకరాకు నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పురుగు ఆశించి కింద రాలిన కాయలను ఏరివేసి తగులబెట్టాలన్నారు.

స్పెషల్ నెంబర్ కోసం

దరఖాస్తు చేసుకోండి

డీటీసీ డాక్టర్ సుందర్ వద్ది

అనంతపురం టౌన్ : నూతనంగా తీసుకున్న వాహనాలకు స్పెషల్ నెంబర్ రిజర్వేషన్ కోసం వాహనదారులు దరఖాస్తు చేసుకోవాలని డీటీసీ డాక్టర్ సుందర్ వద్ది శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణ నెంబర్లు ఆయా షోరూముల్లోనే రిజిస్ట్రేషన్ రోజునే కేటాయిస్తామని చెప్పారు. స్పెషల్ నెంబర్లకు మాత్రం రవాణా శాఖ కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించి పొందాలని సూచించారు. తేదీల వారిగా ఇప్పటి వరకూ ముందస్తు రిజర్వేషన్ కాకుండా ఖాళీగా ఉన్న నెంబర్లను వెల్లడించారు. ఈమేరకు....

16-08-2017 : 0001, 0099, 0333, 0555, 0123, 0222, 0369, 0003, 0005, 0006, 0007, 0111, 0234, 0306, 0405, 0789

17-08-2017 : 0009, 0666, 0777, 0888, 0444, 0567, 0786, 0818, 0909, 1188, 1234, 1314, 1818, 1899, 2277, 2772.

18-08-2017 : 0999, 2222, 3333, 4444, 1111, 1116, 3366, 2345, 2727, 2799, 3636, 3663, 3699, 4545, 4554, 4567.

19-08-2017 : 9999, 5555, 6666, 7777, 8888, 3456, 4455, 4599, 5678, 6336, 6633, 6789, 7227, 7722, 8118, 8811, 9009, 9099.

రానున్న ఐదు రోజుల్లో

జిల్లాలో తేలిక పాటి వర్షాలు

బుక్కరాయసముద్రం : జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో తేలిక పాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గడిచిన ఐదు రోజుల్లో జిల్లాలోని పలు మండలాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసినట్లు తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో పలు ప్రాంతాల్లో 2.5 నుంచి 35.5 మి.మీ. వర్షాలు పడే అవకాశం ఉందని సూచించారు. వీటితో పగటి ఉష్ణోగ్రతలు 34-35 డిగ్రీల సెల్సియస్‌గా, రాత్రి ఉష్ణోగ్రతలు 22-23 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కావచ్చని తెలిపారు. గాలులు గంటకు 07-08 కి.మీ. వేగంతో వీచే అవకాశముందని, గాలిలో తేమ శాతం 85-90 శాతం, మధ్యాహ్నం పూట 62-64 శాతం ఉండే అవకాశం ఉందని తెలిపారు.

'ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోండి'

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని నంద్యాల ప్రాంతీయ పరిశోధనా స్థానం సహపరిశోధనా సంచాలకులు గోపాల్‌రెడ్డి సూచించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శుక్రవారం అనంతపురం మార్కెట్ యార్డు ఆవరణలోని ఏరువాక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త సంపత్‌కుమార్, రేకుల కుంట ప్రధాన శాస్త్రవేత్త రవీంద్రనాథ్‌తో కలిసి మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో వేరుశనగ తక్కువ విస్తీర్ణంలో సాగైందన్నారు. గత నెలాఖరులో సమయానికి వేరుశనగ సాగుకు అదును దాటిపోయిందన్నారు. రెండు రోజుల నుంచి అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయని, ఈ వర్షాలకు వేరుశనగ సాగు చేయకూడదన్నారు. కేవలం ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈనెలాఖరు వరకు కంది సాగు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పత్తి శాస్త్రవేత్త రామారెడ్డి, ఏరువాక శాస్త్రవేత్త రామసుబ్బయ్య పాల్గొన్నారు.

యువతే దేశ సంపద





మాట్లాడుతున్న విశ్రాంత ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, పోస్టర్ డిజైనింగ్ గురించి వివరిస్తున్న విద్యార్థినులు

శాంతితోనే అభివృద్ధి సాధ్యం

యూత్ వరల్డ్ డే సదస్సులో వక్తలు

అనంతపురం అర్బన్ : సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని పలువురు వక్తలు సూచించారు. యూత్ వరల్డ్ డేను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పీవీకేకే కళాశాలలో శాంతి నెలకొల్పడంలో యువత పాత్రపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు యువజన సంక్షేమ శాఖాధికారి వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత పాత్ర సమాజంలో ఎంతో కీలకమన్నారు. అలాంటి యువకులు బాధ్యతగా మెలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పోటీ ప్రపంచంలో పరిజ్ఞానం పెరిగిందని, ప్రభుత్వాల ప్రోత్సాహకాలు మెండుగా ఉన్నాయని, వాటిని మంచికి వినియోగించుకోవాలని సూచించారు. డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యువతపైనే దేశం ఆధారపడి ఉందన్నారు. తొందరగా డబ్బు సంపాదించాలనే దురాశతో పక్కదారి పడుతున్నారన్నారు. ఇది భవిష్యత్తుకు మంచిది కాదని సూచించారు. విశ్రాంత అడిషనల్ ఎస్పీలు రజాక్, సత్యనారాయణ మాట్లాడుతూ అన్నీ తెలుసుననే భావనతో యువత ఉంటున్నారన్నారు. చాలామంది సమాజంలో జరిగే పరిణామాలను మనకెందుకులే అనే భావన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇటీవల ప్రొద్దుటూరులో ఓ వ్యక్తిని నడిరోడ్డులో కిరాతకంగా చంపుతుంటే ఫోన్‌లలో చిత్రీకరించి వాట్సాప్, ఫేస్ బుక్‌లలో పెట్టి ఆనందం పంచుకున్నారన్నారు. ఏ ఒక్కరూ దానిని అడ్డుకోవడానికి కానీ... పోలీసులకు సమాచారం పంపడం కానీ చేయకపోవడం బాధాకరమన్నారు.

ఇది మంచిది కాదు... దీనివల్ల మరిన్ని అనర్థాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీవీకేకే ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ఎంఎస్ఏ పథకాలపై అధ్యయనం

16న కేంద్ర బృందం అనంతకు రాక

నాలుగు రోజులు మకాం...

పాఠశాలల పరిశీలన

అనంతపురం అర్బన్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్ఎంఎస్ఏ పథకాల అమలుపై అధ్యయనం చేపడుతున్నారు. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కింద ఉన్నత పాఠశాలల అభివృద్ధికి అనేక పథకాలు చేపట్టి వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ప్రతి ఏటా కోట్లాది రూపాయల నిధులు జిల్లాకు వస్తున్నాయి. తరగతి గదులు, డిజిటల్ క్లాసులు, లైబ్రరీలు, ల్యాబ్‌లు, కంప్యూటర్ విద్య, సైన్స్ పరికరాలు, మోడల్ పాఠశాలలు, బాలికల హాస్టళ్ల తదితర వాటిని ఆర్ఎంఎస్ఏ నిధుల ద్వారా ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఉన్నత పాఠశాలకు 9, 10 తరగతులతో పాటు ఇంటర్‌కు రూ.లక్షల్లోనే నిధులిస్తున్నారు. ఆ పథకాలు సక్రమంగా అమలు చేస్తున్నారా... పేద పిల్లలకు అందుతున్నాయా... లేదా అని క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సర్వే బాధ్యతలను మార్కెటింగ్ రీసెర్చ్ సంస్థకు కేంద్రం అప్పగించింది. రాష్ట్రంలో జిల్లాతో పాటు కర్నూలు, తూర్పుగోదావరి జిల్లాలను ప్రాజెక్టుగా తీసుకున్నారు. ఈ మూడు జిల్లాల్లోనూ కేంద్ర బృందాలు పర్యటించి ఆర్ఎంఎస్ఏ పథకాల అమలు, అభివృద్ధి, ఫలితాల గురించి అధ్యయనం చేయనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 16న కేంద్ర బృందం జిల్లాకు రానుంది. 19వ తేదీ వరకూ నాలుగు రోజుల పాటు ఆ బృందం జిల్లాలో పర్యటిస్తుంది. ప్రతిరోజూ ఆర్ఎంఎస్ఏ పథకాలు అమలు జరుగుతున్న మూడు ఉన్నత పాఠశాలలను పరిశీలించనున్నారు. మోడల్ స్కూళ్ల బాలికల వసతి గృహాలను తనిఖీ చేయనున్నారు. ఆ సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల ద్వారా పథకాల గురించి అభిప్రాయాలు సేకరిస్తారు. అలాగే జిల్లా విద్యాశాఖాధికారి, డిప్యూటీ డీఈఓలు, ప్రధానోపాధ్యాయుల ద్వారా కూడా అభిప్రాయాలను ప్రశ్నపత్రాల ద్వారా సేకరిస్తారు. ఆ అభిప్రాయాలతో పాటు క్షేత్రస్థాయిలో పథకాల అమలు నివేదికలను కేంద్ర బృందం కేంద్ర ప్రభుత్వానికి అందజేయనుంది. దీంతో జిల్లా విద్యాశాఖ ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేపట్టింది. శుక్రవారం డీఈఓ లక్ష్మీనారాయణ, ఏడీ శ్రీరాములు, పలువురు సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు కేవీఎస్ఆర్‌లో సమావేశమై చర్చించారు. జిల్లాలో ఏ ఏ పాఠశాలలు చూపించాలి, అక్కడి పరిస్థితులపై చర్చించారు. కేంద్ర బృందం రాకతో విద్యాశాఖ అలర్ట్ అయ్యింది.

ఇన్‌పుట్ సబ్సిడీ స్వాహాపై కలెక్టర్ ఆగ్రహం

ఉద్యోగం నుంచి చిలమత్తూరు

ఎంపీఈఓ తొలగింపు

అనంతపురం కలెక్టరేట్ : గత ఏడాదికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని స్వాహా చేయడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు చెందిన ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్మును చిలమత్తూరు ఎంపీఈఓ జగదీష్‌కుమార్ తన ఖాతాలో వేసుకొని స్వాహా చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై కలెక్టర్ సంబంధిత అధికారులతో విచారణ చేయించారు. విచారణలో ఇన్‌పుట్ సబ్సిడీ స్వాహా చేసిన విషయం వాస్తవమని తేలింది. దీంతో సదరు ఎంపీఈఓను ఉద్యోగం నుంచి తొలగిస్తూ కలెక్టర్ వీరపాండ్యన్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. బాధిత రైతుకు పరిహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ట్రాన్స్‌కోలో అవినీతి

బకాసురులను వదిలిపెట్టం

లైసెన్స్ రెన్యూవల్ కాకపోవడంతోనే

మరొకరికి అవకాశం ఇచ్చాం

ట్రాన్స్‌కో డీఈ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ధర్మవరం: శాఖలో అవినీతిపై సమగ్రంగా విచారిస్తున్నామని, దోషులుగా తేలిన వారిని వదిలిపెట్టమని ట్రాన్స్‌కో డీఈ ఎన్ నాయక్ పేర్కొన్నారు. 'ట్రాన్స్‌కోలో అవినీతి బకాసురులు, కాంట్రాక్టర్ల పేరిట భారీ వసూళ్లు' శీర్షికన ప్రత్యేక కథనం ఆంధ్రజ్యోతిలో వెలువడిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన డీఈ నాయక్ శుక్రవారం మాట్లాడారు. శాఖలో ఎవరైనా, ఎంతటి వారైనా అవినీతికి పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి ఉండదన్నారు. ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై పూర్తిస్థాయిలో విచారిస్తున్నామన్నారు. అయితే కాంట్రాక్ట్ విషయంలో ఓ వ్యక్తి రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఆయన లైసెన్స్ రద్దైందని, దీంతో పనులకు ఆటంకం కలగ కుండా మరొకరికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఆయన కూడా లైసెన్స్‌ను పునరుద్ధరించుకుంటే పనులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన ఓ ఉద్యోగి కాంట్రాక్ట్ ఉద్యోగం వదిలి చెన్నేకొత్తపల్లిలో కాంట్రాక్టర్ అవతారం ఎత్తాడన్న ప్రశ్నకు మాత్రం ఆయన నుంచి సరైన సమాధానం రాలేదు. కళ్యాణదుర్గంలో పనిచేస్తున్న ఉద్యోగి ఫీల్డ్‌వర్క్ చేస్తున్నందున ఆయన బంధువుల పేరిట లైసెన్స్ తెచ్చుకుని పనులు చేస్తుండవచ్చన్నారు. అయితే స్థానికంగా అధికారులు రైతుల నుంచి భారీగా వసూళ్లు చేస్తున్నారని, రవాణా ఖర్చులు కూడా రైతుల నెత్తినే పెడుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు బాధితులు వాపోతున్నారు.


మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

బొమ్మనహాళ్ : ప్రస్తుతం గ్రామాలకు కేటాయించిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసుకోవాలని తహసీల్దార్ శివయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం అధికారులు, గ్రామస్థులతో సమావేశయ్యారు. గ్రామాలకు కేటాయించిన మరుగుదొడ్లను లబ్ధిదారులు పది రోజుల్లోగా పూర్తి చేసుకోవాలని, అన్ని గ్రామాలు ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ ఎంఎం వీరేష్, వీఆర్వోలు గోపాల్, వంశీ, పెన్నోబళేసు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శనివారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : **మధు :** జయ జానకి నాయక
కేబీ ప్యాలెస్ : నేనే రాజు నేనే మంత్రి
ఎస్వీ సినిమాక్స్ : గౌతమ్‌నందా
కణేకల్లు - **శ్రీ చిక్కణ్ణేశ్వర :** జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : **తాజ్ :** లై

ఇండస్ట్రియల్ పార్కుకు స్థలం పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఏపీఐఐసీ అధికారులు

రాయదుర్గంరూరల్ : పరిశ్రమల అవసరాల కోసం మండలంలోని వేపరాల గ్రామం వద్ద స్థలాన్ని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రఘునాథ్ పరిశీలించారు. ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసేందుకు 50 ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో శుక్రవారం ఆయన పరిశీలించారు. మేనేజర్ మాట్లాడుతూ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడం వల్ల నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. అనంతరం రైతులతో మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రామారావు, తహసీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.

వర్షం కోసం ప్రత్యేక పూజలు



మారెమ్మ దేవతకు జలాభిషేకం నిర్వహించిన చిన్నారులు

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని మారెమ్మ గుడి భక్త మండలి ఆధ్వర్యంలో వర్షం కోసం శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ప్రాంతానికి చెందిన చిన్నారులు 101 బిందెలతో అమ్మవారికి జలాభిషేకం చేశారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి జలాభిషేకం నిర్వహింనట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

నేటి నుంచి కొల్లాపురమ్మ దేవి ప్రతిష్ఠ మహోత్సవాలు

కణేకల్లు : అంబాపురం గ్రామంలో శనివారం నుంచి కొల్లాపురమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. శనివారం ఉదయం 5 గంటలకు గంగపూజ, పుణ్యాహవచనం, గణపతి నవగ్రహ, అష్టదిగ్పాలక, పంచలోహ ప్రతిష్టాపనతో పాటు నవగ్రహ హోమం, దుర్గా హోమాలు నిర్వహిస్తామన్నారు. 13వ తేదీన తెల్లవారుజామున యంత్ర ప్రతిష్ఠ, కొల్లాపురమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఉదయం 7.30 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి మధ్యాహ్నం తీర్థ ప్రసాద వినియోగంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.



విగ్రహ ప్రతిష్ఠకు ముస్తాబైన ఆలయం

చదువు పేదరికానికి అడ్డు కాదు



బడిబయట పిల్లలను పాఠశాలలో చేరుస్తున్న తహసీల్దార్లు

రాయదుర్గంటౌన్ : ఉన్నత విద్యను అభ్యసించాలన్న తపన విద్యార్థుల్లో ఉంటే పేదరికం దానికి అడ్డు కాదని తహసీల్దార్ ఖతిజున్‌కుప్రా పేర్కొన్నారు. చదువుల ఒడి కార్యక్రమంలో భాగంగా బడి మానేసిన 57 మంది విద్యార్థులను శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేర్పించి వారి ఫీజులను తహసీల్దార్లు నాగరాజు, ఖతిజున్ కుప్రాలు చెల్లించారు. పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొమ్మిది మంది బాలికలను ఇంటర్మీడియట్‌లో చేర్పించారు. వారి అడ్మిషన్ ఫీజులను చెల్లించారు. వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి విద్యావేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

'సాహిత్యం హితాన్ని నేర్పుతుంది'

రాయదుర్గంటౌన్ : సాహిత్యం మంచి హితాన్ని నేర్పుతుందని ప్రముఖ కన్నడ నవలా రచయిత, కన్నడ రాష్ట్ర అత్యున్నత నృపతుంగ అవార్డు గ్రహీదకుం వీరభద్రప్ప పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు ఉపాధ్యాయుడు రాఘవేంద్ర అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. చదవటం ఒక అలవాటుగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుతోనే విజ్ఞానం పెంపొందుతుందన్నారు. గొప్పవారి జీవిత చరిత్రలు చదవటం వల్ల వారి అనుభవాలు మన జీవన గమనానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విద్యార్థులు కవితలు రాసి చినుకుల తోట సంకలనంగా వేయడాన్ని అభినందించారు. కవి గొప్ప భావాలను కలిగి ఉంటారన్నారు. విద్యార్థులు కవులుగా, రచయితలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాయదుర్గం కవి కెరె జగదీష్, విద్యార్థులు తబిత, హేమాద్రయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రప్ప

గురుకుల పాఠశాల ఏర్పాటు మరింత జాప్యం

● మౌలిక సదుపాయాలు కల్పించని కాంట్రాక్టర్లు ● పట్టించుకోని విద్యా శాఖ అధికారులు





వసతులను పరిశీలిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్, నిర్మాణ దశలో ఉన్న మరుగుదొడ్లు

గుమ్మఘట్ట : మండలంలో గోనబావి గ్రామానికి బాలికల గురుకుల విద్యాలయం మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి ముఖ్యమంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ఏర్పాటు మాత్రం ఇప్పటికీ చేయకపోవడం గమనార్హం. ప్రభుత్వం పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణానికి రూ.24 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ యేడాది నుంచే బాలికల గురుకుల విద్యాలయాన్ని తాత్కాలిక అద్దె భవనాల్లో ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి అవసరమైన మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కోసం రూ.18 లక్షలు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులను వెచ్చించి గుమ్మఘట్ట మండల కేంద్రంలోని కంబళ్ల సహకార సంఘం భవనంలో తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, భవన మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. బీసీ సహాయ సంక్షేమ శాఖ నిధుల ద్వారా చేపట్టే మరమ్మతుల పనులు నత్తనడకన కాంట్రాక్టర్లు చేపడుతుండటంతో ఈ విద్యాసంవత్సరానికి పాఠశాల ప్రారంభం కావడం కష్టమేనని గురుకుల పాఠశాల సిబ్బంది పేర్కొంటున్నారు. శుక్రవారం పాఠశాల ప్రారంభం కోసం గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ ప్రసాద్, గోనబావి గురుకుల పాఠశాలకు నియమించిన ప్రిన్సిపాల్ శివబాలరెడ్డి మండల కేంద్రంలోని పాఠశాల భవన మరమ్మతులను పరిశీలించారు. బాలికలకు కనీస వసతులు కల్పించి మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు ఏమీ పూర్తి కాకపోవడంతో మరో మూడు నెలలు పాఠశాలల ఏర్పాటు జాప్యం కావచ్చునని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం పాఠశాల ఏర్పాటుకు అవసరమైన ఉత్తర్వులన్నీ జారీ అయ్యాయన్నారు. ఈ ఏడాది 5వ తరగతిలో 80 మంది, 6వ తరగతిలో 80 మంది బాలికల ద్వారా పాఠశాలలను ప్రారంభించినట్లు వారు తెలిపారు. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే పాఠశాలను ఏక్షణంలోనైనా ప్రారంభిస్తామన్నారు. కాంట్రాక్టర్లు పనులను వీలైనంత త్వరలో పూర్తి చేసే విధంగా ఉన్నతాధికారులపై ఒత్తిడి పెంచుతామన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే గ్రామసభ

రాయదుర్గంరూరల్ : గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని చదం గ్రామంలో సర్పంచ్ యర్రప్ప ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. రైతులు చిన్న చిన్న సమస్యలను గ్రామసభలో పరిష్కరించుకోవాలన్నారు. పాస్ పుస్తకాలు, అడంగల్‌లో ఇన్షియల్ మార్పులు తదితర వాటిని తక్షణమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరుకు మూడు, నాలుగు అడంగల్ మార్పునకు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో ఇమ్రాన్, రైతులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ : గ్రామాలలోని రైతులకు ఉన్న సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శివయ్య, డిప్యూటీ తహసీల్దార్ గురుప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం గోవిందవాడ, కందేపల్లి గ్రామాల్లో రెవెన్యూ గ్రామసదస్సులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులు 1బీ అడంగల్, ఆన్‌లైన్ సర్వే స్కెచ్, సబ్ డివిజన్ తదితర సమస్యలను గ్రామసభలలోనే పరిష్కారం చేసుకోవచ్చునని, ప్రస్తుతం ఈ పాస్ పుస్తకం ద్వారా నేరుగా మీ సేవ కేంద్రాలలోనే పాస్ పుస్తకాల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ఎంఎం వీరేష్, వీఆర్వోలు ప్రహల్లాదరావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి టీకా వేయించాలి



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

రాయదుర్గంరూరల్ : విద్యార్థులు, పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి దూరంగా ఉంచాలంటే ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలని ఎంపీడీవో శ్రీనివాసులు, వైద్యుడు కార్తీక్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జుంజురాంపల్లి ఉన్నత పాఠశాలలో 161 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో 102 మందికి వేశామన్నారు. ప్రతి విద్యార్థి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజశేఖర్‌రెడ్డి, సుజాత, సూపర్‌వైజర్ రామాంజినేయులు, ఏఎన్ఎంలు సరోజ, చంద్రకళ, పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో : పసిపిల్లల నుంచి 15 ఏళ్ల విద్యార్థుల వరకు వ్యాధి నిరోధక శక్తికోసం ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం అందజేస్తోందని వైద్యాధికారులు గౌతమి, ఈరణ్ణ తెలిపారు. శుక్రవారం గోవిందవాడ, బండూరు, దేవగిరి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బాబురాజు, సీహెచ్‌వో లోకనాథ్, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, రమణ, నాగేంద్ర, శశికళ, విజయలక్ష్మి, మల్లమ్మ, జైనబ్బీ, జానకి, శారద పాల్గొన్నారు.

దుర్గంలో భారీ వర్షం

రాయదుర్గంటౌన్ : పట్టణంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దాదాపు గంటన్నర పాటు వర్షం పడింది. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. వంకలు, వాగులు, కాలువల్లో వర్షపు నీరు పారింది. శాంతినగర్, నేసేపేట, కృష్ణాశ్రమం, కేబీ ప్యాలెస్ రోడ్డు, కొలిమి వీధి, లక్ష్మీబజార్, మధు టాకీస్ ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షం కురవడంతో కొండ ప్రాంతం నుంచి వచ్చిన వరదనీటితో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వేడిగా ఉన్న వాతావరణం పూర్తిగా చల్లబడింది. దీంతో ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందారు. ప్రధానంగా పెద్ద ఎత్తున వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పట్టణంలో కురుస్తున్న వర్షం

అవిశ్వాస తీర్మానం
నేటికి వాయిదా

అనంతపురం కలెక్టరేట్ : గొర్రెల పెంపకందారుల సంఘం ప్రస్తుత అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం వాయిదా పడింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు పశుసంవర్ధక శాఖ జేడీ కార్యాలయంలో సంఘం ప్రస్తుత అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు సమావేశం నిర్వహించాల్సి ఉంది. అవిశ్వాస తీర్మానం పెట్టిన ఎనిమిది మంది డైరెక్టర్లు సమావేశానికి హాజరయ్యారు. అయితే జేడీఏకు అనారోగ్యంతో అందుబాటులో లేకపోవడంతో శనివారానికి అవిశ్వాస తీర్మానంపై జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు. దీంతో సమావేశానికి హాజరైన డైరెక్టర్లు వెనుతిరిగారు.

ఆర్టీసీలో పలువురికి పదోన్నతులు

అనంతపురం సప్తగిరిసర్కిల్ : ఏపీ ఎస్ఆర్టీసీ రీజియన్‌లోని పలువురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ శుక్రవారం ఆర్ఎం చిట్టిబాబు ఉత్తర్వులు వెలువరించారు. రీజియన్‌లోని ఆరుగురికి మెకానిక్ జార్జ్‌మెన్ (ఎంసీ) నుంచి అసిస్టెంట్ మెకానిక్ ఫోర్స్‌మెంబర్లుగా పదోన్నతులు కల్పిస్తూ బదిలీ చేశారు. రాయదుర్గంలో పనిచేస్తున్న ఎంఎల్ శిరీషాను తాడిపత్రికి, ధర్మవరంలో పనిచేస్తున్న పీ నాగప్పను కదిరికి, గుంతకల్లులో పనిచేస్తున్న ఎస్. సికిందర్‌ను ధర్మవరానికి, రాయదుర్గంలో పనిచేస్తున్న ఎం. సాయి ప్రసాద్‌ను మడకశిరకు, ఆర్ఎం ఆఫీస్‌లో పనిచేస్తున్న ఎస్‌జే నాయక్‌ను రాయదుర్గానికి, పులివెందులలో పనిచేస్తున్న సీఎస్ మణ్యంను హిందూపురానికి పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు.

సమ్మేటివ్-1
ప్రశ్నపత్రాల తయారీ

అనంతపురం అర్బన్ : ప్రాథమిక స్థాయిలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ సమ్మేటివ్-1 ప్రశ్న పత్రాలు తయారు చేస్తున్నారు. స్థానిక ఉపా ధ్యాయ భవన్‌లో ఆయా సబ్జెక్టుల నిపు ణులైన ఉపాధ్యాయుల చేత వీటిని త యారు చేస్తున్నారు. సెప్టెంబర్‌లో పరీక్ష లు జరగనున్నాయి. దీంతో ఎస్ఎస్ఏ శా ఖ ఆధ్వర్యంలో ఈ ప్రశ్నపత్రాలు ము ద్రించి పాఠశాలలకు సరఫరా చేయ నున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎ స్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ సీఎంఓ కిష్టప్ప ఉపాధ్యాయ భవన్‌కు వ చ్చి ప్రశ్నపత్రాల తయారీ విధానాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా ప్రశ్న పత్రాలు పక్కాగా తయారు చేయాలని పీఓ సూచించారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: నేనే రాజు నేనే మంత్రి
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: జయ జానకి నాయక
తరంగిణి	: నక్షత్రం
తేజస్విణి	: టాయ్‌లెట్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: లై
స్వప్న	: టక్కర్ ఫంచ్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక
నీలిమా	: రారండోయ్.. వేడుకచూద్దాం...

దేశానికి ఆయువు పట్టు కుటుంబ వ్యవస్థ




మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న దృశ్యం, పాఠశాల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ

మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ
పురంలో వివేకానంద
మిలీనియం పాఠశాల ప్రారంభం

హిందూపురం టౌన్ : భారత దేశానికి ఆయువు పట్టు కుటుంబ వ్యవస్థ అని మహారాష్ట్ర అదనపు డీజీపీ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీకంఠపురంలో వివేకానంద మిలీనియం పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దితే దేశానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. చదవితే నేరాలు తగ్గుతాయన్నారు. అయితే ప్రతి గ్రామంలోనూ పాఠశాల ఉందని, అదే స్థాయిలో నేరాలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించినప్పుడే వీటికి అడ్డుకట్టవేయవచ్చన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వివేకానందుడు, అబ్దుల్ కలాం లాంటి వారిని బయటకు పంపాలన్నారు. అలాంటప్పుడే దేశ చిత్రం మారుతుందన్నారు. పిల్లల కోసం తల్లిదండ్రులు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. దానం, దయాగుణం నేర్పాలన్నారు. డబ్బు సర్వనాశనానికి దోహదపడుతుందన్నారు. దేశం వెనుకబాటుకు డబ్బు స్వార్థమేనని అభిప్రాయపడ్డారు. పీవీ సింధు ప్రపంచ ఖ్యాతి పొందడానికి కారణమేమంటే... రెండేళ్లు ఫోన్ ముట్టలేదని సమాధానం ఇచ్చిందన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. ఎస్కేయూ వైస్ చాన్సలర్ రాజగోపాల్ మాట్లాడుతూ నీతి, నిజాయితీకి అభినవ వివేకుడు లక్ష్మీనారాయణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని మాట్లాడుతూ చిన్నారులకు మేధోసంపత్తి ఎంతో ఉందని, దానిని సన్మార్గంవైపు మళ్లించే మార్గమే మనం చూపాలన్నారు. అనంతరం లక్ష్మీనారాయణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అంబికా లక్ష్మీనారాయణ, జేఈ వెంకటస్వామి, డి ప్యూటీ కలెక్టర్ జీబీ విశ్వనాథ్, పాఠశాల అధ్యక్షుడు బైసాని రాంప్రసాద్, ఆడిటర్ నాగరాజు, వీవీకే మూర్తి, సుదర్శన్, కుమార్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావం ఎఫెక్ట్

నర్సరీలలో కోటి మొక్కలున్నా....
నాటింది 7 లక్షలే
40 లక్షల మొక్కలకు డిమాండ్
నీరుంటేనే ఇస్తామంటున్న అటవీశాఖ

అనంతపురం జిల్లాపరిషత్తు : జిల్లాలోని ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాభావం తీవ్ర ప్రభావం చూపుతోంది. సమయానికి వర్షాలు పడకపోవడంతో మొక్కలు నాటడానికి వెనుకంజ వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అటవీశాఖ పరిధిలోని నర్సరీలలో కోటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. 2017-18 సంవత్సరానికి గాను నాటడానికి జిల్లా వ్యాప్తంగా 7 లక్షల మొక్కలు మాత్రమే తీసుకున్నారు. డ్వామా, డీఆర్‌డీఏ, రైల్వే శాఖ, ఇతర సంస్థలు ఆ మొక్కలను తీసుకున్నాయి. ఏడు శాతం మొక్కలు మాత్రమే నాటారంటే వర్షాభావ ప్రభావం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ప్రతి ఏటా అటవీశాఖ నర్సరీలలో కోటి మొక్కలు సిద్ధం చేస్తుంది. టెర్రిటోరియల్ విభాగం పరిధిలో 20 లక్షలు, సామాజిక వనవిభాగం (సోషల్ ఫారెస్ట్)లో 80 లక్షల మొక్కలు సిద్ధం చేస్తారు. గత ఏడాది వనం-మనం తదితర కార్యక్రమాల పేరుతో మొక్కలు నాటడానికి ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజాప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. ప్రైవేట్ సంస్థలు, పాఠశాలల్లోనూ మొక్కలు నాటారు. అటవీ శాఖ నుంచి 2016-17 సంవత్సరానికి 56 లక్షల మొక్కలు తీసుకున్నారు. కానీ ఈ సంవత్సరం వర్షాలు సరిగా రాకపోవడంతో మొక్కలు నాటడానికి కొందరు ఆసక్తి చూపుతున్నా ఇవ్వడానికి అటవీశాఖాధికారులు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాల్లోనే నాటడానికి మొక్కలు ఇచ్చేందుకు ఫారెస్ట్ అధికారులు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేవలం వర్షం ఆధారంగా మొక్కలను నాటడంతో కొన్ని నెలలకే అవి ఎండిపోయినట్లు ఆ శాఖాధికారుల పరిశీలనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో మొక్కలు ఇచ్చేందుకు వారు విముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం డీఆర్‌డీఏ, ఇతర ప్రభుత్వ శాఖలతో పాటు పలు ప్రైవేట్ సంస్థలు మొక్కలు కావాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 40 లక్షల మొక్కలకు డిమాండ్ ఉంది. అయితే నీరు సమృద్ధిగా ఉంటే తప్పా మొక్కలు ఇవ్వలేమని అటవీశాఖాధికారులు స్పష్టం చేస్తున్నారు.

వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులకు గ్రేడింగ్‌లు

19 ఆసుపత్రుల్లో 16-ఏ, ఒకటి-బీ, రెండింటికి-సీ
రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం

అనంతపురం వైద్యం : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యసేవలు, సదుపాయాలపై ఆశాఖ కమిషనర్ డాక్టర్ దుర్గాప్రసాద్ గ్రేడింగ్‌లు విడుదల చేశారు. ఇందులో భాగంగా 2017 జూలై నెలలో జిల్లాలోని వైద్యవిధాన పరిషత్ పరిధిలో ఉన్న 19 సీహెచ్‌సీ ఆసుపత్రుల్లో 16-ఏ, ఒకటి-బీ, రెండూ- సీ గ్రేడింగ్‌లు సాధించాయని శుక్రవారం జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయకర్త డాక్టర్ రమేష్‌నాథ్ తెలియజేశారు. ర్యాంకుల వారిగా.. అనంతపురం, రాయదుర్గం, గుత్తి, కదిరి, పెనుగొండ, హిందూపురం, ధర్మవరం, తాడిపత్రి, గుంతకల్లు, ఉరవకొండ, మడకశిర, చేన్నేకొత్తపల్లి, శింగనమల, నల్లమాడ, తనకల్లు, కళ్యాణదుర్గం సీహెచ్‌సీ ఆసుపత్రులు ఏ గ్రేడ్‌లో నిలిచాయి. పామిడి సీహెచ్‌సీకి బీ గ్రేడ్, కొనకొండ్ల, కణేకల్లు సీహెచ్‌సీ ఆసుపత్రులకు-సీ గ్రేడింగ్‌లు వచ్చాయని తెలిపారు. కొనకొండ్ల సీహెచ్‌సీలో జనాభా తక్కువగా ఉండటం, కణేకల్లు సీహెచ్‌సీ ఆసుపత్రి నిర్మాణ దశలో ఉండటంతో ఈ రెండింటికి సీ గ్రేడింగ్ వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందన్నారు. గతం కంటే ఈ సారి వైద్యసేవలు పెరగడంతో గ్రేడింగ్‌లు పెరిగి జిల్లాకు మరింత స్థాయిని పెంచిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో వైద్యసేవలపై అధికారులు దృష్టిసారిస్తే మొదటి స్థానం దక్కే అవకాశం ఉందని ఆశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యత అంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !

WORLD elephant DAY August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL



ఆస్పత్రిలో విద్యుత్ స్తంభం తొలగించి అక్కడే వదిలేసిన విద్యుత్ తీగలు

నిండా నిర్లక్ష్యం...!

స్తంభం తొలగించారు..

విద్యుత్ తీగలు వదిలేశారు

రోగులకు తప్పని కష్టాలు

అనంతపురం వైద్యం

స్థానిక ప్రభుత్వాస్పత్రిలో నాలుగు రోజుల కిందట విద్యుత్ స్తంభం అడ్డుగా ఉందని తొలగించారు. అయితే తొలగించిన విద్యుత్ స్తంభం తీగలను అక్కడి నుంచి తరలించకుండా అలాగే వదిలేశారు. దీంతో ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు ఈ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాపోతున్నారు. ఆస్పత్రి అధికారులు ప్రతిరోజూ వాటిని చూస్తూనే ఉన్నారు తప్ప... తొలగించే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యంపై రోగుల బంధువులు మండిపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులంటూ నిలదీస్తున్నారు. ఇటీవల ఆస్పత్రిలో విద్యుత్ అంతరాయంపై కలెక్టర్ హెచ్చరించినా తీగలను తొలగించడంలో మాత్రం అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.



తీగల పక్క నుంచి వెళుతున్న రోగులు

తుంగభద్ర జలాశయ సమాచారం

11-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1615.91	1616.03
సామర్థ్యం (టీఎంసీలు)	47. 861	48. 143
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	48, 143	22, 052
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	0	7, 368



నెట్టికంటుడికి 250 కిలోల కంచు వాహనం

రూ.4 లక్షల వ్యయంతో గుంతకల్లువాసి విరాళం

గుంతకల్లు రూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి గుంతకల్లుకు చెందిన అశ్వర్థనారాయణ, నిర్మల దంపతులు 250 కిలోల కంచు ఆంజనేయస్వామి వాహనాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగాభిషేకం, పంచామృతాభిషేకాలు చేశారు. స్వామి వారి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా విశేషపుష్పాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు ఆలయానికి విరాళంగా అందజేసిన స్వామి విగ్రహానికి సం ప్రోక్షణ చేశారు. ఈ సందర్భంగా దాత అశ్వర్థనారాయణ మాట్లాడుతూ రూ.4లక్షలతో కంచు ఆంజనేయ స్వామి రూపంలో వాహనాన్ని తయారీ చేయించి మొక్కు తీర్చుకున్నామన్నారు. అనంతరం అర్చకులు దాతలకు ఆలయంలో శాలువా కప్పి సన్మానించారు. స్వామి వారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశ్వీరచనం పలికారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ముత్యాలరావు, ఏఈఓ మధు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వేదపండితులు రామక్రిష్ణ అవధాని, అనంత పద్మనాభశర్మ, అర్చకులు రాఘవచార్యులు, చక్రవర్తి పాల్గొన్నారు.



కంచు ఆంజనేయస్వామి వాహనాన్ని ఆలయ అధికారులకు అందజేస్తున్న దాతలు

సార్వత్రిక విద్య ఓ వరం

సెంటర్లు పద్ధతిగా నడిపితేనే ఫలితం

అడ్మిషన్లలో అనంత అగ్రస్థానంలో నిలవాలి

అక్రమాలకు పాల్పడితే సెంటర్ల రద్దు

కో-ఆర్డినేటర్లకు డీఈఓ హెచ్చరిక



మాట్లాడుతున్న డీఈఓ

అనంతపురం అర్బన్ : వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసిన వారి కోసం ప్రవేశపెట్టిన సార్వత్రిక విద్యాపీఠం ఓ వరమని డీఈఓ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో శుక్రవారం ఓపెన్ అడ్మిషన్లు, సార్వత్రిక విద్యపై కో-ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో సార్వత్రిక విద్యను తీసుకొచ్చిందన్నారు. పాస్ గ్యారంటీ పేరుతో అధిక ఫీజులు దండుకుంటూ పరీక్షల సమయంలో అక్రమాలకు పాల్పడటం మంచిది కాదన్నారు. ప్రతి రెండో శనివారం, ప్రతి ఆదివారాలలో ఓపెన్ సెంటర్లలో తరగతులు నిర్వహించాలన్నారు. కనీసం అభ్యర్థులకు చదువు, పరీక్షలపై పరిజ్ఞానం పెంచాలన్నారు. అలాకాకుండా పరీక్షలొస్తే కాపీల కోసం అభ్యర్థులు ఆరాటపడుతు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్వయంగా తానే పరీక్ష కేంద్రాలు పరిశీలించినప్పుడు అనేక మంది అభ్యర్థులు కాపీలతో అడ్డంగా దొరికిపోతున్నారన్నారు. చర్యలు తీసుకుందామంటే కాళ్లపై పడి ప్రాధేయపడుతున్నారు... అది చూసి తనకు ఎంతో బాధ, ఆవేదన కలిగిస్తున్నదన్నారు. దానికి కారణం సెంటర్ల కో-ఆర్డినేటర్లే తరగతులు నిర్వహించ రు... పరీక్షలపై అవగాహన కల్పించరు... పైగా డబ్బులు గుంజి పాస్ గ్యారెంటీ అని చెప్పడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడుతోందన్నారు. పదే పదే చెబుతున్నా.... వచ్చే పరీక్షల సమయంలో కాపీలు కొడుతూ పిల్లలు పట్టుబడితే ఆ సెంటర్లను ఖచ్చితంగా రద్దు చేస్తామని డీఈఓ హెచ్చరించారు. వచ్చే నెల సెప్టెంబర్‌లో సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని, కాపీలు ప్రోత్సహించినా.... దొరికినా శిక్ష తప్పదన్నారు. ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మధ్యలో బడి, చదువు మానేసినోళ్లకు సార్వత్రిక విద్య చాలా ఉపయోగ మన్నారు. ఇందుకు ఎస్ఎస్ఏ శాఖ అన్ని విధాలుగా సహాయ సహకారా లందిస్తుందని హామీ ఇచ్చారు. ఏసీ గోవిందు నాయక్ మాట్లాడుతూ ఓపెన్ పరీక్షలంటేనే అధికారులకు భయం ఏర్పడే పరిస్థితులు కలిగించారన్నారు. సమాజంలోనూ ఓ రకమైన భావన కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని తొలగించుకోవడానికి ప్రతి కో-ఆర్డినేటర్ సహకరించాలని సూచించారు. సమావేశంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ గంధం శ్రీనివాసులు, గాండ్లపర్తి ప్రధానోపాధ్యాయుడు, హెచ్ఎంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జయరామిరెడ్డి, పాల్గొన్నారు.

ముంబై-వెలంకని మధ్య ప్రత్యేక రైలు

గుంతకల్లు: తమిళనాడులోని వెలంకని ఆరోగ్యమాత చర్చిలో జరగనున్న వేడుకలను పురస్కరించుకుని ముంబై-వెలంకని-ముంబై మధ్య ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం వెల్లడించారు. ముంబై-వెలంకనికి ప్రత్యేక రైలు (నెం. 01031) ఈ నెల 26వ తేదీ శనివారం ఉదయం 11-05కు ముంబైలో బయలుదేరుతుందన్నారు. గుంతకల్లు, గుత్తి మీదుగా వెలంకనికి మరుసటి రోజైన ఆదివారం రాత్రి 11-10 గంటలకు చేరుతుందని తెలియజేశారు. తిరుగు ప్రయాణపు రైలు వెలంకనిలో 28వ తేదీ సోమవారం ఉదయం ఎనిమిదిన్నరకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం నాలుగున్నరకు ముంబైకు చేరుతుందన్నారు. ఈ రైలు దాదర్, కల్యాన్, లోనావాలా, పూణే, షొలాపూర్, గుల్బర్గ, యాద్గిర్, రాయచూరు, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ముద్దనూరు, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట, తిరుత్తణి, అరక్కోణం, కాంచీపురం, చెంగల్పట్టు, చిదంబరం, తిరువరూర్, నాగపట్టణం స్టేషన్ల మీదగా వెల్లంకనికి చేరుతుందని రూటును తెలియజేశారు.

మళ్లీ విధుల్లోకి ఆ ఇద్దరు డీఈలు

అనంతపురం అర్బన్ : విధి నిర్వహణలో అలసత్వం వహించారని సరెండర్ అయిన ఇద్దరు డీఈలు మళ్లీ ఎస్ఎస్ఏ శాఖలో రీ జాయిన్ అయ్యారు. నెల రోజుల క్రితం ఎస్పీడీ గుర్రం శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీడీ మస్తానయ్యల బృందం జిల్లా ఎస్ఎస్ఏ శాఖను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో పీఓతో పాటు ముగ్గురు సెక్టోరల్స్, ఇద్దరు అసిస్టెంట్ సెక్టోరల్స్, ఇద్దరు డీఈలను సరెండర్ చేశారు. మరో ఇద్దరు ఆపరేటర్లను ఉద్యోగాల నుంచి తొలగించారు. అయితే తాజాగా డీఈలు రంగస్వామి, మురళీధర్‌ల సరెండర్ ఉత్తర్వులను రద్దు చేశారు. మళ్లీ ఎస్ఎస్ఏ శాఖకు నియమిస్తూ సవరణ ఉత్తర్వులిచ్చారు. దీంతో శుక్రవారం ఆ ఇద్దరు డీఈలు పీఓ సుబ్రహ్మణ్యంను కలిసి రీ జాయిన్ అయ్యారు.

డైట్‌లో 13 అధ్యాపకుల పోస్టులు ఖాళీ

స్కూల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తుల స్వీకరణ

అనంతపురం అర్బన్ : బుక్కపట్నం డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులకు డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను నియమించుకోవాలని నిర్ణయించారు. డైట్‌లో బోధన చేయడానికి ఆసక్తి ఉన్న స్కూల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ జనార్దన్‌రెడ్డి, డీఈఓ లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. అయితే ఎంఈడీ ఉన్న అసిస్టెంట్లు మాత్రమే ఇందుకు అర్హులన్నారు. డైట్ కళాశాలలో 13 అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న స్కూల్ అసిస్టెంట్లు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 9949993712ను సంప్రదించాలని కోరారు.

అటల్ టెంకరింగ్ ల్యాబ్‌లకు దరఖాస్తులు : డీఈఓ

అనంతపురం అర్బన్ : పాఠశాలల్లో పిల్లలకు అన్ని వసతులతో కూడిన ల్యాబ్‌లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని డీఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. అటల్ టెంకరింగ్ ల్యాబ్ కింద జిల్లాలో 170 పాఠశాలలకు అవకాశం కల్పించినట్లు రాష్ట్ర డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు పంపారన్నారు. గుర్తించిన ఉన్నత పాఠశాలల వివరాలు జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. ఆయా పాఠశాలల పూర్తి సమాచారాన్ని ఈ నెల 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. వెబ్‌సైట్ http://niti.gov.in/content/atai.tinkering-laboratories లో చూసుకోవాలన్నారు. 18లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆన్‌లైన్ దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ఇన్‌పుట్ సబ్సిడీ జాబితాలో తప్పులు సరిచేయండి

జేడీఏ శ్రీరామమూర్తి

అనంతపురం కలెక్టరేట్ : గత ఏడాదికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ జాబితాలో దొర్లిన తప్పులు సరిచేసి అప్‌లోడ్ చేయాలని జేడీఏ శ్రీరామమూర్తి ఆదేశించారు. శుక్రవారం జేడీఏ కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ డివిజన్ వారిగా ఇన్‌పుట్ సబ్సిడీ జాబితాలో మిస్ మ్యాచ్చెస్‌పై ఆరా తీశారు. బ్యాంక్ అకౌంట్, ఐఎఫ్ఎస్‌సీ తప్పిదాలను వెంటనే సరిచేసి ఆప్‌లోడ్ చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు వెంటనే జాబితాలో తప్పులు సరిచేసి ఖజానా శాఖకు జాబితా సమర్పించాలన్నారు. ఇదివరకు ఆధార్, బ్యాంక్ ఖాతా, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వివరాలు ఇవ్వని రైతులు వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖజానా శాఖ డీడీ శర్మ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సమర్పించే ఇన్‌పుట్‌సబ్సిడీ జాబితాలపై వెంటనే పనులు చేయాలని ఆదేశించామన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

బడిబస్సు ప్రారంభం

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని కురుబ వాండ్లపల్లి, హరిపురం గ్రామాలకు బడిబస్సు ప్రారంభిం చినట్లు పెనుకొండ ఆర్టీసీ డిపో ఇన్‌చార్జ్ పెద్దన్న శుక్ర వారం తెలిపారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా బడి బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


బస్సును ప్రారంభిస్తున్న డిపో ఇన్‌చార్జ్ పెద్దన్న

చంద్రన్న బీమా పంపిణీ


బీమా మొత్తాన్ని అందిస్తున్న ఐకేపీ సిబ్బంది

గోరంట్ల రూరల్ : మండలంలోని పాలసముద్రం, హరిజనవాడకు చెందిన గంగమ్మకు చంద్రన్నబీమా ద్వారా రూ.5వేలు నగదును శుక్రవారం అందజేశారు. పాలస ముద్రానికి చెందిన అంజినప్ప (50)అనారోగ్యంతో ఈనెల 3న మృతిచెందాడు. చంద్రన్నబీమా ద్వారా తక్షణ సాయంగా ప్రభుత్వం విడుదల చేసిన మొత్తాన్ని వెలుగు సీసీలు రాజశేఖర్, శంకర్, బీమా మిత్ర పవిత్ర టీడీపీ నాయకులు మనోహర్, శ్రీరాములు స్టూడియోమూర్తి, నూరుల్లా పాల్గొన్నారు.

ఎంఈఓ విచారణ

గోరంట్ల రూరల్ : విధులకు హాజరుకాకుండా పాఠశాలకు డుమ్మా కొట్టిన టీచర్లపై ఎంఈఓ కలీముల్లా శుక్రవారం విచారణ నిర్వహించారు. దాసిరెడ్డిపల్లితాండా ఎగువ గంగంపల్లి, వానవోలు పాఠశాలలను ఎంపీ డీఓ ఆజాద్ ఆదేశాల మేరకు ఎంఈఓ కలీములా పరిశీలన జరిపారు. దాసిరెడ్డిపల్లి తాండాలో టీచర్ హసీనా ద్విచక్రవాహనం పంచర్ కావడం, వర్షం కారణంగా ఆలస్యంగా విధులకు హాజరైనట్లు వివరణ ఇచ్చారన్నారు. ఎగువగంగం పల్లిలో ఒకరు అనారోగ్యంతో మరొకరు కోర్టుపనిమీద సెలవు పెట్టారన్నారు. ఉపాధ్యాయుల నుంచి సంజా యిషీ ఉత్తరాలు వారి సెలవు చీటీలను సేక రించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు.

సెలవుపై ఆర్డీఓ రామ్మూర్తి

పెనుకొండ టౌన్ : పెనుకొండ ఆర్డీఓ రామ్మూర్తి మూడురోజులపాటు సెలవుపై వెళ్లారు. గురువారం అనంతపురం డిప్యూటీ కలెక్టర్ డీడబ్ల్యుఎంఎ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తున్న రంగన్న బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు పలు సమస్యలపై ప్రజలు వినతులు అందించారు.

మెలకువలు పాటించాలి

అనంతపురం సెంట్రల్ : అగ్నిప్రమాదాల నివారణలో మెళుకువలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పెషల్ ఫైర్ అధికారి లింగమయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక రామ్‌నగర్ జ్ఞాన సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రిమాపక సిబ్బంది అగ్నిమాపక పరికరాలతో విన్యాసాలు చేపట్టి అవగాహన కల్పించారు.

తల్లిదండ్రుల కలలు సాకారం కావాలి

ఎక్కడ పుట్టామన్నది కాదు ఎక్కడ చేరామన్నదే ముఖ్యం
- మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ

పెనుకొండ టౌన్ : తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ఎక్కడ చదివారో అదే కళాశాలలకు మీరు ముఖ్య అతిథిగా వచ్చేస్థాయికి ఎదగాలని మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పెనుకొండలో రాయల యూత్ వాలంటరీ ఆర్గనైజర్, ప్రగ తి గ్లోబుల్‌జెన్ డైట్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్‌కేయూ వైస్‌ఛా న్సిలర్ రాజ గోపాల్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి గ్లోబుల్‌జెన్ శ్రీని వాసులు అధ్యక్షత వహించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తామర, కలు వ పువ్వులు బురదలో పెరుగుతాయి. వాటిని దే వతల సన్నిధిలో ఉంచుతారు. దీనిని బట్టి ఎక్కడు పుట్టామన్నది కాదు ఎక్కడ చేరా మన్నది ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. మనలో ఉన్న శక్తిని బయటకు తీసి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించేందుకు, యువతను చైతన్యపరిచేందుకే ఈ కార్యక్ర మాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టూ ఉన్న కలుపు మొక్కలలాంటివైన సెల్‌ఫోన్, టీవీ, చెడు స్నేహాలు, తదితర వాటిని అరికట్టాలన్నారు. చదువుతోపాటు సం స్కారం, వి నయం ఉండాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివా రణలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న సీఐ వెంకటేశులు, ఎస్‌ఐ జనార్దన్‌ను అదనపు డీజీపీ లక్ష్మీనా రాయణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వాతి సన్‌సోర్స్ పివిటి లిమిటెడ్ ఎండీ పీసీ ప్రేమ్‌రాజ్, యూత్ ఆర్గనైజర్ అధ్యక్షులు గుంటిపల్లి రమేష్, బీరే ఈశ్వర్, నాగరాజు, పద్మరాజు, వెంకటరాముడు, మహేష్ పాల్గొన్నారు.


విద్యార్థులకు లక్ష్యంపై వివరిస్తున్న అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ

బాబయ్య దర్గా సందర్శన

పెనుకొండ టౌన్ : స్థానికంగా ప్రఖ్యాతి గాంచిన పెనుకొండ బాబయ్య స్వామి దర్గాను మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ పెనుకొండకు ఎంతో ఘనకీర్తి ఉందని కొనియాడారు. ఆయన వెంట ఎస్‌కేయూ వైస్ చాన్సలర్ రాజగోపాల్, కరస్పాండెంట్ శ్రీనివాసులు ఉన్నారు.

నేడు ‘ మన్నేమాతరం’ పుస్తకావిష్కరణ



నర్సిరెడ్డి రచించిన పుస్తకాలు

పెనుకొండ : పెనుకొండ హంద్రీనీవా కార్యాలయం ఉద్యోగి యువకవి యామలపల్లి నర్సిరెడ్డి కార్మిక కర్షక మానవ సంబంధ బాంధవ్యాలపై ర చించిన వచన కవిత్వం మన్నేమాతరం రాయలసీమ వేరుశనగ కాయరైతు వ్యథల దృశ్యకావ్యం వారు వారు పోటు గ్రంధావిష్కరణ నిర్వహిస్తున్నట్లు కవి నర్సిరెడ్డి తెలిపారు. స్థానిక కళాశాల ఫెర్రర్ ఆడిటోరియంలో శనివారం ఉదయం 10గంటలకు నిర్వహించే కార్యక్రమానికి జాబిలి జయచంద్ర అధ్యక్షత వహించగా గ్రంధావిష్కరణ కర్తలుగా ఆంధ్రసారస్వత సమితి అధ్యక్షులు తెలుగురక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరిక్రిష్ణ, కేంద్రసాహితీ అకాడమి అవార్డు గ్రహిత రాజపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, గ్రంధ సమీక్షకులుగా ప్రకాశం జిల్లాకు చెందిన కవి, విమర్శకులు కొండ్రెడ్డి వెంకటేశ్‌రెడ్డి, అనంతపురం కవి తూ ముచర్ల రాజారాం, గౌరవ అధ్యక్షుడిగా కళారత్న, అష్టావధాని డా.ఆశావాది ప్రకాశరావు, డా.రాధేయ, కరణం రాజేశ్వర్‌రావు, సడ్లపల్లి చిదంబర్‌రెడ్డి, ఉద్దండం చంద్రశేఖర్, ప్రముఖ చిత్రకళా కారుడు, న్యాయవాది విజయభాస్కర్‌రెడ్డి, హాజరవుతారన్నారు. సాహితీ కళాభిమానులందరూ విజయవంతం చేయాలని కోరారు.

చెరువుకు నీరు రాకపోతే బతికేదెలా .?

పెద్దకట్ట కాలువపై రైల్వేలైన్ పనుల వల్లె అవరోధం
- అడదాకులపల్లి రైతుల ఆవేదన


చెరువుకు చేరకుండా వృథా అవుతున్న నీరు

పెనుకొండ రూరల్ : కరువు పరిస్థితుల్లో సకాలంలో కురిసిన వర్షాలకు చెరువుకు నీరురాకపోతే ఎలా బతకాలని మండంలోని అడదా కులపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అడదాకులపల్లి చెరువుకు గురువారం రాత్రి కురిసిన వర్షానికి ప్రధాన కాలువల నుంచి చెరువుకు నీరు చేరలేదని గ్రామస్థులు వాపోయారు.ఈ సందర్భంగా ప్రధాన కాలువైన పెద్దకట్టకాలువ నుంచి అడదాకులపల్లి చెరువుకు నీరు వస్తాయి. అయితే రైల్వే డబుల్‌లైన్ పనుల్లో భాగంగా చెరువుకు నీరు వచ్చే పెద్దకట్ట కాలువకు రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో వర్షం కురిసినా నీరు చెరువుకు చేరకుండా బ్రిడ్జి కిందకు చేరాయని గ్రామస్థులు వాపోయారు. బ్రిడ్జి నిర్మాణం జరిగేటప్పుడే అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని గ్రామస్థులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జిని వెడల్పుచేయాలని ఆయకట్టు రైతులు మారుతి, రామరెడ్డి, కిష్టప్ప, చిన్నబాబయ్య, పలువురు రైతులు తదితరులు కోరారు.

వ్యక్తిపై కొడవళ్లతో దాడి

- పరిస్థితి విషమం... ఆస్పత్రికి తరలింపు
- దుండగులను వెంబడించిన గ్రామస్థులు - పోలీసుల అదుపులో ఒకరు

గోరంట్ల రూరల్ : మండలంలోని కమ్మలవాండ్లపల్లిలో యువకుడు వడ్డే సుధాకర్‌పై శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు కొడవళ్లతో దాడి చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలివి. సుధాకర్ రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నాడు. రాత్రి ఇంట్లో టీవీ చూస్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. కొడవళ్లతో సుధాకర్‌పై దాడి చేసి విచక్షణారహితంగా నరికారు. తీవ్రంగా గాయపడిన సుధాకర్‌ను గోరంట్ల ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు. కాగా ఘటనకు గుమ్మయ్యగారిపల్లికి చెం దిన కొందరిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరి గిన సమయంలో సుధాకర్ కేకలు వేయడంతో దాడి చేసిన దుండగులు పరుగులు తీశారు. గ్రామస్థులు వెంబడించి ఒక వ్యక్తిని పట్టుకుని చెట్టుకు కట్టేశారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సి బ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఓ మహిళతో సుధాకర్‌కు ఉన్న వివాహేతర సంబంధమే దాడికి కారణమని సమాచారం. ఎస్‌ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


బాధితుడికి చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బంది

డివిజన్‌లో జోరుగా వర్షాలు

పెనుకొండ : పెనుకొండ డివిజన్‌లోని వివిధ మండలాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. చెరువుల్లో కుంటలు, వాగుల్లో నీరు ప్రవహి స్తున్నాయి. వర్షం లేక ఎండిపోతున్న వేరుశనగ రైతుల్లో ఆనం దం వెల్లువెరిసింది. గురువారం రాత్రి పెనుకొండలో 39.2, సోమందేపల్లి 40.8, రొద్దం 16.2, మడకశిర 35.2, అమరాపురం 11.2, గుడిబండ 15.0, రొళ్ల 40.2, అగళి 30.2, హిందూపురం 52.2, పరిగి 65.4, లేపాక్షి 53.2, చిలమత్తూరు 7.4, గోరంట్ల 4.2మి.మి. వర్షపాతం నమోదైంది.

పాఠశాలల్లో నిఘా పెంచండి

పెనుకొండ టౌన్: ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులపై నిఘా ఉంచాలని సీఐ వెంకటేశులు తెలిపారు. శుక్రవారం పాఠశాలలోని సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం కరస్పాండెంట్‌లతో మాట్లాడుతూ సీసీ కెమెరాలను ప్రతి క్లాస్‌రూమ్, కళాశాల బయట కనిపించే విధంగా అమర్చాలన్నారు. త్వరలో ప్రతి ఒక్కరూ విధిగా నియమించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గృహ నిర్మాణాలకు సిమెంటు అందించండి

పెనుకొండ టౌన్ : పట్టణంలోనిర్మిస్తున్న ఎన్టీఆర్ గృహాలకు సిమెంటు కొరత లేకుండా అందించాలని ఇన్‌చార్జ్ ఆర్డీఓ రంగన్నకు శుక్రవారం సీఐటీయు నాయకులు వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక అర్బన్ కాలనీలో 114మందికి గృహనిర్మాణాలు మంజూరయ్యాయి. హౌసింగ్ అధికారులు సిమెంటు ఇవ్వకపోవడంతో పలుదశల్లో ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయా యన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు రమే ష్, లక్ష్మీనారాయణ, తిప్పన్న, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు రమేష్‌లు పాల్గొన్నారు.

వాతావరణ బీమాపై ఆందోళన చేపడతాం

రొద్దం : వాతావరణ బీమా మంజూరులో ఇన్సురెన్స్ కంపెనీ ఇటు ప్రభు త్వం రైతులకు మోసం చేసిందని దీనిపై ఆందోళన చేస్తున్నట్లు వైసీపీ నా యకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలో 2500కుపైగా రైతు రుణాలుంటే కేవలం రూ.70లక్షలు మంజూరైందని హెక్టార్లుకు రూ.4,420 రావాల్సి ఉండగా మొత్తం తగ్గించేశారని వారు తెలిపారు. ఈ విషయంలో మొత్తం వివరాలు సేకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కన్వీనర్ సి. నారాయణ రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పశువులను విక్రయిస్తే చర్యలు తప్పవు


రైతులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

గోరంట్ల రూరల్ : స్థానిక పశువుల సంతలో పశు వధకు సంబంధించిన కార్యకలాపాల గురించి ఎస్ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో శుక్రవారం పర్యవేక్షించారు. పశువులను వధించడం చట్టరీత్యానేరమని కసాయిలకు విక్రయించినా, కసాయి కేంద్రా లకు తరలించినా చర్యలు తప్పవన్నారు. పాడి పశువులు, లేగదూడలను రైతులకు విక్రయించాలని మధ్య దళారిల ప్రమే యంతో అక్రమ చర్యలకు పాల్పడితే ఇరువురు శిక్షార్హులని హెచ్చరించారు.

ఆధ్మాత్మిక పుస్తక పఠనంతోనే విజ్ఞానం

అనంతపురం టౌన్ : ఆధ్యాత్మిక పుస్తకపఠనంతోనే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని ఆధ్మాత్మికవేత్త వావిలాల రామకృష్ణ పేర్కొన్నారు. మాస్టారు, ఆధ్యాత్మిక గురువు ఎక్కిరాల భరద్వాజ్ 91వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నాల్గవరోడ్డులోని నేతాజీ సుబాష్‌చంద్రబోస్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నేడు విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ సమావేశం

అనంతపురం సప్తగిరిసర్కిల్: విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు శనివారం జిల్లా జేఏసీ సమావేశం నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర తెలిపారు. సమావేశం జిల్లా కేంద్రంలోని పవర్ ఆఫీసులో జరుగుతుందన్నారు. కార్మికుల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్ల సాధనకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.

సేవలు సక్రమంగా లేకపోతే కోత

- సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- సూపరింటెండెంట్ జగన్నాథ్
-ఏజెన్సీల ఇన్‌చార్జులతో ప్రత్యేక సమావేశం

అనంతపురం వైద్యం : ప్రభుత్వాస్పత్రిలో శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్‌కంట్రోల్ తదితర సేవల కోసం ప్రభుత్వం లక్షల రూపాయలను ఖర్చు చేస్తోంది.. అలాంటప్పుడు మీరందరూ బాధ్యతగా పనిచేస్తు ఆయా సేవలను అమలు చేయడంలో నాణ్యత లేకపోతే ఆయా సంస్థలకు అందించే పర్సంటేజీల్లో కోతలు విధిస్తామని ఆస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్ స్పష్టంచేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయా ఏజెన్సీలకు చెందిన ఇన్‌చార్జులతో ఆయన తన చాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా ఏజెన్సీలకు సంబంధించిన అగ్రిమెంట్ ప్రకారం ఆసుపత్రిలో పేర్కొన్న అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ప్రకారం పనులు చేపట్టకపోతే తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని హెచ్చరించారు. దీంతో పాటు శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి సంబంధించిన పెండింగ్ వేతనాలు, యూనిఫాం, నియమక పత్రాలు తదితర సమస్యలను పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా సిబ్బంది కూడా తమ విధుల్లో సక్రమంగా పని చేస్తు ఆస్పత్రిలో పరిశుభ్రత, అసాంఘటిక ఘటనలు జరగకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ లలిత, డిప్యూటీ ఆర్ఎం విజయమ్మ, జమాల్‌బాషా, శ్రీనివాస్‌శౌరి, మేనేజర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆసక్తి మేరకు ప్రోత్సహించాలి

- మేయర్ స్వరూప, కమిషనర్ మూర్తి

అనంతపురం కార్పొరేషన్: పాఠశాలల్లో విద్యార్థుల ఆసక్తి మేరకు వారిని ప్రోత్సహించాలని మేయర్ స్వరూప, కమిషనర్ మూర్తి పేర్కొన్నారు. కొత్త మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలకు వచ్చిన ఇంగ్లీష్ మీడియం పాఠ్య పుస్తకాలను శుక్రవారం ప్రధానోపాధ్యాయులకు మేయర్, కమిషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి జ్యోతిలక్ష్మి, నగర పాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ స్థాపన వేడుకలు

అనంతపురం టౌన్ : అశోక్‌నగర్‌లో నూతనంగా నిర్మితమవుతున్న అనంత రమాసహిత సత్యనారాయణస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ స్థాపన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయంనుంచి ఆలయ ఆవరణలో యజ్ఞ హోమాదులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి ఫణిరాజు, ఉపాధ్యక్షుడు తిరువీధుల జగదీష్, సహాయ కార్యదర్శి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లో ఎస్కేయూ నాన్ టీచింగ్ స్టాఫ్ ఎన్నికలు

ఎస్కేయూ: ఎస్కేయూ నాన్ టీచింగ్ స్టాఫ్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. గతంలో ఉన్న బాడీని శుక్రవారం రద్దు చేశారు. దీంతో సెక్రటరీ మాత్రమే వచ్చే ఎన్నికల వరకూ కొనసాగనున్నారు. నూతన ఎన్నికలు సెప్టెంబర్ నిర్వహిస్తున్నట్లు సెక్రటరీ చెన్నప్ప పేర్కొన్నారు.

కారుణ్య నియామకాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లాలో కారుణ్య నియామకాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆర్ఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్లో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 16 మంది కారుణ్య నియామకాలకు ఎంపికైన అభ్యర్థులకు పీఓ చంద్రాయుడు, ఇతర అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.. వైద్య పరీక్షలు నిర్వహించారు. అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.... ఈ నెల 16 నుంచి అభ్యర్థులకు కర్నూలు జోన్ శిక్షణ కళాశాలలో శిక్షణ ఉంటుందన్నారు. ఆరు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో ఉపకార వేతనం కింద ఒక్కొక్క అభ్యర్థికి రూ. 10,080 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భోజనం, వసతికి రూ. 3500 పోగా మిగిలినది చెల్లిస్తారన్నారు. శిక్షణ అనంతరం జిల్లాలోని డిపోలలో శ్రామికులుగా నియమింపబడుతారన్నారు.

నేడు నగరంలో విద్యుత్ అంతరాయం

అనంతపురం సప్తగిరిసర్కిల్: విద్యుత్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ టౌన్-1,2 ఏడీఈలు శ్రీనివాసులు, అనంతయ్య తెలిపారు. టౌన్-1 పరిధిలోని చిన్మయనగర్, ఎల్ఐసీ కాలనీ, సుశీలరెడ్డికాలనీ, విద్యానగర్, కళాకారుల కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, లెనిన్ నగర్, టీవీ టవర్, రామకృష్ణ కాలనీ, శారదా నగర్, విజయనగర్ కాలనీ, శ్రీనివాసనగర్, రహమత్ నగర్, కోర్టురోడ్డు, టవర్‌క్లాక్, కమలానగర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే టౌన్-2 పరిధిలోని 1,2,3,4,5,6 రోడ్లు, కళ్యాణదుర్గం రోడ్డు, ఎస్టేట్, బళ్లారి రోడ్డు, తపోవనం, నందమూరినగర్, రాచానపల్లి, రామ్‌నగర్, మారుతీనగర్, శ్రీనగర్‌కాలనీ, ఆంధ్రాబ్యాంకు కాలనీ, కొవ్వూరు నగర్, హెచ్ఎల్సీ కాలనీ, ఆర్కే నగర్, గంగానగర్, వేణుగోపాల్ నగర్, మార్కెట్ యార్డు, ఆర్టీసీ బస్టాండు ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వర్క్‌షాపును జయప్రదం చేయండి

-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం సెంట్రల్: రాయలసీమ స్థాయి వర్క్‌షాపును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక సంఘాల ఉల్లంఘన, చట్టాలపై కార్మిక నేతలకు అవగాహన కల్పించడానికి ఈ నెల 13, 14, 15 తేదీల్లో జిల్లా కేంద్రంలో రాయలసీమ స్థాయి వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, రాజేష్‌గౌడ్, రామకృష్ణ, నరసింహులు, ఖాన్, క్రిష్ణుడు, రమేష్, వేణు, నారాయణ, రాజు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిని సర్వే చేయాలి: డీపీఓ

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లాలోని ప్రతి ఇంటిని సర్వే చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం నారాయణపురం పంచాయతీ పరిధిలోని పాపంపేటలో జరుగుతున్న ఇంటింటా సర్వే పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీ కార్యదర్శులు జిల్లాలోని ప్రతి ఇంటిని కొలతలు తీసి ప్రిస్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లోకి ఎక్కించాలన్నారు. ఇంటి యజమానికి ఎవరు, ఇళ్లు ఎన్ని అడుగుల్లో ఉంది... తదితర వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. దీని వలన ఎక్కడినుంచైనా ఇంటి వివరాలు, యజమాని ఎవరు తదితర వివరాలను క్షణాల్లో తెలుసుకోవచ్చన్నారు. అదే విధంగా పన్ను వసూళ్లకు సులభతరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వర్తక, వాణిజ్య సెల్ కో- కన్వీనర్‌గా సుబ్రహ్మణ్యం

అనంతపురం కలెక్టరేట్ : భారతీయ జనతా పార్టీ వర్తక వాణిజ్య సెల్ కో- కన్వీనర్‌గా సుబ్రహ్మణ్యంను నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి శుక్రవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.... ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారంతోపాటు పార్టీ సంస్థాగతంగా బలోపేతం కోసం శక్తి వంచనలేకుండా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో సంకష్ట పూజలు



పూజలందుకుంటున్న గణనాథుడు

అనంతపురం టౌన్ : సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం నగరంలోని పలు ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. వేణుగోపాల్‌నగర్‌లోని సద్గురు షిర్డిసాయి మందిరం ఆవరణలో గల గణనాథునికి వివిధరకాల పుష్పాలంకరణలు చేసి పూజలు గావించారు. అనంతరం భక్తాదులు సామూహికంగా సంకష్టహర వ్రతాలను ఆచరించారు. మల్లేశ్వరరోడ్డులోని లక్ష్మీగణపతి మందిరంలోనూ సంకష్టపూజలను ఘనంగా నిర్వహించారు. హనుమద్ సమేత గణనాథునికి ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆలయ కమిటీ మణికంఠబాబు, సుబ్బారావు నేతృత్వంలో సంకష్టహర వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ వద్దనున్న సిద్ధిగణపతి మందిరంతోపాటు మూడవరోడ్డులోని షిర్డిసాయి ఆలయంలో సంకష్ట పూజలను విశేషంగా నిర్వహించారు. గణనాథునికి పుష్పాలంకరణలు చేసి, కుడుముల మాలలు నివేదించారు. తదనంతరం విశేషంగా హాజరైన భక్తులు సంకష్టహర వ్రతాన్ని ఆచరించారు.

పార్కుల అభివృద్ధికి కృషి: కమిషనర్

అనంతపురం కార్పొరేషన్: నగరంలోని పార్కులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని కమిషనర్ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని పలు డివిజన్లలో శానిటేషన్, అభివృద్ధి పనులను పరిశీలించారు. శానిటేషన్ విజిట్‌లో భాగంగా వేణుగోపాల్ నగర్, తారక రామ్ కాలనీ, సోమనాథ్‌నగర్‌తోపాటు, 2, 3, 4, 5 వ రోడ్లు, 41 నుంచి 50 డివిజన్లలో పర్యటించి కాలువలు, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు లక్ష్మీరెడ్డి, సరళ మరికొందరు స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన అమృత్ స్కీం జోనల్ మేనేజర్ దశరథరెడ్డి, అర్బన్ గ్రీనరీ మేనేజర్ నాగరాజు ఇతర అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈ సురేంద్రనాథ్, ఏఈలు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తులపై వివక్షత చూపకండి

- డాక్టర్ బినాజ్‌జాకబ్

అనంతపురం వైద్యం: సమాజంలో కుష్ఠు వ్యాధి బారిన పడిన బాధితులపై ఏలాంటి వివక్షత చూపకూడదని ఎమ్మాస్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ బినాజ్‌జాకబ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ విభాగం అదనపు వైద్యశాఖాధికారి అనిల్‌కుమార్‌తో కలిసి స్థానిక వైద్యకళాశాల ఆవరణలో ఉన్న కుష్ఠువ్యాధి విభాగం వార్డును పరిశీలించారు. ముందుగా వార్డులో చికిత్స పొందుతున్న కుష్ఠు వ్యాధి గ్రస్తుల వివరాలు.. వారికి అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించి బాధితులతో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో కుష్ఠు వ్యాధి గ్రస్తులకు అందించే సేవలు మెరుగ్గా ఉన్నాయని.అంతేకాకుండా గతంలో జిల్లాలోని 34 మందికి పలమనేరులోని మా ఎమ్మాస్ ఆస్పత్రిలో ఉచితంగా రీకన్‌స్ట్రెక్ట్ ఆపరేషన్ చేసి సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో కూడా మరింత మందికి సర్జరీలు చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, మెడికల్ ఆఫీసర్ ఇర్షాద్‌అహ్మద్, గంగాధర్‌రెడ్డి, పీఎంఓ నాగన్న పాల్గొన్నారు.



సమావేశంలో చర్చిస్తున్న ఎమ్మాస్ ఆసుపత్రి డైరెక్టర్ బినాజ్‌జాకబ్

'బదిలీ టీచర్లందరినీ రిలీవ్ చేయాలి'

అనంతపురం అర్బన్: బదిలీలు అయిన ఉపాధ్యాయులందరినీ పాత పాఠశాలలో రిలీవ్ చేసి పంపాలని ఏపీటీఎఫ్(హెచ్)జిల్లా అధ్యక్షుడు కులశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. రిలీవర్ ఉంటేనే రిలీవ్ చేయాలని.... 50 శాతం మించి చేయకూడదని నిబంధనలు పెట్టడం వల్ల చాలా మంది బదిలీ టీచర్లకు రిలీవింగ్ సమస్య ఏర్పడిందన్నారు. వెంటనే ఆ బదిలీ టీచర్ల స్థానాల్లో వలంటీర్లను నియమించి రిలీవ్ చేసి సమస్య పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రేపు మానవహక్కుల వేదిక 7వ మహాసభ

అనంతపురం ప్రెస్‌క్లబ్: నగరంలోని స్థానిక ఎన్జీఓ హోంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మానవ హక్కుల వేదిక జిల్లా 7వ మహాసభ జరగనున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

బీఏఎస్‌కు 1335 దరఖాస్తులు

అనంతపురం సెంట్రల్: గిరిజన విద్యార్థుల కోసం కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్లో ప్రభుత్వం ద్వారా విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీఏఎస్ (బెస్ట్ అవేలబుల్ స్కూల్స్) పథకాన్ని గడువు ముగిసే సమయానికి 1335 దరఖాస్తులు అందాయి. 2017-18 ఏడాదికి సంబంధించి 481 సీట్లు ప్రభుత్వం నుంచి మంజూరాయ్యాయి. అందులో 3, 5, 8 తరగతుల్లో విద్యార్థులకు న్యాయం చేసేలా ఉత్తర్వులు జారీ కావడం జరిగింది. అందులో భాగంగా 3వ తరగతికి 726, 5వ తరగతికి 663, 8వ తరగతికి 346 దరఖాస్తులు వచ్చాయి. గురువారం దరఖాస్తుల గడువు ముగియడంతో శుక్రవారం నుంచి స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనలో సిబ్బంది నిమగ్నమయ్యారు. 15వ తేదీలోపు దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు గిరిజన సంక్షేమ శాఖాధికారి కొండలరావు తెలిపారు. 19న షెడ్యూల్‌కు అనుగుణంగా తుది జాబితా ప్రకటిస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవార పూజలు

అనంతపురం టౌన్ : హెచ్చెల్సీకాలనీలోని నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో శ్రావణ శుక్రవారం పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం అమ్మవారి మూలవిరాట్‌తోపాటు ఆలయ ఆవరణలోని శివలింగానికి వివిధరకాల పుష్పాలంకరణలు చేశారు.

'ప్రమాదాల నివారణలో మెలకువలు పాటించాలి'

అనంతపురం సెంట్రల్: అగ్నిప్రమాదాల నివారణలో మెలకువలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పెషల్ ఫైర్ అధికారి లింగమయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక రామ్‌నగర్ జ్ఞాన సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం

అనంతపురం ప్రెస్‌క్లబ్: దేశం కోసం జీవిద్దాం... చైనా వస్తువులను బహిష్కరిద్దాం అనే నినాదంతో శుక్రవారం అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నగరంలోని సప్తగిరిసర్కిల్ నుంచి టవర్‌క్లాక్ వరకూ నాయకులు ర్యాలీ నిర్వహించి చైనా దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, పులిరాజు, కిరణ్, శ్రీకాంత్, హర్ష, నాగమల్లారెడ్డి, వెంకటేష్, మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

14న జాబ్‌మేళా

అనంతపురం సెంట్రల్: ప్రభుత్వ బాలుర ఐటీఐలో ఈ నెల 14న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు తెలిపారు. బెంగళూరులోని హెలిక్యాప్టర్ కాంపోనెంట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలో టెక్నీషియన్స్ కొరకు జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐటీఐ ఫిట్టర్, మిషనిష్టు, టర్నర్, డీజల్ మెకానిక్, విద్యార్థులు తమ ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ. 10 వేల వేతనం భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోగలరన్నారు.

బచ్‌పన్ పాఠశాలలో
కృష్ణాష్టమి వేడుకలు



రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

అనంతపురం జిల్లాపరిషత్తు: స్థానిక రామ్‌నగర్‌లోని బచ్‌పన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కృష్ణాష్టమి విశిష్టతను తెలియజేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నికృష్ణులు హుషారుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తరిగోపుల అనిల్‌చౌదరి, ప్రిన్సిపాల్ రమ్యతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు ముమ్మరం

ఆంధ్రజ్యోతి, అనంతపురం: రోడ్డుభద్రతా చర్యల్లో భాగంగా నగర పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, నాల్గవ పట్టణ సీఐల ఆధ్వర్యంలో ఆయా స్టేషన్ల ఎస్‌ఐలు, సిబ్బంది నగరంలోని పలు కూడళ్లలో శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపుతున్న 45 మంది వాహనదారులకు జరిమానా విధించారు. వారినుంచి రూ.5వేల దాకా జరిమానా వసూలు చేశారు.

ఆర్‌ఎస్‌ఎస్ దిష్టిబొమ్మ దహనం

అనంతపురం సెంట్రల్: ప్రధాని నరేంద్రమోదీ కనుసన్నల్లోనే ఆర్‌ఎస్‌ఎస్ ఏబీవీపీ, భజరంగ్‌దళ్ లాంటి మతోన్మాద సంఘాలు దేశంలోని దళితులు, మైనార్టీలు, రచయితలపై దాడులకు పాల్పడుతున్నారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేవై ప్రసాద్, రమణ, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి జాన్సన్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం జేఎన్‌యూ విద్యార్థి నేత, కన్వయ్ కుమార్‌పై దాడికి నిరసనగా ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక టవర్‌క్లాక్ సమీపంలో ఆర్‌ఎస్‌ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రీడర్ అలవెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

అనంతపురం సెంట్రల్: జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు(అంధులు) రీడర్ అలవెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పోటీ పరీక్షలకు, ఉద్యోగ సంబంధిత పరీక్షలకు హాజరయ్యే ఎదుట రీడర్ అలవెన్స్ కొరకు సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అనంతరం వారికి దరఖాస్తు చేసుకుని రీడర్‌ను నియమించుకొనుటకు అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు.

'గురుకుల పాఠశాలల్లో అవినీతిపై విచారణ జరిపించాలి'

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లాలోని ఏపీ గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సమగ్రమైన విచారణ జరిపించాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి మధు ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, శాంతకుమార్, నాగేంద్ర, రాము, వెంకటేశులు, చందు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

ఆధ్యాత్మికవేత్త వావిలాల రామకృష్ణ

అనంతపురం టౌన్: ఆధ్యాత్మిక పుస్తకపఠనంతోనే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని ఆధ్మాత్మికవేత్త వావిలాల రామకృష్ణ పేర్కొన్నారు. మాస్టారు, ఆధ్యాత్మిక గురువు ఎక్కిరాల భరద్వాజ్ 91వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నాల్గవరోడ్డులోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆధ్యాత్మికవేత్త వావిలాల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై అనుగ్రహభాషణం చేశారు. మారుతున్న టెక్నాలజీ పరంగా ఎన్ని మార్పులు వచ్చినా ఆధ్యాత్మికతకంటూ ప్రత్యేక స్థానముండాలన్నా రు. అపుడు మన సంప్రదాయానికి విలువ చేకూరు తుందని తెలిపారు. ఎక్కిరాల భరద్వాజ్ గురూజీ విశాఖపట్నంలో ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తూనే తెలుగుభాషపై వున్న మమకారంతో ఎన్నో ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ వచ్చారన్నారు. జగద్గురు పీఠం స్థాపించి ఆధ్యాత్మికం, సేవపరంగా అనేక కార్యక్రమాలు చేశారన్నారు. వందల సంఖ్యలో పుస్తకాలను రచించారని, భగవద్గీతను నవలారూపంలోను, భాగవతాన్ని కూడా భాగాలుగా విభజించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అనంతరం ఎక్కిరాల భరద్వాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం యోగాభ్యసన చేశారు. కార్యక్రమంలో డీబీఎస్ ప్రకాష్ రావు, శంకర్‌రెడ్డి, నరసింహులు, శాంతారామ్, నాయుడు, నాగరాజు, ప్రసాద్, దేవేంద్ర, తేజోవతి, విశాల పాల్గొన్నారు.



ఎక్కిరాల భరద్వాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆరోగ్యానికి యోగా చాలా ముఖ్యం

-ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి

అనంతపురం స్పోర్ట్స్: ఆరోగ్యానికి యోగా చాలా ముఖ్యమని ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అనంత క్రీడా గ్రామంలో గత ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యోగా పోటీలు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిప్పేస్వామి, కళ్యాణదుర్గం ఆర్డీఓ రామారావు, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా యోగా సంఘం కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో తొలుత జ్యోతిప్రజ్వలన చేసి భక్తిగీతం ఆలపించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ..... మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ యోగా ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఏడాది యోగా డే ఘనంగా నిర్వహిస్తున్నారంటే వాటి వల్ల ప్రయోజనాలు తెలియజేయడానికే అన్నారు. క్రీడలతో పాటు చదువు కొనసాగించాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 120 మంది పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జూడో సంఘం కార్యదర్శి కేఎన్ బాబు, ఏపీ ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి మురళీకృష్ణా, ప్రధానోపాధ్యాయులు సంఘం కార్యదర్శి జయరామిరెడ్డి, యోగా సంఘం ఉపాధ్యక్షులు వేణుగోపాల్, ఆయూష్ విభాగ కో-ఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోటీలు నేడు జరుగుతాయన్నారు.

పోలీసుల అదుపులో మోసగాళ్లు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగర మూడో పట్టణ పోలీసులు ఐదుగురు మోసగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా పొరుగు జిల్లా కర్నూలుతో పాటు... తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. వీరంతా నగరంలోని సోమనాథ్‌నగర్‌లో కొంత కాలంగా నివాసముంటున్నారు. మిక్సీలు, గ్రైండర్లు, ఫ్రిజ్‌లు ఇతరత్రా వంట సామగ్రి వాయిదాల పద్ధతిలో అందజేస్తామని వందలాది మంది మహిళల నుంచి వేలాది రూపాయలు కంతుల రూపంలో వసూలు చేశారు. వస్తువుల కోసం మహిళల నుంచి ఒత్తిడి పెరగడంతో గురువారం రాత్రి ఉడాయించేందుకు సిద్ధమయ్యారు. రెండు వాహనాలు తీసుకొచ్చి, అందులో సామగ్రిని లోడ్ చేస్తూ.. అటుగా వెళుతున్న త్రీటౌన్ పోలీసుల కంటపడ్డారు. వారు విచారించడంతో గుట్టు రట్టయింది. వెంటనే పోలీసులు ఆ ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

కళలకు పుట్టినిల్లు అనంత

- గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మోద్దీన్

అనంతపురం టౌన్ : కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అనంతపురం జిల్లా అని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మోద్దీన్ పేర్కొన్నారు. ఏపీ భాషా సాంస్కృతిక శాఖ, శ్రీకృష్ణదేవరాయ నాటక కళాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటకోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని కళావేదికలో నిర్వహించిన ప్రదర్శనకు గ్రంథాలయ ఛైర్మెన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతనుంచి ఎందరో కళాకారులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. ప్రభుత్వం నుంచి సరైన సహకారం అందితే మూలనపడ్డ కళలు సైతం వెలుగులోకి రావడంతో పాటు, కళాకారుల అభివృద్ధికి ఆస్కారమేర్పడుతుందన్నారు. అనంతరం పలువురు కళాకారులకు గ్రంథాలయ చైర్మన్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు, ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ సూర్యనారాయణ, సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలి, సుబ్బన్న, ఖాదర్‌బాషా, మలరాయుడు, బాలక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్

విధుల్లో చేరిన మూడు రోజుల్లోనే.... సెలవుపై వెళ్లిన ఆర్‌అండ్‌బీ ఈఈ

అనంతపురం జిల్లా పరిషత్తు : విధుల్లో చేరిన రెండు రోజుల్లోనే రహదారులు, భవనాల శాఖ అనంతపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ)శాంతకుమార్ సెలవులో వెళ్లారు. ఈనెల 9వతేదీ ఈఈగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అయితే వ్యక్తిగత కారణాల నేపథ్యంలో ఆయన శనివారం నుంచి సెలవులో వెళ్లనున్నారు. 15రోజుల పాటు ఆయన సెలవు పెట్టినట్లు తెలుస్తోంది.

పాముకాటుకు గురైన వృద్ధురాలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోములదొడ్డికి చెందిన వెంకటలక్ష్మమ్మ అనే వృద్ధురాలు శుక్రవారం అర్ధరాత్రి పాముకాటుకు గురైంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి కురిసిన వర్షానికి నీరంతా ఇంట్లోకి చేరాయన్నారు. ఈ క్రమంలో పాము ఇంట్లోకి వచ్చిందన్నారు. నీటిని ఎత్తిపోస్తున్న సమయంలో పాము కాటేసినట్లు తెలిపారు. వెంటనే అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్యంచేయించడం జరిగిందన్నారు.

సాంకేతిక ప్రతిభతోనే ఉద్యోగాలు

జేఎన్‌టీయూ: సాంకేతిక ప్రతిభతోనే ఉద్యోగాలు దక్కుతాయని అందుకోసం మెలకువలను పెంపొందించుకోవాలని హోండా కార్ల డిజైనింగ్ ఇంజనీర్ రాజమహేంద్ర పేర్కొన్నారు. ఇంటెల్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ ఎయిడెడ్ అప్లికేషన్స్ ఇన్ మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఒక రోజు టెక్నికల్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులలో సాంకేతిక ప్రతిభ పెంపొందించుకోవడానికి మెలకువల గురించి వివరించారు. కార్యక్రమంలో రాజమహేంద్ర మైన్‌క్రష్ బెంగళూరు సాయికుమార్, ప్రిన్సిపాల్ నాగప్రసాద్ నాయుడు, డైరెక్టర్లు మాసినేని రామయ్య, ప్రతాప్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, మనోహర్‌రెడ్డి, విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాతో భరోసా

అనంతపురం కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న బీమాతో అన్ని వర్గాల ప్రజల్లో భరోసా పెరిగిందని స్టాండింగ్ కమిటీ సభ్యురాలు విజయశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం చంద్రన్న బీమా సొమ్ము మొత్తాన్ని ఆ పథకం లబ్ధిదారులకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ.... ఇటీవల నాగభూషణం మరణించడంతో చంద్రన్న బీమా పథకం కింద పరిహారం ప్రభుత్వం బీమా సొమ్ము మంజూరు చేసిందన్నారు. అదే విధంగా షాహిదాబేగం, దాదా ఖలందర్‌కు ప్రభుత్వ ఒకొక్కరికి రూ. 30 వేలు బీమా సొమ్ము మంజూరు చేసిందన్నారు. ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, స్థానిక డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి : ఏఓ

ముదిగుబ్బ: రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయాధికారి మల్లేశ్‌కుమార్ సూచించారు. శుక్రవారం వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షం వస్తోంది కావున రైతులు వేరుశనగను సాగు చేయకుండా కంది, అనుములు, అలసంద, పెసర, సజ్జ, జొన్న, కొర్ర, ఉలవ తదితర పంటలను సాగు చేయాలన్నారు. వేరుశనగపంటకు అదును దాటింది కావున ఇప్పుడు సాగు చేస్తే నష్టం వస్తుందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం తృణ ధాన్యాలను 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తోందన్నారు. అవసరమైన రైతులు సంబంధిత ఎంపీఈఓల వద్ద వీటిని తీసుకెళ్లవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రహంతుల్లా, ఎంపీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ఆరు మండలాలకు... ఒకే ఫైరింజన్!


ధర్మవరంలోని అగ్నిమాపక కార్యాలయం

ధర్మవరంఅర్బన్: ఆరు మండలాలకు కేవలం ఒకే ఒక ఫైరింజన్ ఉండడంతో ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే అంతా బూడిది కావాల్సిందే అంటున్నారు మండల వాసులు. ధర్మవరానికి దూరంగా ఉన్న గ్రామాల అగ్నిమాపక సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన ధర్మవరంలో మాత్రమే అగ్నిమాపక కేంద్రం ఉండటంతో మారుమూల గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు, విపత్తులు సంభవిస్తే బాధితులుపూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది.పట్టణంలో ఉన్న అగ్నిమాపక సేవలు నియోజకవర్గంలోని తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం మండలాలేకాక రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు సైతం సేవలు అందిస్తున్నాయి. ఫలితంగా ఒకే సందర్భంలో రెండు చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులు పూర్తిగా నష్టపోతున్నారు. అంతేకాక మండలాల పరిధి చాలా దూరం ఉండటంతో సరిహద్దు ప్రదేశంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే ఫైర్ ఇంజన్ వెళ్లడానికి గంటకు పైగా సమయం పడుతుంది. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పైగా వేసవిలో ఎక్కువగా అగ్ని ప్ర మాదాలు జరగడం సహజం. దీంతో నీటికొరత కారణంగా పల్లెలోకి వెళ్లినప్పుడు నీటి కొరతతో అగ్నిమాపక సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రామగిరి, కనగానపల్లి మండల కేంద్రాల్లో ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్ వెళ్లడానికి 50కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి ఉందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే ఎంతో మంది బాధితులు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది సకాలంలో చేరుకోక ఆస్తులు పోగొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫైర్ ఇంజన్ల సంఖ్య పెంచాలని, రెండు కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

లోకల్ గైడ్ (localguide)

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శనివారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్దార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** శమంతకమణి, **లక్ష్మీచక్రవర్తి:** మమ్మి సిందూబాద్, **వరలక్ష్మి:** లై, **విజయలక్ష్మి:** బాహుబలి-2, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం

బత్తలపల్లి: మండల పరిధిలోని తంబాపురం క్రాస్‌వద్ద గురువారం అర్ధరాత్రి ఆగిఉన్న లారీని ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో భార్గవ్ అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. కట్టకిందపల్లికి చెందిన భార్గవ్ బత్తలపల్లి వైపు నుంచి కట్టకిందపల్లికి వెళ్తుండగా తంబాపురం క్రాస్ వద్దకు రాగానే ఆగిఉన్న లారీని ఢీకొన్నాడు.ఈ ప్రమాదంలో భార్గవ్ తీవ్రంగా గాయపడ్డారు. భార్గవ్‌ను బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు.ఎస్ఐ హారూన్‌బాషా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

అదేవిధంగా రామాపురం స్టేజ్ వద్ద ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తాడిమర్రి మండలం మర్రిమాకిలపల్లికి చెందిన శేషయ్య, వీరారెడ్డిలు బత్తలపల్లి నుంచిమర్రిమాకిలపల్లికి వెళ్తుండగా రామాపురం స్టేజ్ వద్దకు రాగానే వెనుక వస్తున్న కారు ఢీకొంది. ఈప్రమాదంలో గాయపడిన శేషయ్య, వీరారెడ్డిలను 108ద్వారా బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. వీరారెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ హారూన్ బాషా తెలిపారు.

స్వాతంత్ర్య వేడుకలకు హాజరుకండి

ధర్మవరంఅర్బన్: ఆగస్టు15న మున్సిపాలిటీలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు కౌన్సిలర్లు, అధికారులు హాజరుకావాలని కమీషనర్ గుర్రంరవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య వేడుకల రోజు మంగళవారం మున్సిపల్ చైర్మన్ బీరేగోపాలక్రిష్ణ చేతులమీదుగా జెండా విష్కరణ చేయడం జరుగుతుందన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ముదిగుబ్బ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఖోఖో, కబ్బడ్డీ, పరుగు, హై, లాంగ్‌జంప్, వాలీబాల్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు ఆగస్టు 15న బహుమతులు ప్రదానం చేయనున్నట్టు ప్రధానోపాధ్యాయుడు రామలింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిదంబరరెడ్డి, నాగభూషణ, నాగరాజు, వెంకటరమణ, వెంకటశివారెడ్డి, పీడీ హరి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్‌కు పాల్పడితే గ్రామ బహిష్కరణ


కవాతు చేస్తున్న పోలీసులు

ముదిగుబ్బ: గ్రామాల్లో ఎలాంటి కక్షలు, కార్పాణ్యాలు లేకుండా ప్రశాంత జీవనంగడపాలని ఫ్యాక్షన్‌కు పాల్పడినా, పరోక్షంగా పోషించినా అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని గ్రామబహిష్కరణ చేస్తామని ముదిగుబ్బ, పట్నం ఎస్ఐలు మగ్బూల్‌బాషా, రాఘవలు హెచ్చరించారు. శుక్రవారం ఉదయం ఫ్యాక్షన్ గ్రామమైన ఇందుకూరులో పోలీసులు నాకాబంది నిర్వాహించారు. ఈ సందర్భంగా అనుమానిత ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పోలీసు కవాతు నిర్వహించారు. గ్రామసభను ఏర్పాటుచేసి ప్యాక్షన్ కారకులైన ఇరువర్గాలను పిలిపించివారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కక్షలకు దూరంగా ఉండాలని మహిళలు మగవారికి సర్ధిచెప్పాలన్నారు. పంటలు పండించుకుని తమపిల్లలను బాగా చదివించుకుని వారి ఉత్తమ ఉన్నతభవిష్యత్తుకు శ్రీకారంచుట్టాలన్నారు. దీంతో ప్రశాంత జీవనం గడిపేందుకు అవకాశం ఉందన్నారు. ఒకరిపై ఒకరు శత్రుత్వం పెంచుకుంటే ఇద్దరు నష్టాల బారిన పడాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం బెల్టుషాపులనురద్దు చేసింది కావున వాటిని నిర్వహించరాదన్నారు. ఎవరైన నిర్వహిస్తే కేసులు నమోదుచేసి జైలుకుపంపుతామన్నారు.ఈ కార్యక్రమంలో పీసీలు సుందర్, రంజిత్, ఉపేంద్ర, మదు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి యువజన పోటీలకు విద్యార్థుల ఎంపిక


జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

ధర్మవరంఅర్బన్: పట్టణ సమీపంలోని తారక రామాపురం వద్ద గల కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన డివిజన్ స్థాయి యువ సాంస్కృతిక పోటీలలో శ్రీసాయిడిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి యువ సాంస్కృతిక పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఫణికుమార్ తెలిపారు. కళాశాలలో చదువుతున్న నూరిసభ అనే విద్యార్థి వకృత్వపుపోటీల్లో ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అదే విదంగా జానపద నృత్యంలో సురేశ్, మహేశ్, కిరణ్, ఆనంద్,నరేంద్రలు తృతియ సంవత్సరం విద్యార్థులు ద్వితియస్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు కరస్పాండెంట్ చాంద్‌బాషా, డైరెక్టర్ పోలా ప్రభాకర్, డాక్టర్ సుబ్బారావు, బండ్లపల్లి రంగనాథ్, ఎన్ఎం ముఖర్రం, రమణ, జయశంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయి ప్రసాద్, ఏఓ శ్రీనివాసులు, అధ్యాపకులు రమేశ్, రఫిలు అభినందించారు.

జీఐఎస్ సర్వేకు ప్రజలు సహకరించండి : మున్సిపల్ కమిషనర్

ధర్మవరంఅర్బన్: మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కోసం, వివిధ రకాలైన సేవలందించడానికి జీఐఎస్ సర్వేను నిర్వహిస్తున్నామని, ఈ సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ గుర్రంరవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు, సేవలు అందించడానికి మున్సిపాలిటీకి వీలుంటుందన్నారు. ఈ సర్వేలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఇంటి నెంబర్లు మార్పుచేసి శాస్త్రీయ పద్దతిలో (డిజిటల్ డోర్‌నెంబర్) కేటాయించడం జరుగుతుందన్నారు. కావున ఈ సర్వేకు వచ్చే ఎన్యూమరేటర్స్ మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారికి కావాల్సిన సమాచారం అందించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రకటనలో కోరారు. ప్రజలు అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు.

సంప్రదాయాలను ప్రోత్సహించాలి


విద్యార్థినులతో కరస్పాండెంట్ సీతారామయ్య

ధర్మవరంఅర్బన్: భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీతారామయ్య బాలికల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సీతారామయ్య పేర్కొన్నారు. కళాశాల విద్యార్థినులు రామలాలిత్య, మానసలు భరతనాట్యం, కూచిపూడినాట్యంలో డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరచి జిల్లా యువసాంస్కృతిక పోటీలకు ఎంపికైనట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినులను కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందిచారు. సీతారామయ్య మాట్లాడుతూ తమ విద్యార్థినులు కూచిపూడి, భరతనాట్యంలో ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. అక్కడ కూడా ప్రతిభ కనబరచి రాష్ట్ర పోటీల్లో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు.

జగన్ మాటలు అభ్యంతరకరం : టీడీపీ

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ చేస్తున్న మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారంటీడీపీ కార్యాలయంలో టీడీపీనాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిశలు కృషిచేస్తూ ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్న సీఎంను ఉరితీయాలని రోడ్డుషోలో సైకోగా మారి మాట్లాడుతున్నారన్నారు. ఆయన తీరు ఇలాగే ఉంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఆందోళనలకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్‌లు నారాయణస్వామి, దేవేంద్ర రెడ్డి, తుమ్మలసూరి, జనార్దన్ యాదవ్, మహబూబ్‌పీరా, వడ్డేశీన, శేఖర్, నారాయణస్వామి, బయన్న, గంగాధర్‌లు పాల్గొన్నారు.

చేపల దొంగలపై మత్స్యకారుల దాడి

తాడిమర్రి: మండలంలోని పెద్దకోట్ల గ్రామానికి చెందిన జెర్రిపోతుల కుళ్లాయప్ప అనే వ్యక్తిపై మత్స్యకారులు దాడి చేశారు. శుక్రవారం తెల్లవారుజామున చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో అక్రమంగా చేపలు పట్టడానికి వచ్చిన 8 మందిని పట్టుకునే ప్రయత్నంలో కుళ్లాయప్ప అనే వ్యక్తి మత్స్యకారులకు చిక్కాడు. దీంతో వారు కుళ్లాయప్పపై దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. కుళ్లాయప్పను బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించగా, వైద్యులు సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్లారు. తాడిమర్రి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.



జలమయమైన రహదారి

కురిసింది వాన...

ధర్మవరంరూరల్: మండలంలోని చిగిచెర్ల గ్రామం చిన్నపాటి వర్షానికే జలమయంగా మారింది. గురువారం రాత్రి కురిసిన కొద్దిపాటి జల్లులకు గ్రామ ప్రధానరహదారి బురదతో నిండిపోయింది.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

ధర్మవరంఅర్బన్: మీజిల్స్-రుబెల్లా టీకా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని దుర్గానగర్ గాయత్రిస్కూల్, మారుతీనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వైద్యసిబ్బంది వేశారు. కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్, డాక్టర్ ఉమామహేశ్వరిలు శుక్రవారం పర్యవేక్షించారు.

ముదిగుబ్బ: మండల పరిధిలోని తప్పటివారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఎంఆర్‌టీకాలు వేశారు. ఒకటీకాతో రెండు వ్యాధులు దూరమని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లింగమాచారి, ఉపాధ్యాయులు కుళ్లాయప్ప, బాబాఫరాజ్, బాలకృష్ణ, ప్రభావతి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుపై అభ్యంతరం



ట్రాన్స్‌ఫార్మర్‌ను చూపుతున్న రైతుసంఘం నాయకులు

ధర్మవరంరూరల్: పట్టణం నుంచి చిగిచెర్ల మీదుగా అనంతపురం వెళ్లే రహదారిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ఎప్పుడు ఏ ప్రమాదమైన జరగవచ్చని, దీనిని మార్చాలని సీపీఎం రైతుసంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న పేర్కొన్నారు. ధర్మవరం-అనంతపురం రహదారిలో గొల్లపల్లి వద్ద ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ...ఈ ట్రాన్స్‌ఫార్మర్ వాహనదారులకు చాలా ఇబ్బంది కలిగిస్తోందన్నారు. ఈ రహదారిలో రోజూ వందలాది వాహనాలు వెళ్తుంటాయని, రాత్రిపూట ఎదురుగా వచ్చే వాహనాలు ఈ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల కనపడక రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. దీనికి కంచె కూడా ఏర్పాటు చేయలేదని, గొల్లపల్లి నుంచి పశువులు మేత కోసం ప్రతిరోజూ వస్తుంటాయని, కంచెలేని కారణంగా పశువులు ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకితే చాలా నష్టం సంభవిస్తుందన్నారు. కావున ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యం వీడి దీనిని పక్కకు మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు మారుతి, హరి, చంద్రాయుడు, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగార్జున, ఖాసీంవలి, రైతు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరవలేనివి

బత్తలపల్లి: మండలంలోని రామాపురం పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుల సేవలు మరవలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన గురుమునికృష్ణ, రాధామణిలను పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. గురుమునికృష్ణ, రాధామణిలు పాఠశాలకు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈకార్యక్రమంలో సిబ్బందితో పాటు మాదినేని కేశవ, ముసుగు మల్లేశు, కప్పల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు : ఆర్డీఓ



ముదిగుబ్బలో పంటనమోదును పరిశీలిస్తున్న ఆర్డీఓ

ముదిగుబ్బ: రైతుల సమస్యలను పరిష్కరించేందుకే 'రైతుసేవలో రెవెన్యూశాఖ' కార్యక్రమంతో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఆర్డీఓ బాలానాయక్ పేర్కొన్నారు. మండలంలోని మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ... రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కావున భూ సమస్య ఉన్న రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ గ్రామంలోకే అధికారులు వచ్చి గ్రామసభ నిర్వహించినపుడు సమస్యలను అర్జీల రూపంలో విన్నవించి వెంటనే పరిష్కరించుకోవచ్చన్నారు. అనంతరం పంటనమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. పంటసాగు చేసిన ప్రతిరైతు ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామస్థులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాధవరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఆర్ఐ రామకృష్ణ, ఏపీఓ కిరణ్, వీఆర్ఓ శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ధర్మవరం రూరల్: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ.. రైతులు భూసమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి మెరుగైన పాలన అందించడానికి సీఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం రైతులు నుంచి నాలుగు వినతులు వచ్చాయి. రైతులు ఆయా గ్రామసభల్లో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగలక్ష్మి, వీఆర్ఓ చెన్నకేశవులు, పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలపరిధిలోని డీచెర్లోపల్లి గ్రామంలో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 8 అర్జీలు అందినట్టు తహసీల్దార్ సురేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సురేష్, అనూరాధ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: ప్రజలకు రెవెన్యూసేవలను మరింత దగ్గర చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మ కోరారు. మండలంలోని సీసీరేవు గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్న 15 నిమిషాల్లోనే రైతులకు నకలుపాసుపుస్తకం మంజూరయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తహసీల్దార్ తెలిపారు. వాటితో పాటు రెవెన్యూశాఖ ద్వారా మంజూరు చేసే ధ్రువీకరణ పత్రాల పంపిణీని మరింత సరళతరం చేయడం జరిగిందని తెలిపారు.

విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు : మున్సిపల్ చైర్మన్



దుస్తులు పంపిణీ చేస్తున్న గోపాలకృష్ణ

ధర్మవరంఅర్బన్: విద్యతోనే తమ భవిష్యత్తును బంగారు బాటగా తీర్చిదిద్దుకోవచ్చని, అందుకోసం విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నతస్థానానికి చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధికి దాతలు ఎంతో కృషి చేస్తున్నారని, ధర్మవరంలో దాతృత్వానికి కొదవ లేదన్నారు. శుక్రవారం సంజయ్‌నగర్‌లోని బీఎస్సార్ మున్సిపల్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు యనమల జయన్న, సుబ్బయ్య, రవికుమార్, భవాని ప్రసాద్, నాగేంద్రప్రసాద్, ధనుంజయల సహకారంతో రూ.1.50 లక్షల విలువైన బెంచీలను పాఠశాలకు వితరణ చేశారు. బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని చైర్మన్ ప్రశంసించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, దాతలు ముందుకు వచ్చి సహకరిస్తున్నప్పుడు విద్యార్థులు కూడా ముందంజ వేసి మంచిమార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల అయినా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నిర్మించడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీరే ఎర్రిస్వామి, హెచ్‌ఎం రాంప్రసాద్, సీపీఐ నాయకులు బైమూతక రమణ, చెన్నంపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు : డీఎంహెచ్‌ఓ

బత్తలపల్లి: వైద్యసిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ హెచ్చరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన కదిరికి వెళ్తూ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సిబ్బంది ఆలస్యంగా హాజరు కావడంతో వారిపై మండిపడ్డారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. వైద్యాధికారి అయిన మీరే ఆలస్యంగా వస్తే ఇక సిబ్బంది ఎంత నిర్లక్ష్యంగా ఉంటుందో అర్థమవుతోందన్నారు. ఇకపై నిర్లక్ష్యం వహిస్తే ఇళ్లకు పంపుతామన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ మండల వ్యాప్తంగా విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొంది.

కార్మికుల సమస్యలపై ఎంప్లాయీస్ యూనియన్ ధర్నా

ధర్మవరంఅర్బన్: అవకతవకలుగా ఉన్న చార్ట్‌లను సరిచేయాలంటూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శుక్రవారం డీఎం చాంబర్ ఎదుట ధర్నా చేపట్టారు. ధర్మవరం డిపో చాంబర్ ఎదుట ఈయూ నాయకులు బైఠాయించి డీఎంకు, యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రీజనల్ నాయకులు కేబీ నాగార్జునరెడ్డి, డిపో కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ..అవకతవకలుగా ఉన్న చార్ట్‌లను వెంటనే సరిచేసి తిరిగి చార్ట్‌వేయాలని, రద్దు అయిన సర్వీసులను చార్ట్‌ల నుంచి తొలగించి చార్ట్‌వేయాలని డిమాండ్ చేశారు.కీలలో పేరు పెట్టకుండా పేర్లు సరిచేయాలని, డిపో మేనేజర్ యూనియన్ పక్షపాతర వైఖరి మానాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మహిళాచార్ట్‌లో తిమ్మంపల్లిచార్ట్‌గల బస్సు సర్వీసును స్కూల్‌బస్సుకింద వేశారని దానిని చార్ట్‌లో తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో ఈయూ నాయకులు ముస్తాఫా, సూరీడు, సుమోశీన, తిరుమలేశు, సీవీవీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

18న కౌన్సిల్ సమావేశం

ధర్మవరంఅర్బన్: మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 18న కౌన్సిల్‌సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గుర్రంరవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశం ఉదయం 11గంటలకు జరుగుతుందని,కావున కౌన్సిలర్‌లు, కో ఆప్షన్‌మెంబర్‌లు, అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

ఆకతాయికి దేహశుద్ధి

ధర్మవరంరూరల్: మండల పరిధిలోని సుబ్బరావుపేట గ్రామంలో ఓ ఆకతాయికి గ్రామస్థులు దేహశుద్ధి చేశారు. గ్రామానికి చెందిన గంగరాజు అనే యువకుడు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను మహిళలు, విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవాడని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం కూడా ఒక అమ్మాయిని వేధించినట్టు గ్రామస్థుల ద్వారా తెలుస్తోంది. ఆమె ఈ ఆకతాయి చేష్టలు భరించలేక తల్లిదండ్రుల వద్ద మొరపెట్టుకుంది. దీంతో తల్లిదండ్రులు, పలువురు గ్రామస్థులు కలిసి గంగరాజును స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. వెంటనే పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. రూరల్ పోలీసులు గంగరాజును అదుపులోకి తీసుకున్నారు.

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

బత్తలపల్లి: చెన్నైజాతీయ రహదారికి ఆనుకున్న ఉన్న మండల పరిధిలోని తంబాపురం వద్ద గురువారం రాత్రి చిన్న ప్రమాదం జరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం ఉదయమే పోలీసులు తంబాపుర క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించారు. బత్తలపల్లికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక వైపు తంబాపురం, మరోక వైపు అప్రాచెరువు క్రాస్‌లున్నాయి. నిత్యం వాహనాల రద్దీ ఉండటంతో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందు జాగ్రత్తగా స్పీడు బ్రేకర్లు వేయించారు. స్పీడు బ్రేకర్లు వేయించడం పట్ల పోలీసులను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

గోమాతను కాపాడుకుందాం

తాడిమర్రి: గోవులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని సమరసత సేవాఫౌండేషన్ ధర్మ ప్రచారక్ బండారు హరికృష్ణ అన్నారు. మండలంలోని మద్దెలచెరువు గ్రామంలోని హరిజనవాడలో శుక్రవారం గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దమ్మదేవి ఆలయం వద్దకు భక్తులు చేరుకుని గోపూజలో పాల్గొన్నారు. మన సంప్రదాయ గోవుల ద్వారా మనకు లభిస్తున్న పాలు, గంజు ద్వారా మన ఆరోగ్యాన్ని, పర్యావరణ సమతుల్యతను ఎలా రక్షించుకోవచ్చునో హరికృష్ణ వివరించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ కార్యకర్తలు వెంకటగిరి, శ్రీనివాసులు, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

దొరిగల్లులో బ్యాంకు ఏర్పాటు చేయాలి

ముదిగుబ్బ: మండలంలోని దొరిగల్లు గ్రామంలో ప్రజల సౌకర్యం కోసం బ్యాంకును ఏర్పాటు చేయాలని గ్రామస్థులు పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎంపీటీసీ కుళ్లాయప్ప, దేవేంద్రనాయక్, సర్పంచ్ చెన్నమ్మ, గంగాద్రి మాట్లాడుతూ దొరిగల్లు ఎంతో పెద్ద గ్రామమని, ఇక్కడ బ్యాంకు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. దొరిగల్లులో బ్యాంకును ఏర్పాటు చేస్తే చిన్నకోట్ల, బూదనాంపల్లి, ఈదులపల్లి, కొడవండ్లపల్లి, మర్తాడు తదితర పంచాయతీ గ్రామాల ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. తక్షణమే బ్యాంకును ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో గొరవ రాములు, దొరిగల్లు అంజి, మల్లికార్జున, రామాంజినేయులు, శంకర్, శివయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్‌ఐ

గుత్తి: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో శుక్రవారం టీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ ఆసిన్‌భాను అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌ఐ సుధాకర్ మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట విరుద్ధమన్నారు. విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ర్యాగింగ్ చేయడం హేయమైన చర్య అన్నారు. విద్యార్థులు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మోహన్‌నాయక్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులపైనే దేశ శ్రేయస్సు

- ఎస్కేయూ రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు

గుంతకల్లు: దేశ శ్రేయస్సు విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చి విద్యార్థులు దేశ పురోగమనానికి పురోహితులు కావాలని ఎస్కేయూ రిజిస్ట్రార్ కే సుధాకర్‌బాబు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో తొలిసారిగా ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ కేసీ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఎస్కేయూ రిజిస్ట్రార్, గుంతకల్లు డీఎస్పీ శ్రీధర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ సమాజంలో ఏ విషయాన్నైనా వేగంగా, సంపూర్ణంగా నేర్చుకునే వారికే అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులు సబ్జెక్టులో నిష్ణాతులై, న్యూనతాభావాన్ని దరిచేర్చరాదని సూచించారు. డీఎస్పీ శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తాము చదివిన పాఠశాలలు, కళాశాలలకే ముఖ్య అతిథులుగా వెళ్లి ప్రసంగం చేసే స్థాయిలో ఎదగాలని సూచించారు. మాదకద్రవ్యాలు, జూదాలు, తాత్కాలిక ఆనందాన్నిచ్చే వ్యసనాల జోలికి వెళ్లకుండా మంచి నడవడితో ముందుకు సాగాలని సూచించారు. కళాశాల కరస్పాండెంటు కేసీ నారాయణ, ప్రిన్సిపాల్ కే రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు విద్యుక్త ధర్మాన్ని విస్మరించరాదని హితవు పలికారు. ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులకు రూ. 1 లక్ష విరాళమిచ్చిన వెంకటరెడ్డికి, రూ. 50 వేల వితరణ ఇచ్చిన సిటీ కేబుల్ మాధవరావుకు ధన్యవాదాలను తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేసీ హరి, అధ్యాపకులు కే వెంకటేశ్వర్లు, వెంకటరమణ, శివయ్య, గోపాల్, రామాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న రిజిస్ట్రార్, డీఎస్పీ, కేసీ నారాయణ తదితరులు

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. శనివారం కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 40, ఉర్లగడ్డ రూ. 25, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : నేనే రాజు నేనే మంత్రి
చైతన్య : లై
కేపీఎస్ : ఫిదా
అమృత్: లై
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి
మంజు: ఫిదా
హనుమాన్ : నక్షత్రం

గుత్తి

జోరందుకున్న సాగు


వేరుశనగ సాగుచేస్తున్న రైతులు

గుంతకల్లురూరల్: మండలంలో రెండు రోజుల క్రితం కురిసిన ఓ మోస్తారు వర్షానికి రైతన్నలు విత్త నం వేసే కార్యక్రమంపై దృష్టి సారించారు. వేరుశనగ సాగుకు అదును దాటిపోయినా పశుగ్రాసం కోసం రైతన్నలు సాగు కు సమాయత్తం అయ్యారు. కసాపు రం, దోసలుడికి, సం గాల, ములకలపెంట తదితర గ్రా మాల్లో వేరుశనగతో పాటు కంది విత్తారు. మండలం లో రెండు రోజులలో 3వేల ఎకరాలలో సాగు చేశారు. కంది 100 ఎకరాలలో సాగు చేశారు. వర్షాలు సకాలం లో కురిస్తే ఎంతో కొంత పంట, పశువులకు పశుగ్రా సం అయినా దొరుకుతుందని రైతన్నలు ఆశతో సాగుచేస్తున్నారు.

పశుగ్రాసం వస్తుందని : నూర్ బాషా, గుంతకల్లు రైతు



పంట వేయడానికి అదును దాటిపోయినా పశువులకు గ్రాసమైనా వస్తుందని ఆశతో సాగుచేస్తున్నా. 4 ఎకరాలలో వేరుశనగ, అంతర పంటగా కందిని విత్తా ను. వర్షం బాగా వస్తే కనీసం చెట్టుకు రెండు, మూడు కాయలు కాస్తాయని ఆశిస్తున్నా.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోండి : రామకృష్ణ, వ్యవసాయాధికారి



ప్రస్తుతం సాగు చేస్తున్న వేరుశనగ పంట ఆశాజనకంగా దిగుబడులు రావు. ప్రత్యామ్నాయ పంటలైన జొన్న, సజ్జలు, కొర్ర, ఉద్దులు, పెసర, తదితర పంటలను సాగు చేసుకోవడానికి మరోవారం అదునుంది.

శ్రీ కృష్ణాష్టమికి తరలిరండి

పామిడి: పట్టణంలోని హనుమాన్ థియేటర్ పక్కన ప్రబోధ సేవా సమితి - ఇందూ జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు భక్తులు తరలిరావాలని ఆ సమితి కోరింది. ఈనెల 14 నుంచి 23వ తేదీ వరకూ ఈ వేడుకలు జరుగుతాయన్నారు. ప్రతి రోజూ ఉదయం శ్రీ కృష్ణుని పూజ, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తి పాటలు, ఆధ్యాత్మిక నాటికలు నిర్వహిస్తామన్నారు. 23న మధ్యాహ్నం శ్రీ కృష్ణుని ఉత్సవ ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. అలాగే గోపాల కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 15న పాండురంగస్వామి దేవాలయం నుంచి శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహ ఊరేగింపు నిర్వహిస్తామని ఆ సమితి అధ్య క్షుడు రాముడుయాదవ్ పేర్కొన్నారు. యాదవులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ వేడుకలను జయప్రదం చేయాలన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన సదస్సు


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్

గుంతకల్లురూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్‌పై నాగసముద్రం, వీకే చెరువు గ్రామాలలో శుక్రవారం ఎంపీడీఓ శంకర్ పర్యటించి గ్రామస్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కింద మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డను నిర్మించుకోవడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. మరుగుదొడ్లను నిర్మించుకునే లబ్ధిదారులకు వెంటనే రూ. 15వేల బిల్లులను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దత్తు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చైనా వస్తువులు బహిష్కరిద్దాం : ఏబీవీపీ


ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

గుంతకల్లుటౌన్: చైనా వస్తువులు బహిష్కరించి, భారత్‌ను రక్షించుకుందామని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగార్జున పేర్కొన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 90 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి చైనా ప్రయత్నిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌డీ జిల్లా కో-కన్వీనర్ హనుమంతు, ఏబీవీపీ నగర కార్యదర్శి వీర శేఖర్, నాయకులు ప్రవీన్, మహేంద్ర, రాజశేఖర్, మహేష్, రఘు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా వెంకటేశ్

గుంతకల్లురూరల్: గుంతకల్లు పట్టణానికి చెందిన గుమ్మనూరు వెంకటేశ్‌ను వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఎంపిక చేసినట్లు స్థానిక మార్కెట్‌యార్డు కార్యదర్శి కే నారాయణస్వామి పేర్కొన్నారు. గుంటూరు కమిషనర్ అండ్ మార్కెటింగ్ సంచాలకులు శ్యాముల్ ఆనందకుమార్ నుంచి వెలువడిన ఉత్తర్వుల మేరకు మార్కెట్‌యార్డు నూతన కమిటీ ఎంపికయిందన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం ఆయన విలేకరులకు నూతన కమిటీ వివరాలు వెల్లడించారు.

కమిటీ చైర్మన్‌గా గుమ్మనూరు వెంకటేశ్, వైస్‌చైర్మన్‌గా పాతకొత్తచెరువు మేకల శివయ్య, సభ్యులుగా లాలిరెడ్డి, చిన్నబాషా, కురబ శివయ్య, చిన్న బసయ్య, కాకర్ల చంద్రశేఖర్, బావిగడ్డ ఖాజామోద్దీన్, మస్తాన్ రెడ్డి, జయనాగపుల్లయ్య, మోహినీబాయి, భగవంతయ్యలు ఎంపికయ్యారన్నారు. త్వరలో ఎంపికైన మార్కెట్‌యార్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు.

రేపు రైతు సమస్యలపై సమావేశం

గుత్తి: జిల్లా సమగ్రాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో రైతు సమస్యలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా సమగ్రాభివృద్ధి సంస్థ మండల అధ్యక్షుడు పాలమూరి బాబయ్య, కార్యవర్గ కార్యదర్శి బావికొండ ఓబలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు వంద టీఎంసీల నీటిని ఇవ్వాలని, గుత్తి మండలంలోని చెరువులన్నింటినీ హంద్రీనీవా జలాలతో నింపాలన్న విషయా న్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దేశాయి రామి రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్, ఉపాధ్యక్షుడు సుధీర్‌రెడ్డితో పాటు పలువురు జిల్లా నాయకులు హాజరవుతున్నారన్నారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు దిడ్డికుంటకట్ట ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు

గుత్తి: పట్టణంలో కోటవీధిలో వెలసిన దిడ్డికుంట కట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రావణమాసం మూడవ శనివారాన్ని పురస్కరించుకుని స్వామివారికి పంచామృతాభిషేకం, క్షీరాభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చనలు, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామన్నారు.

'బూత్ కమిటీలదే కీలక పాత్ర'

గుంతకల్లు: ఎన్నికలు తరుముకువస్తున్న తరుణంలో గ్రామాలు, పట్టణంలోని వార్డుల్లోని బూత్ కమిటీ కన్వీన ర్లు, సభ్యుల పాత్ర అత్యంత కీలకంగా మారుతుందని వైసీపీ గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం హనుమేష్ నగర్‌లోని వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ క్రియాశీలక కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లీనరీ సమావేశంలో తమ నాయకుడు జగన్ ప్రకటించిన నవరత్నాల హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. సమావేశంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు వై సుధాకర్, గుత్తి పట్టణ కన్వీనరు హుసేన్‌పీరా, కౌన్సిలర్లు అహ్మద్ బాషా, రంగన్న, పోలేపల్లి మధు, నాగరత్న, నాయకులు జింకల రామాంజనేయులు, భీమలింగప్ప, చాముండేశ్వర్, మాజీ కౌన్సిలర్లు సుంకప్ప, విద్యారాణి, మైనార్టీ పట్టణాధ్యక్షుడు జమీర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వై వెంకటరామిరెడ్డి

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

గుంతకల్లుటౌన్: స్థానిక తిలక్‌నగర్‌లోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని బీజేపీ నాయకురాళ్లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ ప్రీ ప్రైమరీ పాఠశాలలో అదనపు గదులను నిర్మించాలన్నారు. బాలిక చేతన కమిటీలను వేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకురాళ్లు శారద, జయమ్మ, శకుంతల, ఈరమ్మ, తదితరులు ఉన్నారు.

కుంటలకు జలకళ



వర్షం నీటితో నిండిన నీటి కుంటలు

పామిడి: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద తవ్విన నీటికుంటలకు ఇటీవల కురిసిన వర్షంతో జలకళ వచ్చింది. మండలంలోని అనుంపల్లి, ఓబుళాపురం, దేవరపల్లి, నీలూరు, ఎదురూరు తదితర గ్రామాల్లోని ఫారంపాండ్లు వర్షం నీటితో నిండిపోయాయి. ఈ నీటితో భూగర్భ జలాలు పెంపొందుతాయని ఆయా గ్రామాల రైతులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. అలాగే పశువులకు, జంతువులకు తాగునీటి సమస్య తీరిందన్నారు. పంటలు సాగుచేసింటే కుంటలో నిలిచిన నీటితో ఒకటి, రెండు రక్షక తడులకు దోహదపడేవన్నారు.

టిప్పర్ బోల్తా

ఉరవకొండ: మండలంలోని నిబంగళ్లు సమీపంలో శుక్రవారం అదుపు తప్పి టిప్పర్ బోల్తాపడింది. నింబగళ్లు సమీపంలోని కాలువ పనులకు టిప్పర్ కంకర లోడ్‌తో వెళ్తుండగా అదుపు తప్పి పల్టీకొట్టింది. దీంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు గాయపడిన అతన్ని ఆసుపత్రికి తరలించారు.

పాఠశాలకు ఎల్‌ఈడీ టీవీ వితరణ



స్కూల్‌కు టీవీని అందజేస్తున్న హెచ్‌ఎం

గుత్తిరూరల్: మండలంలోని మాముడూరు ప్రాథమికోన్నత పాఠశాలకు హెచ్‌ఎం మునిరాబేగం ఎల్‌ఈడీ టీవీని అందజేశారు. హెచ్‌ఎం మునిరాబేగం బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచు తిమ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు క్రమ శిక్షణ నేర్పడంతో పాటు పాఠశాలకు మంచి పేరు తెచ్చి బదిలీపై వెళ్తున్న సమయంలో ఎల్‌ఈడీ టీవీ, కుర్చీలు, ఫ్యాన్లను అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మునిరాబేగంకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. పాఠశాల నూతన హెచ్‌ఎం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పది మంది బైండోవర్

పామిడి: మండలంలోని పీ కొండాపురం, జీ కొట్టాల, దేవరపల్లి, ఓబుళాపురం గ్రామాల్లో బెల్ట్‌షాపు నిర్వహకులను శుక్రవారం బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ రవి శంకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాలాజీరాజు ఎదుట వారిని హాజరుపరిచారు. ఆయా గ్రామాల్లో మద్యంను విక్రయిస్తే భారీగా అపరాధ రుసుంతో పాటు శిక్షను విధిస్తామని వారిని హెచ్చరించారు.

ఘనంగా గౌరీ నోము

పామిడి: పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అష్టోత్తర శతహరిద్రా శృంగ గౌరినోము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ మహిళలు ఈ నోము చేపట్టారు. 108 పసుపుకొమ్ములు, 108 గాజులు, పండ్లు, పసుపు, కుంకుమ అమ్మవారికి అప్పగించారు.

ఆదాయమున్నా అద్దె గదులే ..

- ఏటా రూ. లక్షల బాడుగ చెల్లింపు
- అయినా అరకొర వసతులే
- ఐసీడీఎస్ కార్యాలయ ప్రారంభానికి రాజకీయ గ్రహణం
- ఇదీ ప్రభుత్వ కార్యాలయాల దుస్థితి



ప్రారంభానికి నోచుకోని ఐసీడీఎస్ కార్యాలయం

గుత్తి: పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో అసౌకర్యాల మధ్య కొనసాగుతున్నాయి. దీంతో అద్దెల రూపంలో లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చవుతోంది. ఐసీడీఎస్ నూతన భవనం నిర్మించినా దాని ప్రారంభానికి రాజకీయ గ్రహణం పట్టడంతో అది నిరుపయోగంగా మారింది. నిత్యం ఆదాయం తెచ్చిపెట్టె ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం కూడా కొన్నేళ్లుగా అద్దె భవనంలో కొనసాగుతోంది. దీనికి ప్రతి ఏటా రూ. 30 వేలు చెల్లిస్తున్నారు. ఈ శాఖకు ఏటా రూ. 50 కోట్ల మేర ఆదాయం వస్తుంది. ఇంత ఆదాయం వస్తున్నా సొంతభవనం లేక పోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రాయల్టీలు, జరిమానాల రూపంలో ఆదాయం తెచ్చే భూగర్భ గనుల విజిలెన్స్ కార్యాలయానికి కూడా భవనం కరువైంది. పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో అద్దె భవనంలో ఈ కార్యాలయం కొనసాగుతోంది. సమగ్ర స్త్రీ శిశుసంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం కొత్తూరు కాలనీలో అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. దీంతో అద్దెభవనానికి ఏటా రూ. 60 వేల అద్దె చెల్లిస్తున్నారు. 2016-17 సంవత్సరంలో రూ. 5.54 కోట్ల మేరకు ఆదాయం తెచ్చినా సొంత భవనం లేక పోవడం గమనార్హం. కార్మికశాఖ కార్యాలయం పరిస్థితి కూడా ఇదే. ఈ శాఖకు ఇక్కడ ఏటా రూ. 12 వేలకు పైగా అద్దె చెల్లిస్తున్నారు. ఈ శాఖకు లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికి సొంత భవనం లేదు. ఈ కార్యాలయాల నిర్వహణకు ప్రభుత్వానికి లక్షల రూపాయల భారం పడుతోంది. ఏటా చెల్లిస్తున్న అద్దెలతో సొంత కార్యాలయాలు నిర్మించవచ్చునన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఐసీడీఎస్ భవనం ప్రారంభానికి రాజకీయ గ్రహణం



అద్దె భవనంలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం

అద్దె భవనంలో నడుస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో రూ. 53 లక్షల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో వ్యవసాయ కార్యాలయం వద్ద నూతన భవనాన్ని నిర్మించారు. కాంట్రాక్టర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి సంబంధిత ప్రాజెక్టు అధికారికి స్వాధీ నం చేశారు. అయితే ఆభవనంలో చేరేందుకు రాజకీయ అడ్డంకులు ఎదురవడంతో అద్దె భవనంలో కొనసాగుతోంది. ప్రాజెక్టు సమావేశాలు మార్కెట్ యార్డులో నిర్వహించుకుంటుంటారు. ఉన్నతాధికారులు స్పందించి భవనాన్ని ప్రారంభించి అంగన్‌వాడీ కార్యకర్తల ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం : సుగుణమ్మ, సీడీపీఓ

నూతనంగా నిర్మించిన ప్రాజెక్టు కార్యాలయ భవనాన్ని మాకు స్వాధీన పరిచారు. కొన్ని ఇబ్బందుల కారణంగా ప్రారంభించ లేకపోయాము. ఇబ్బందులు తొలగాయి. త్వరలోనే ప్రారంభిస్తాం.

స్థలం కోసం ప్రతిపాదనలు పంపాము : రాజశేఖర్ గౌడ్, ఎక్సైజ్ సీఐ

ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధి కారులను పలుమార్లు ప్రతిపాదనలు పంపిచాం. స్థలం చూపక పోవడంతో అద్దెభవనంలో కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంది.

సొంత భవనం ఉంటేనే బాగుంటుంది : ప్రతాప్‌రెడ్డి, విజిలెన్స్ ఏడీ

అద్దె భవనాల్లో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. సొంత భవనాలు ఉంటే బాగుంటుంది. భూగర్భ విజిలెన్స్ ఏడీ కార్యాలయానికి భవనం చాలా అవసరం. రాష్ట్రంలో అందరికంటే ఎక్కువగా మేమే ఆదాయాన్ని సమకూరుస్తున్నాం.

రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

విడపనకల్లు: మండలంలోని పెంచలపాడు గ్రామం వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విడపనకల్లు పోలీసులు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఏఎస్‌ఐ మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ పెంచలపాడు గ్రామం వద్ద 67వ జాతీయ రహదారికి మూడు రోడ్లు కలిసి ఉండటంతో రోడ్డు ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని దీంతో స్రీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామన్నారు.

పొలికి, పెంచలపాడు , గడేకల్లు గ్రా మం నుంచి వచ్చే రోడ్లు మూడు ఒకే చోట కలు స్తుండటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశామన్నారు.

'మహిళలు ఆర్థికంగా ఎదగాలి'

వజ్రకరూరు: మహిళలు ఆర్థికంగా ఎదగాలని పశు వైద్యాధికారిణి రాధాకుమారి పేర్కొన్నారు. స్థానిక జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శుక్రవారం మహిళా లబ్ధిదారులకు గేదెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐకేపీ సహకారంతో మహిళాలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. వజ్రకరూరు, కొనకొండ్ల గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు గేదెలను పంపిణీ చేశారు. వీటిని హర్యానా నుంచి దిగుమతి చేశామన్నారు. గేదె పాలతో కుటుంబాలను పోషించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో గుత్తి పశు వైద్యాధికారి దీపక్, సిబ్బంది, బద్రునాయక్, తదిత రులు పాల్గొన్నారు.

కందకాల పనులు పరిశీలించిన జాయింట్ కమిషనర్



పనులు పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్

కూడేరు : మండలంలోని కమ్మూరు గ్రామ సమీపంలోని కొండల్లో జరిగిన కందకాల పనులను గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ శివ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగ కూలీలతో పనులు, బిల్లుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఉపాధి బిల్లులు సక్రమంగా అందలేదని పలువురు కూలీలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వారం రోజుల్లో పెండింగ్ బిల్లులు మంజూరు అవుతాయని చెప్పారు. వాటర్‌షెడ్ కింద జరుగుతున్న కందకాల పనులు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. కందకాల మధ్యలో చెట్లు పెంచాలన్నారు. వర్షాలు కురవాలంటే చెట్లు ఖచ్చితంగా పెంచాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ పీఓ విజయ్‌కుమార్, పీఓ రామయ్య శెట్టి, టీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలి

ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కమాండర్ జీబీ రష్మీ

కూడేరు : ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలని... అప్పుడే కాలుష్య నివారణ సాధ్యమవుతుందని ఎన్‌సీసీ లెఫ్టినెంట్ డిప్యూటీ కమాండర్ జీబీ రష్మీ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... చెట్లు పెంచడం ఉద్యమంగా సాగాలన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులకు మొక్కల ఉపయోగాలు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వైవీ ఉషారాణి, ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరం ప్రహరీ కూల్చడం అమానుషం

గుంతకల్లుటౌన్: నిర్మాణంలో ఉన్న ప్రార్థనా మందిరం ప్రహరీ కూల్చడం అమానుషమని ముస్లిం ప్రజా హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడు ఎస్ మహబుబ్‌పీరా, అధ్యక్షుడు ఎస్‌ఎండీ అరిఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులనూ ఇవ్వకుండా ప్రహరీని మున్సిపాలిటీ సిబ్బంది కూల్చివేయడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే ప్రహరీని నిర్మించాలన్నారు. మత సమస్యలు, ముస్లింలపై నిరాధారణ ఆరోపణలు చేయడం బీజేపీ నాయకులు మానుకోవాలని హితవుపలికారు. అన్యమత సంబంధ ఆరోపణలు చేయడం మైనారిటీలపై దాడితో సమానమని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ చంద్రశేఖర్, ఏఈలు మహబూబ్‌బాషా, రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రతి నెల రెండో శనివారం పట్టణ పరిధిలోని మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతులు ఉంటాయని ఇందులో భాగంగానే విద్యుత్ సరఫరాలో అంతరాయమన్నారు. వర్షాకాలంలో లైన్ ట్రిప్ కాకుండా లైన్లకింద ఉండే చెట్లకొమ్మలు తొలగించి, ఇతర మరమ్మతులు చేపడతామన్నారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

మెప్మాలో ప్రక్షాళనకు రంగం సిద్ధం..!

పట్టణ నూతన సమాఖ్య కమిటీ ఎంపికకు ఏర్పాట్లు ?

హిందూపురం: పురపాలకంలోని మెప్మా విభాగంలో ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. ఎన్నో ఏళ్ల ఏక ఛత్రాధిపత్యానికి చెక్‌పెట్టి కొత్త పట్టణ, వార్డు కమిటీ ఎంపిక చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల పట్టణ సమాఖ్య, ఎస్‌ఓలపై ఆరోపణలు వచ్చాయి. దీంతో కొత్త కమిటీలను ఎంపిక చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. అయితే పాత సభ్యులతోనే కొనసాగించేందుకు మున్సిపల్, మెప్మా అధికారులు, ప్రజాప్రతినిధులు కసరత్తు ప్రారంభించారు. ఇందు లో భాగంగా మహిళ సంఘాలను సమావేశపరిచి కొత్త కమిటీల ఎంపికకు సన్నాహాలు చేస్తున్నారు. పట్టణంలో 2032 మహిళ సంఘాలు ఉండగా 79 గ్రామ సమైక్యలతోపాటు తెలుగుతల్లి పట్టణ మహిళ సమైక్య సంఘం కొనసాగుతోంది. ఈ పట్టణ సమాఖ్యను ఎంపిక చేసి ఎనిమిదేళ్లు దాటినా కొత్త కమిటీలను ఎంపిక చేయకుండా మెప్మాలోని కొందరు అధికారులు తొక్కిపెట్టిన సంగతి తెలి సిందే. ఇటీవలే మెప్మాలో పనిచేస్తున్న కొందరు అధికా రులు బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సమాఖ్య, ఎస్‌ఓలగా చెలమణి అవుతున్న వారి అక్రమాలు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రతి రెండేళ్లకోసారి పట్టణ, వార్డు సమైక్య సంఘాల ఎన్నిక నిర్వహించాలనే నిబంధనలున్నాయి. అయితే ఈ ఎన్నికలు నిర్వహించకుండా పట్టణ సమైక్య ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల మహిళా సంఘాలకు అందించే బ్యాంకు రుణాల్లో కొందరు మహిళా సంఘాల సభ్యులను బెదిరించి భారీగా తమ చేతివాటం ప్రద ర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు లక్షలాది రూపాయలు వెనుకేసుకున్నట్లు మున్సిపల్ పాలక వర్గానికి ఫిర్యాదులు అందాయి. వీటికి తోడు మెప్మాలో పనిచేస్తున్న సోషల్ ఆర్గనైజర్ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ మహిళ సంఘాల నుంచి ప్రతి పనికి వసూళ్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ విభాగంపై దృష్టిపెట్టిన మున్సిపల్ పాలక వర్గం, అధికారులు ప్రక్షాళన చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే మెప్మాలో కాంట్రాక్టు ఎస్‌ఓలుగా చెలామణి అవుతున్న ఐదుగురికి జూన్ నుంచి వేతనాలు ఇవ్వడం నిలిపివేశారు. అదే విధంగా ఎస్‌ఓలకు గ్రామైక్య సం ఘాలతో ఎటువంటి సంబంధం లేదని పలు బ్యాంకు అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. అయినా తమ ఆధిపత్యాన్ని తగ్గించకుండా రెండు నెలలుగా మెప్మాలో ఎస్‌ఓలు పని చేయడం చర్చనీయాంశమైంది. ఈ నెల 15 తరువాత పట్టణంలోని మహిళా సంఘా లన్నిటిని సమావేశం పరిచి పాత వార్డు, పట్టణ సమాఖ్యలకు చెక్‌పెట్టి కొత్త సమైక్యను ఎంపిక చేసేం దుకు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై మున్సిపల్ మెప్మా అధికారి సుబ్బరాయుడు స్పందిస్తూ త్వరలో నిబంధన ప్రకారం పట్టణంలోని మహిళా సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించి కొత్త వార్డు, గ్రామైక్యలను ఎంపిక చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

లోకల్ గైడ్


localguide

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.270.00, (బైవోల్టీన్) 310.00,గరిష్ఠం(సీబీ)380.00,(బైవోల్టీన్) 445.00, సగటు (సీబీ) 330.00, (బైవోల్టీన్) 374.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు** - ఫిదా, **గురునాథ్**- గౌతమ్‌నంద, **అమృత్** - దండుపాళ్యం
లక్ష్మి - దువ్వాడ జగన్నాథం, **బాలాజీ** - స్పైడర్‌మెన్

మహారాష్ట్ర అదనపు డీజీపీకి ఘనస్వాగతం



స్వాగతం పలుకుతున్న బలిజసంఘం నాయకులు

చిలమత్తూరు : మహారాష్ట్ర అదనపు డీజీపీ, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణకు మండలంలోని కొడికొండ చెక్‌పోస్టులో శుక్రవారం ఉదయం బలిజ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. హిందూపురంలోని వివేకానంద, మిలీనియం పాఠశాలల ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు లక్ష్మీనారాయణ శుక్రవారం బెంగళూరు నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మార్గమధ్యంలో కొడికొండ చెక్‌పోస్టులోని పర్యాటక రెస్టారెంట్ వద్ద బలిజ సంఘాల నాయకులు లక్ష్మీనారాయణకు పూలమాలలువేసి శాలువకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరానికి చెందిన రాయల్ యువమోర్చ అధ్యక్షుడు రమేష్, మహేష్, వెంకటరాముడు, మురళి, నాగరాజు, గోరంట్ల చెందిన పులేరు హరి, లక్ష్మీపతి, జగదీష్, ఈశ్వర్, స్థానిక బలిజ సంఘం నాయకులు ఎల్‌ఐసీ రమణ, ఎస్‌ఎల్‌వీ రమణ, అగ్గి శ్రీనివాసులు, మంజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



వివేకానంద పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులతో ఎంపీపీ హనోక్, ఎంఈఓ నాగరాజునాయక్

లేపాక్షి : ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా మండల పరిధిలోని వివేకానంద జిల్లాపరిషత్, పులమతి ఉన్నతపాఠశాలల్లో ఎనిమిది సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగ రాజునాయక్ అధ్యక్షతన శుక్రవారం వారికి ఆయా పాఠశాలల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ హనోక్ పాల్గొని వారిని పూలమాలలతో సన్మానించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మాతాశిశు సంక్షేమమే అంగన్‌వాడీల లక్ష్యం'



దోరణాలపల్లిలో అంగనవాడీ భవనం ప్రారంభిస్తున్న ఎంపీపీ నౌజియా

చిలమత్తూరు : మాతాశిశు సంక్షేమమే అంగనవాడీల లక్ష్యమని ఎంపీపీ నౌజియా పేర్కొన్నారు. మండలంలోని మరుసలపల్లి పంచాయతీ పరిధిలోని దోరణాలపల్లిలో పీఆర్, ఉపాధి నిధులు రూ.7.5 లక్షలతో నిర్మించిన అంగనవాడీ కేంద్ర భవనాన్ని శుక్రవారం ఎంపీపీ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు, చిన్న పిల్లలకు అంగనవాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ సూపర్‌వైజర్ పద్మజ, టీడీపీ నాయకులు అన్సార్‌అహ్మద్, బాబురెడ్డి, శ్రీరామ్‌నాయక్, మన్సూర్‌అహ్మద్, ఈశ్వరయ్య, పాపిరెడ్డి, రవి, బయప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన ఏడీఎంహెచ్‌ఓ



ఎంఆర్ వ్యాక్సిన్ వేసే తీరును పరిశీలిస్తున్న ఏడీఎంహెచ్‌ఓ పద్మావతి

లేపాక్షి : అడిషనల్ డీఎంహెచ్‌ఓ పద్మావతి స్థానిక ప్రభుత్వాసుపత్రిని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి ఓపీకి వచ్చిన రోగులను వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమయానికి వస్తున్నారా లేదా అని ఆరాతీశారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ కేంద్రాలను సందర్శించి పిల్లలకు వ్యాక్సిన్‌వేసే విధానాన్ని పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఎంత మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారో అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీదేవి, వైద్య సిబ్బంది గజేంద్రరెడ్డి, మల్లప్ప, ప్రసాద్, ఏఎన్‌ఎంలు, అంగనవాడీ సిబ్బంది ఉన్నారు.

పోలీస్ సేవలు వినియోగించుకోండి : సీఐ



అధ్యాపకులతో మాట్లాడుతున్న సీఐ మధుభూషణ్

హిందూపురం టౌన్: పట్టణ ప్రజలు పోలీస్ సేవలను వినియోగించుకోవాలని టూటౌన్ సీఐ మధుభూషణ్ సూచించారు. శుక్రవారం సప్తగిరి కళాశాలలో పోలీస్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఎవరైనా పట్టణ ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు పోలీసులు ప్రవేశపెట్టిన యాప్‌ను డౌన్‌లోడ్‌చేసుకుని సమాచారం అందించాలన్నారు. వారి ఇంటికి సీసీ కెమెరా ఏర్పాటు చేస్తామని దీన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనివల్ల దొంగతనాలు జరగడానికి ఆస్కారం ఉండదన్నారు. ఒక వేళ ఎవరైనా ప్రయత్నిస్తే సీసీ కెమెరాలో రికార్డ్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

గణపతిపల్లిలో రెవెన్యూ గ్రామసభలు

పరిగి : రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామసభలు శుక్రవారం మండల పరిధిలోని గణపతిపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఆర్ఐ హారతి, వీఆర్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించారు. అడంగల్, 1బీ, పాసుపుస్తకాల్లో తప్పులను సరిదిద్దారు.

చిలమత్తూరు : రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చాగలేరులో రెవెన్యూ సిబ్బంది గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసుపుస్తకం కోసం ఐదుగురు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీం సాబ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, బిలాల్, వీఆర్‌ఓ నరసింహులు పాల్గొన్నారు.

హిందూపురం రూరల్ : మండలంలోని చౌళూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగ శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. సభ విశిష్టతను హిందూపురం డిటీ ఫైనుద్దీన్ ప్రజలకు వివరించారు. రైతులు తన సమస్యలను ఈ సభల ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సర్పంచ్ పద్మావతమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి యోగా ఉచిత శిక్షణ తరగతులు

హిందూపురం అర్బన్: సత్యసాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో శనివారం నుంచి ధ్యాన, వైద్య, యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు హిందూపురం ధ్యాన మందిరం సభ్యులు తెలిపారు. అలాగే ఈ నెల 14 నుంచి 22 వరకు పట్ట ణంలో పలు చోట్ల ఉచిత ధ్యాన, యోగా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల వారు ఉదయం 5 నుంచి 7.30 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన
బుల్లితెర నటుడు మధు



ఆలయాన్ని సందర్శిస్తున్న నటుడు మధు, వైద్య సిబ్బంది

లేపాక్షి : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గాపాపనాశేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం బుల్లితెర నటుడు మధు సందర్శించారు. ఆలయంలోని శిల్పకళలను, ఏడుశిరస్సుల నాగేంద్రుడు, అర్థాంతరంగా ఆగిన కల్యాణమండపం, సీతాదేవిపాదం, వేలాడే స్తంభాన్ని పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి శిల్పకళలు లేపాక్షిలో ఉండటం మనం చేసుకున్న అదృష్టమన్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలను అందుకున్నారు. అలాగే అడిషనల్ డీఎంహెచ్ఓ పద్మావతి ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీదేవి, వైద్య సిబ్బంది గజేంద్రరెడ్డి, మల్లప్ప, ప్రసాద్ ఉన్నారు.

'శాస్త్రవేత్తల సేవలు అమోఘం'

హిందూపురం టౌన్: మన శాస్త్రవేత్తలు దేశానికి చేస్తున్న సేవలు అమోఘమని సప్తగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇస్రోకు చెందిన శాస్త్రవేత్తలు ఎన్ఎన్ మూర్తి, మురళీధర్, రంజిత్ భార్గవ్ కళాశాలకు విచ్చేశారు. ఈ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుపై ప్రిన్సిపాల్‌తో చర్చించారు. అనంతరం వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీర్లు, డాక్టర్లే కాకుండా శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు కూడా మొగ్గు చూపాలన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానం శాస్త్రవేత్తల వల్లే సాధ్యమన్నారు. శాటిలైట్లు, రాకెట్లు తయారుచేసే విధానంపై విద్యార్థులకు శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉపేంద్ర, అధ్యాపకులు మంజునాథ్, కవిత, రఫీక్, శ్రీనివాసరెడ్డి, మధుసుధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బోరు వేయనిదే కదలనీయం

హిందూపురం అర్బన్: బోరు వేయనిదే ఇక్కడ నుంచి బోరు లారీని కదలనీయమని 38వ వార్డు కౌన్సిలర్ రాధమ్మ, ముద్దిరెడ్డిపల్లి వాసులు భీష్మించారు. ఓ బోరులారీ శుక్రవారం సింగిరెడ్డిపల్లిలో బోరు వేసి హిందూపురానికి వెనుదిరిగింది. దానిని 38వ వార్డులో నిలిపివేశారు. వార్డులో నీటి ఎద్దడి నివారణకు బోరు వేలయాలని మున్సిపల్ శాఖకు విన్నవించామని, పాయింట్ ఏర్పాటు చేసి కూడా బోరు వేయకుండా వెళుతున్నారన్నారు. తమ వార్డులో బోరు వేయనిదే బోరు లారీని ఇక్కడ నుంచి కదలనీయమని రోడ్డుకు అడ్డంగా వాహనాలు ఆపి, బైఠాయించి ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు అక్కడకు చేరుకుని... బోరు వేసేలా మున్సినపల్ అధికారులతో మాట్లాడుతామని చెప్పడంతో శాంతించారు.

ఆల్మట్టి నుంచి కృష్ణాజలాలు విడుదల చేయాలి

చిలమత్తూరు : ఆల్మట్టి డ్యామ్ నుంచి కృష్ణా జలాలను కిందకు విడుదల చేయాలని కర్ణాటక రాష్ట్రం నీటిపారుదల, న్యాయశాఖల మంత్రి టీడీ జయచంద్రను స్థానిక వైసీపీ నాయకులు కోరారు. మంత్రి జయచంద్ర శుక్రవారం సాయంత్రం బెంగళూరు నుంచి కారులో రాయచూరుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మార్గమధ్యంలో కొడికొండ చెక్‌పోస్టులో వైసీపీ నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు నరసింహారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మద్దిపి లక్ష్మీనారాయణ, నాగభూషణాచారి, రంగారెడ్డి తదితరులు కర్ణాటక మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం సమర్పించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా రాయలసీమలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. కృష్ణానదిలో నీరు అడుగంటాయన్నారు. అందువల్ల ఆల్మట్టీ డ్యామ్ నుంచి కృష్ణానది జలాలను శ్రీశైలం జలాశయానికి విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు.

వర్షం రాకతో రైతుల్లో హర్షం



లేపాక్షిలో కాలువలో చేరిన వర్షపు నీరు





సాలు దున్నుతున్న రైతన్న, విత్తుతున్న మహిళ

లేపాక్షి : మండల కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి పొలాలు, వంకలు, వాగులు చెక్‌డ్యామ్‌లు, నీటి కుంటలు జలమయమయ్యాయి. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఫారంపాండ్లు నీటితో కళకళలాడుతున్నాయి. దీంతో భూగర్భజలాలు పెరి గి బోరుబావులు రీచార్జ్ అవుతాయని రైతులు ఆశాభావం వ్య క్తం చేస్తున్నారు. మండలంలోని కల్లూరు, కొండూరు, శిరివరం, కంచిసముద్రం గ్రామాల్లో నిర్మించిన ఫారంపాండ్లు నీటితో నిండాయి.

ప్రత్యామ్నాయ పంటల సాగు

హిందూపురం రూరల్ : రాత్రి కురిసిన వర్షాలు రైతన్నల్లో కాస్తంత ఆనందాన్ని నింపాయి. ఇప్పటికే తమ పొలాలను దున్ని దుక్కిచేసి ఇంతకాలం వర్షం కోసం ఎదురుచూసిన రైతులు ప్రస్తుతం కురిసిన వర్షాలకు పొలాల బాటపట్టి అనువైన పంటలైన మొక్కజొన్న, ఉలవ, తదితర పంటలు విత్తే ఏర్పాట్లు సమకూర్చుకుంటున్నారు.

ప్రమాదపు అంచున రహదారి, కల్వర్టు

హిందూపురం రూరల్ : హిందూపురం, కొండూరు రహదారిలో కగ్గల్లువద్ద రాత్రి కురిసిన వర్షాలకు కల్వర్టుకు సైడ్‌వాల్ లేకపోవడంతో రోడ్డు కోతకు గురైంది. దీంతో రాత్రి సమయంలో గమనించకుండా వెళ్తే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉదని అటుగా వెళ్లే వాహన చోదకులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే సంబంధిత శాఖాధికారులు స్పందించి సైడ్‌వాల్ ఏర్పాటుచేస్తే రోడ్డు కోతకు గురికాకుండా ఉంటుంది.



దెబ్బతిన్న కల్వర్టు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని మిలియనియం పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల చెర్మన్ బైసాని రాంప్రసాద్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన పాఠశాల ప్రారంభోత్సవానికి మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన పాఠశాలలో శిలాఫలకం ప్రారంభించి తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిద నమూనాలు పరిశీలించి వారితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు చాలా చురుగ్గా ఉన్నారని అభినందించారు. 5వ తరగతి విద్యార్థిని ధ్యేయ ఏర్పాటు చేసిన జాతీయ పతాకం చూసి విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా తదితర అంశాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



విద్యార్థిని ధ్యేయను అభినందిస్తున్న అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ

కార్యక్రమంలో ఎస్కే యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ రాజగోపాల్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, కౌన్సిలర్ రాంమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.





దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న విద్యార్థినులు, పిరమిడ్ ప్రదర్శనలో

ప్రధానోపాధ్యాయుల సమావేశం

చిలమత్తూరు : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సురేష్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 70మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, పారిశుధ్యం, తదితర అంశాల గురించి ఎంఈఓ వివరించారు.

దోమల నివారణకు ఫాగింగ్

చిలమత్తూరు : మండలంలోని మరుసలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వివిధ గ్రామాల్లో దోమల నివారణకు స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివానందనాయక్, స్థానిక సర్పంచ్ రామలక్ష్మమ్మ, గ్రామ కార్యదర్శి కెంచరాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

చిలమత్తూరు : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ శివానందనాయక్ పేర్కొన్నారు. మండలంలోని చాగలేరు పంచాయతీ పరిధిలోని పోతులపల్లిలో శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని ప్రసంగించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాస్కర్, ఏఎన్ఎం మేరీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు పాలపాటిదిన్నెలో ప్రత్యేక పూజలు

నల్లచెరువు : మండలంలోని పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాస మూడో శనివారం ఉత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు కదిరి నుంచి ప్రతి 15 నిమిషాలకు ఆర్టీసీ బస్సు సర్వీసు నడుపుతున్నట్లు వారు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

కదిరిలో గో సంరక్షణ ఏదీ..?

- నిత్యం ప్రమాదాల పాలవుతున్న ఆవులు
- రాత్రికి రాత్రే కనపడకుండా పోతున్న వైనం


ప్రధాన రహదారిలో అడ్డంగా పడుకున్న ఆవులు

కదిరిటౌన్ : మన దేశంలో గోవును ఎంతో పవిత్రంగా.. దైవంగా భావిస్తారు. గోమాతగా నిత్యం పూజిస్తారు. అయితే అటువంటి గోమాత కదిరిలో నిర్లక్ష్యానికి గురవుతోంది. సంరక్షణకు నోచుకోక రోడ్డు పాలైంది. పట్టణంలో రోడ్డుకు అడ్డంగా పడుకుని ప్రమాదాలకు గురవుతున్నాయి. వీటిలో కొన్ని చనిపోతున్నాయి. ఇదిలా ఉంటే కొందరు కాపు కాచి అవి ఆదమరచి ఉన్న సమయాల్లో వాటి కాళ్లకు గాయాలు చేస్తున్నారు. ఆ తరువాత రెండు, మూడు రోజుల్లోనే నడవలేని స్థితిలో ఉన్న వాటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రాత్రికి రాత్రే కబేళాలకు తరలిస్తున్నారు. ఇంత జరుగుతన్నా పోలీసు అధికారులు కానీ, నేతలు కానీ, ఆలయ అధికారులు కానీ పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

గోవుల సంరక్షణ చేపడతామంటూ.. పలువురు నేతలు ప్రతి రోజూ వాగ్దానాలు చేస్తున్నారు. గోసంరక్షణ జరుగక పోతే వినాశనమే అనే హెచ్చరికలు చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రస్తుతం కేంద్రంలో గోవుల సంరక్షణకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతోంది. వాటిని అందరూ ఆచరించి, గోసంరక్షణకు కంకణ బద్ధులు కావాలని పిలుపునిస్తోంది. గోవులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటోంది. అలాగే ఆర్ఎస్ఎస్ విశ్వహిందూపరిషత్ తదితర హిందూసంఘాలు గోసంరక్షణే పరమావధిగా మాట్లాడుతుంటారు. కానీ కదిరి పురవీధులలో కాళ్లు చాచుకుని పడి ఉన్న గోమాత మూగవేదనను వారెవరూ పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. కదిరి ప్రాంతంలో గోవులు ప్రతి రోజూ రోడ్డు పైన అడ్డంగా పడుకుంటున్నాయి. నిత్యం రద్దీగా ఉన్న ప్రాంతాల్లో తరచూ ప్రమాదాల పాలవున్నాయి. మరో వైపు కదిరి పట్టణంలో రాత్రికి రాత్రే గోవులను తరలించి మాంసంగా విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇంతజరుగుతుంటే వాటి సంరక్షణ పై మాట్లాడేవారు తీసుకుంటున్న చర్యలేమి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వారి మాటు సమావేశాలకే పరిమితమేమోనని ఎద్దేవా చేస్తున్నారు. గోవుల సంరక్షణ కోసం గతంలో గోశాలలు ఏర్పాటు చేశా రు. అవి ఇప్పుడు ఏమయ్యాయో తెలియదు కానీ.. ఆవులు మాత్రం పురవీధుల్లో, బస్టాండ్ ప్రాంతంలో, రోడ్డుపైన పడుకుని ఉంటున్నాయి. వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. కటారుపల్లిలో గోసంరక్షణకు రూ. 10 లక్షలతో భవనాలు నిర్మించారు. కానీ గోశాల ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గోసంరక్షణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయంపై ఆలయ ఈఓ వెంకటేశ్వరరెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా.... గోసంరక్షణ కోసం రూ. 10 లక్షలతో నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ఎన్‌డోన్మెంట్ కమిషనర్‌కు కూడా పంపామన్నారు. త్వరలోనే గోశాల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

లోకల్ గైడ్

localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.25, టమోటా 60, బెండ 42, బీరకాయ 35, కాకరకాయ 45, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 50, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - లై, **రాధిక** - నేనే రాజు నేనే మంత్రి
వేమల - ఫిదా , **మౌనిక** - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా శనివారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

సమష్టి కృషితో నష్టాలను అధిగమిద్దాం : డీఎం

కదిరిఅర్బన్ : సమష్టి కృషితో ఆర్టీసీ కదిరి డిపో నష్టాలను అధిగమిద్దామని డీఎం సూర్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం డీఎం కార్యాలయంలో కండెక్టర్లు, డ్రైవర్లు, కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోలో ప్రస్తుతం 108 బస్సు సర్వీసులలో 44 తెలుగు వెలుగు సర్వీసులకు జులై నెలలో రూ. 50 లక్షలు పైబడి నష్టం వచ్చిందన్నారు. కావున రాబోవు రోజుల్లో కండెక్టర్లు , డ్రైవర్లు ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి వారిని ఆర్టీసీ వైపు ఆకర్షితులు అయ్యేలా కృషి చేయాలన్నారు. నష్టాలు ఇలాగే కొనసాగితే సంస్థ మనుగడకే ప్రమాదకరమన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండెక్టర్లు పడుతున్న ఇబ్బందులను డీఎం దృష్టికి తీసుకొచ్చారు. కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, వార్షిక ఇంక్రిమెంట్‌లు ఎప్పటికప్పుడు అదే నెలలో వేయమని సూపరింటెండెంట్ హరిమోహన్‌కు సూచించారు. కార్మికులకు రావాల్సిన సౌకర్యాలు కల్పించమని ఆదేశించారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ హరిమోహన్, అకౌంటెంట్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎన్‌ఆర్ కళాశాలకు వాటర్ క్యాన్ల వితరణ

తనకల్లు : మండల కేంద్రంలోని శ్రీగోవిందు నరసింహారెడ్డి జూనియర్ కళాశాలకు రోటరీ క్లబ్ కదిరి శాఖ వారు పది తాగునీటి వాటర్ క్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రోటరీ క్లబ్ సభ్యుడు కరే మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో మంచినీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ ప్రశాంత్ రోటరీక్లబ్ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఈ విషయంపై స్పందించిన రోటరీ క్లబ్ కళాశాల విద్యార్థులకు వాటర్‌క్యాన్‌లను ఇవ్వడమే కాకుండా సంవత్సరం పొడవునా మంచినీటి కోసం అయ్యే ఖర్చులో సగ భాగం భరిస్తున్నట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధి రోటరీ క్లబ్ తరఫున తమ వంతు సహకారం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

కదిరిరూరల్: మండలంలోని పట్నం గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామాంజనేయులు, శ్రీనివాసులు, సాక్షరతాభారత్ కోఆర్డినేటర్ ప్రసాద్‌తో పాటు గ్రామస్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శంకర బాబు, కుళ్ళాయప్ప, మోహన్‌రెడ్డి, సిద్ధారెడ్డి, వెంకటేష్, హరినాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, బికారీ బేగం, నాగిరెడ్డిలను సన్మానించి జ్ఞాపికలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నాగరాజు, ఉపాధ్యాయులు నీల కంఠారెడ్డి, శ్రీనివాసులు, దివాకర్‌రెడ్డి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

మలాథిన్ పిచికారిని పరిశీలించిన డీఎంహెచ్ఓ

తనకల్లు : మండలంలోని రాచువారిపల్లి, గిరిజన సంక్షేమ వసతి గృహం, బీ.సీ బాలికల వసతి గృహం తదితర ప్రాంతాల్లో శుక్రవారం మలేరియా సబ్‌యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన మలాథిన్ ఫిచికారీ కార్యక్రమాన్ని డీఎంహెచ్ఓ వెంకటరమణ పరిశీలించారు. ఫిచికారీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మలాథిన్ ఫౌడర్ ఫిచికారీ వలన 45 రోజులు పాటు దోమలు ఇళ్లలోకి రావని తెలిపారు. తనకల్లులోని 30 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారి శశిధర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మలేరియా సబ్‌యూనిట్ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వారంలోగా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు : ఎంఈఓ

తనకల్లు : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఒక వారం రోజుల్లోగా ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తామని ఎంఈఓ ఖాసీం ఖాన్ పేర్కొన్నారు. ఇందుకోసం మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సీనియర్ ఉపాధ్యాయులతో శుక్రవారం ఎంఆర్‌సీ భవనంలో సమాలోచన నిర్వహించారు. మండలం నుంచి 19 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని, రిలీవర్‌లు రానందువలన నలుగురిని ఇప్పటి వరకు రిలీవ్ చేయలేదని తెలిపారు. మండలానికి 17 మంది ఉపాధ్యాయులు రావాల్సి ఉండగా.. 16 మంది ఇప్పటికే వచ్చి విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే ఫిర్యాదు చేయండి : ఎస్సై

కదిరిరూరల్ : ఎవరైనా ర్యాగింగ్ పాల్పడితే తమకు ఫిర్యాదు చేయాలని లేకపోతే 100 నంబరుకు ఫోన్ చేయాలని రూరల్ ఎస్సై వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం కదిరి రూరల్ మండలం మొటుకుపల్లి సమీపంలోని మునీశ్వరి డీఎడ్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ర్యాగింగ్ విషసంస్కృతిని వీడనాడాలని కోరారు. చోరీల నివారణకు పోలీసు శాఖ ప్రవేశపెట్టిన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ఉపయోగాలు, దాని వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ యాప్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు.

'వెంటనే బీమా సొమ్ము జమచేయాలి'

తనకల్లు : ప్రభుత్వం మండలానికి విడుదల చేసిన రూ. 11,59,71,647 బీమా సొమ్మును వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయా లని రైతు సంఘం నాయకులు రమణ, శివన్న, వెంకటరమణ తదితరులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన తనకల్లులోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు లక్షరూపాయల రుణానికి రూ. 3500 ఇన్సూరెన్స్ చెల్లించినట్లు గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఇన్సూరెన్స్‌ను తీసుకున్న రుణంతో కాకుండా తనఖా పెట్టిన భూమితో లెక్కించి హెక్టార్‌కు రూ. 13,161 మంజూరు చేయడం అన్యాయమని ఆక్రోశించారు. వెంటనే వాతావరణ బీమాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులతో పాటు రైతులు చంద్ర, వెంకటరమణ, రమణప్ప, పలువురు మండల రైతులు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పూడిక తొలగింపు

కదిరిటౌన్ : పట్టణంలోని ఐదో వార్డులో శుక్రవారం వార్డు కౌన్సిలర్ జగన్‌యాదవ్, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో జేసీబీ ద్వారా డ్రైనేజీలో నిండి ఉన్న పూడికను తొలగించారు. వేమారెడ్డిసర్కిల్, చైర్మన్ వీధిల్లోని డ్రైనేజీలో పూడిక పేరుకుపోవడంతో దోమలు పెరిగి, జ్వరాల బారిన పడుతున్నట్లు కౌన్సిలర్ దృష్టికి వచ్చింది. దీంతో ఆయన స్పందించి ఎక్స్‌కవేటర్ ద్వారా పూడికను తొలగించారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన

నల్లచెరువు : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని మండలంలోని ఓరువాయి గ్రామ పంచాయతీలో శుక్రవారం ఎంపీడీఓ మక్బుల్‌బాష లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఓరువాయి, చెరువువాండ్లపల్లి, కుమ్మరవాండ్లపల్లి, మల్లిరెడ్డిపల్లిల్లో ఎంపీడీఓ పర్యటించారు. లబ్ధిదారులతో మాట్లాడూతూ మరుగుదొడ్లులేని ప్రతి వ్యక్తికి నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. వెలుగు ఇన్‌చార్జ్ ఏసీ రవీం ద్ర పీ కొత్తపల్లి గ్రామంలో అవగాహన కల్పించారు. గ్రామాల్లోకి అధికారులు వచ్చారని తెలుసుకున్న ఉపాధి కూలీలు అక్కడికి వచ్చి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని నిలదీశారు. గతంలో మరుగుదొడ్ల నిర్మించు కున్నా.. ఇంత వరకు బిల్లులు రాలేదన్నారు. దీనిపై ఎంపీడీఓ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. వెలుగు సీసీ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వదంతులు నమ్మకండి

పిల్లల ప్రాణాలు కాపాడండి : ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సులో డీఎంహెచ్ఓ


పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న డీఎంహెచ్ఓ తదితరులు

కదిరిఅర్బన్ : పిల్లలను ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న మీజిల్స్, రుబెల్లా(ఎంఆర్) వ్యాక్సిన్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్న వదంతులను నమ్మకూడదని, ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్ వేయించి వారి ప్రాణాలను కాపాడాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ రాజేంద్రన్ అధ్యక్షతన ఎంఆర్ వ్యాక్సిన్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతో పాటు యూనిసెఫ్ ప్రతినిధి దిలీప్‌కుమార్ జహా, డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి మృతేష్ ప్రజ్ఞాన్, డీఐఓ పురుషోత్తం, మున్సిపల్ చైర్‌పర్సన్ సురియాబాను, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎన్ పర్వీన్‌బాను, తహసీల్దార్ పీవీ రమణ, మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎంఈఓ చెన్నక్రిష్ణ, వైద్యాధికారి డాక్టర్ ఎస్ఎం బాషాలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎంహెచ్ఓ మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా జబ్బులు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. రుబెల్లా సోకితే కంటి చూపు కోల్పోవడం పాటు గుండె జబ్బుకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. వ్యాధి బారిన పడిన మహిళలు గర్భవతులైతే పుట్టబోయే బిడ్డపై ప్రభావం ఉంటుందన్నారు. ఇలాంటి వాస్తవాలను గ్రహించకుండా సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని, వదంతులను నమ్ముతున్న కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించడానికి నిరాకరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అపోహలు వీడాలని పిలుపునిచ్చారు. ఎంఆర్ వ్యాక్సిన్ సురక్షితమైనదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అంగీకరించిందన్నారు. ఎవరికైనా ఎలాంటి అనుమానం ఉన్నా సమీపంలోని ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లతో నివృత్తి చేసుకోవచ్చన్నారు. అనంతరం 15ఏళ్లలోపు పిల్లలకు టీకాలు వేశారు.

ఏపీజీబీ బ్రాంచి మేనేజర్‌గా విజయగోపాల్



గాండ్లపెంట : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ గాండ్లపెంట బ్రాంచి మేనేజర్‌గా విజయ గోపాల్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం బ్యాంక్‌లో మేనేజర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. గతంలో డీ పప్పూరు నుంచి బదిలీ పై గాండ్లపెంటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్‌లో రైతులు పొందిన రుణాలు కానీ, మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. రైతులకు అందుబాటులో ఉంటామన్నారు.

'ప్రస్తుతం చిరుధాన్యాల సాగు మేలు'

కదిరిరూరల్ : ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో వేరుశనగ కంటే చిరుధాన్యాల సాగు పట్ల రైతులు మొగ్గుచూపాలని, ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తోందని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మా) పీడీ డాక్టర్ నాగన్న సూచించారు. కదిరి రూరల్ మండలం మల్లయ్యగారిపల్లిలో స్థానిక రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో సబ్సిడీపై చిరుధాన్యాల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రెడ్స్ అధ్యక్షురాలు భానుజ మాట్లాడుతూ కదిరి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, ఎగువపల్లి, ముత్యాలచెరువు గ్రామ పంచాయతీల రైతులకు సబ్సిడీపై చిరుధాన్యాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ కోఆర్డినేటర్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి భూములను నమోదు చేయాలని వినతి

కదిరిరూరల్ : మండల పరిధిలో ముత్యాలచెరువు గ్రామ పంచాయతీలోని ఐదు గ్రామాల్లో ఉన్న ఉమ్మడి భూములను నిషేదాజ్ఞల పుస్తకంలో నమోదు చేయాలని గ్రామ సర్పంచు లక్ష్మీరంగారెడ్డి శుక్రవారం స్థానిక తహసీల్దార్ పీవీ రమణకు వినతి పత్రాన్ని అందించారు. గ్రామాల పరిధిలో ఉన్న ఉమ్మడిభూముల వివరాలతో పాటు పంచాయతీ తీర్మానాన్ని, ఇతర పత్రాలను తహసీల్దార్‌కు అందజేశారు. ఇవే పత్రాలను ఆర్డీఓ కార్యాలయంలోనూ అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఓ చంద్రశేఖర్, ఎఫ్ఈఎస్ సంస్థ రిసోర్స్ పర్సన్ వీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎంపిక

కదిరిఅర్బన్ : ఆంధ్రప్రదేశ్ బీ సీ విద్యార్థి సంక్షేమ సంఘం కదిరి నియోజకవర్గ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సాయికుమార్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు దుర్గా ప్రసాద్‌యాదవ్, ఉపాధ్యక్షుడు చక్రధర్‌యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా భాస్కర్‌యాదవ్‌తో పాటు మరో 10 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

పాసుపుస్తకం , టైటిల్ డీడ్ పంపిణీ

కదిరిటౌన్ : ఎలక్ట్రానిక్ పట్టాదారు పాపుస్తకం, టైటిల్‌డీడ్‌ల జారీని కదిరి పట్టణంలో తహసీల్దార్ పీవీ రమణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గతంలో లాగా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, సమీపంలోని మీసేవా కేంద్రంలో కేవలం రూ. 25 చెల్లించి పదినిమిషాల వ్యవధిలో ఎలక్ట్రానిక్ పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కాటంబాబు, క్రిష్ణమూర్తి, వీఆర్ఓలు చంద్రశేఖర్, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పుతున్నాడు..మడమ తిప్పుతున్నాడు

మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న జగన్ : కందికుంట

కదిరి : ప్రతి సమావేశం, సభలోనూ మాట తప్పను...మడమ తిప్పను అంటూ బీరాలు పలికే వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇపుడు మాట తప్పుతూ... మడమ తిప్పుతున్నాడని టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఎద్దేవా చేశారు. ఆయన శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో అనంతపురం జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాల్లో బీసీ అభ్యర్థులకు టికెట్లు ఇస్తానని మాట ఇచ్చిన జగన్ ఆ తరువాత తన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకే సూట్‌కేస్‌లకు అమ్ముకున్నారని విమర్శించారు. ఇలా ఇచ్చిన మాట తప్పడంతో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అదేవిధంగా ప్రత్యేక హోదా పేరుతో దీక్షలు చేసి, ప్రత్యేక హోదా కోసం పార్లమెంటు సభ్యులతో రాజీనామా చేయిస్తానని బహిరంగ సభల్లో పదే పదే ప్రచారం చేసుకున్న జగన్ ఇపుడు ప్రత్యేక హోదా అన్న పదమే ఎత్తకుండా మడమ తిప్పేశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం రాజకీయాలు నడిపి, దేశంలోనే గుర్తింపు పొందిన నాయకుడన్నారు. ఆయన రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అలాంటి నాయకుడిని పట్టుకుని... మతిస్థిమితం కోల్పోయి రోజురోజుకూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్న జగన్ ప్రవర్తనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ జగన్‌కు గుణపాఠం చెబుతారన్నారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి ఉండదని ప్రజలు అర్థం చేసుకుంటన్నారన్నారు. నంద్యాల ఎన్నికల్లో ఆయనకు తగిన గుణపాఠం ఓటర్లే చెబుతారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ ఎన్‌సీకుంట మండల నాయకులు వెంకటనారాయణ, రామాంజులు, సీఎండీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలోమాట్లాడుతున్న కందికుంట

అవెన్యూ ప్లాంటేషన్ పనుల పరిశీలన

తనకల్లు : మండలంలోని తవళం గ్రామ పంచాయతీలో మండల సమాఖ్య ద్వారా చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్ పనులను ఎంపీడీఓ రమేష్‌బాబు, ఈఓఆర్‌డీ ఆదినారాయణ పరిశీలించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. మండలంలోని నారేవాండ్లపల్లిలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచు ఈశ్వరరెడ్డి , ఏపీఎం సూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల తనిఖీ

నల్లచెరువు : మండలంలోని స్థానిక వేమన ప్రాథమిక పాఠశాలను, చెరువువాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ తిరుపాల్‌నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేమన పాఠశాలలో పేర్లు నమోదు చేసుకుని , ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న 14 మంది విద్యార్థుల పేర్లను రిజిస్టర్ నుంచి తొలగించారు. అనంతరం చెరువువాండ్లపల్లి పాఠశాలలో ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు మధ్యాహ్నం భోజనం పథకం వివరాలు నమోదు చేయకపోవడంపై ప్రధానోపాధ్యాయుడు శంకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.



వరలక్ష్మి ప్రతిమను అలంకరించిన దృశ్యం

లక్ష్మీ రావే మా ఇంటికి..!

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

కదిరి : స్థానిక రాజేంద్ర ప్రసాద్ వీధిలో శ్రావణ మాస శుక్రవారం పురస్క రించుకుని వరలక్ష్మీవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. వీధిలో నివాసముంటున్న జగన్‌మోహన్‌రెడ్డి, రూప దంపతుల ఆధ్వర్యంలో వరలక్ష్మి ప్రతిమను కన్నుల పం డువగా అలంకరించి వీధి వాసులందరికీ ఆహ్వానం పలికి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం మహిళలకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ వేడుకను వీక్షించడానికి వీధి వాసులే కాకుండా పట్టణంలోని పలు వీధుల నుంచి మహిళలు తరలివచ్చారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



చిన్నారులకు అన్నప్రాసన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కదిరిటౌన్ : పట్టణంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఫైర్ స్టేషన్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేపట్టారు. అదే విధంగా అడపాలవీధి-1, 2 కేంద్రాల్లో సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణీలకు పసుపు, కుంకుమ, జాకెట్, తీపి పదార్థాలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు హరిప్రియ, సుమిత్ర, ఉమాదేవి, ఆయాలు శ్యామల, పార్వతి, మాహబూబ్బీ తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన పూల ధరలు

కొనుగోలు దారులతో కిటకిటలాడిన మండీ





కనకాంబరాలను కొనుగోలు చేస్తున్న దృశ్యం, ఇతర ప్రాంతాలకు తరలించడానికి చెండుమల్లె పూలను సిద్దంగా ఉంచిన దృశ్యం

కదిరిటౌన్ : పట్టణంలోని వేమారెడ్డి సర్కిల్‌లో ఉన్న పూల మండీ కొనుగోలు దారులతో కిటకిటలాడింది. వర్షాలు కురవడంతో పూల ధరలు తగ్గాయి. శ్రావణ శుక్రవారం కావడంతో పూలు కొనుగోలు చేయడానికి మహిళలు, కొనుగోలు దుకాణాల వద్ద భారీగా వచ్చారు. అలాగే శ్రావణ మూడో శనివారం కోసం చాలా మంది వ్యాపారులు ఇక్కడి మండీలోని దుకాణాల నుంచి పూలు కొనుగోలు చేసి బెంగళూరు, చైన్నె ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. ఇక్కడ తక్కువ ధరలకు కొనుగోలు చేసి, అక్కడ ఎక్కువ ధరలకు విక్ర యించేందుకు తీసుకెళ్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. ఇదిలాఉంటే కష్టపడి పండించిన పూలకు ధరలు తగ్గడంతో తాము నష్టపోతున్నట్లు రైతులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా పూలకు ధరలు తగ్గడంతో చాలా మంది కొనుగోలు చేయడానికి ఎగబడ్డారు. పూలు కొనుగోలు చేయడానికి వచ్చిన వారితో దుకాణాలు నిండిపోయాయి. మండీలో ధరలు ఇలా పలికాయి. కదిరి మల్లెలు కిలో రూ. 320, కనకాంబరం కిలో రూ. 280, చెండుమల్లె కిలో రూ. 30, గులాబీలు కిలో రూ. 120, లిల్లీఫ్లవర్ కిలో రూ. 220 ఉన్నట్లు వ్యాపారులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఎన్‌పికుంట: మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో నెలకొన్న ఓ స్థల వివాదం చినికి చినికి గాలివానగా మారింది. తనపై దాడి చేశారంటూ కాలనీకి చెందిన నీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే కాలనీకి చెందిన ఓబులేసుతో పాటు మరో ఇద్దరిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. కాగా ఈ కేసులో నిందితుడైన ఓబులేసు పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎస్సై వేధింపులు తాళలేకే తాను ఆత్మ హత్యాయత్నానికి పాల్పడినట్లు ఓబులేశు ఆరోపించాడు. కాగా ఓబులేశు పరిస్థితి విషమంగా ఉండటంతో తొలుత కదిరికి, ఆ తరువాత అనంతపురం ప్రభుత్వాసుప్రతికి తరలించారు.

విషజ్వరంతో యువకుడి మృతి

కదిరిరూరల్ : కదిరి రూరల్ మండలం ముత్యాలచెరువు గ్రామ పంచాయతీ వరిగిరెడ్డిపల్లి తండాకు చెందిన శివశంకర్‌నాయక్(30) విషజ్వరంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. వారం రోజులు గా జ్వరంతో బాధపడుతున్న ఇతడు కదిరి, అనంతపురంలలో చికిత్స పొందినా జ్వరం తగ్గకపోవడంతో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలో జ్వరాలు ప్రబలాయని , అధికారులు స్పందించి వైద్య శిబిరాన్ని నిర్వహించాలని గ్రామస్థులు కోరారు.

15లోపు ఐటీఐ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

మడకశిర టౌన్: మడకశిర రామకృష్ణ ఐటీఐ కళాశాలలో ప్రవేశం కోసం ఈ నెల 15లోపు దరఖాస్తులుచేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జే.నింగయ్య తెలిపారు. ఫిట్టర్, ఎలెక్ట్రిషన్, డీజిల్ మెకానిక్ తదితర కోర్సులలో ప్రవేశం పొందదలచిన విద్యార్థులు 15వతేది సాయంత్రం 5 గంటలలోపు కళాశాలలో సంప్రదించాలన్నారు. 10వ తరగతి పూర్తయిన విద్యార్థులు ఐటీఐలో ప్రవేశం పొందవచ్చన్నారు.

ఎమ్మెల్సీ కుమార్తె వివాహానికి ఆహ్వానం



నంజావధూతస్వామీజీని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ

అగళి: కర్ణాటక ప్రాంతం శిరతాలూకా పట్టనాయకనహళ్లి నంజావధూతస్వామీజీని శుక్రవారం ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ఈనెల 16న బెంగుళూరులో జరిగే తమ కుమార్తె వివాహానికి రావాలని ఆహ్వానిం చారు. మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లి ఆహ్వానపత్రికను అందజేశారు. నాయకులు, కార్యకర్తలకు ఆహ్వానాన్ని అందించారు.

హౌసింగ్ ఏఈగా హేమలత

మడకశిర రూరల్: హౌసింగ్‌శాఖ ఏఈగా హేమలత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న రామకృష్ణారెడ్డి అనంతపురానికి బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న హేమలత మడకశిరకు వచ్చారు. ఆమె శుక్రవారం టీడీపల్లి, కల్లుమర్రి గ్రా మాలలో పర్యటించి ఎన్టీఆర్ గృహాలను పరిశీలించారు.

35.2 మిమీల వర్షపాతం నమోదు

మడకశిర టౌన్: మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా గురు వారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. మడకశిర మం డలంలో 35.2 మిమీల వర్షపాతం నమో దైనట్లు తహసీల్దార్ హరిలాల్ నాయక్ తెలి పారు. వరుణుడు కరుణ చూపడంతో రైత న్నలు హర్షం వ్యక్తం చేశారు. కురిసిన వర్షాని కి చెక్‌డ్యాంలు, కుంటలు, ఫారంపాం డ్స్‌కు జలకళ సంతరించుకుంది.

గుండెపోటుతో వైటీ భాస్కర్‌రెడ్డి మృతి

మడకశిర టౌన్: మడకశిర మాజీ ఎమ్మెల్యే వైటీప్రభాకర్‌రెడ్డి సోదరుడు వైటీ భాస్కర్‌రెడ్డి(68) గురువారం గుండెపోటుతో మృతి చెందినట్లు న్యాయవాది గోవర్దన్ రెడ్డి తెలిపారు. బెంగుళూరులో ఇంటిలో ఉన్న సమయంలో గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించారని, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. హెచ్‌సీఎల్ బ్యాంకులో జనరల్ మేనేజరుగా భాస్కర్ విధులునిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందారు. శనివారం స్వగ్రామమైన వైబీ హళ్లిలో ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, న్యాయవాది తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్త మృతి

రొళ్ల: మండలంలోని కొడగార్లగుట్ట ఎస్సీ కాలనీకి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త హనుమక్క(33)శుక్రవారం మృతి చెందింది. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమె మృతి పట్ల తోటి అంగన్‌వాడీ కార్యకర్తలు సంతాపాన్ని తెలియజేశారు. మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

(అనంతపురం జిల్లాపరిషత్తు)

స్థానిక రామ్‌నగర్‌లోని బచ్‌పన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

మడకశిర అర్బన్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని సీడీపీఓ ఇందిరాదేవి పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని మడకశిర, అగళి,గుడి బండ,అమరాపురం మండ లాల్లో సీడీపీఓ ఇందిరాదేవి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు విస్తృతంగా తల్లిపాలవారోత్సవాలపై అవగా హన ర్యాలీ నిర్వహిం చారు. సీడీపీఓ మాట్లాడుతూ తల్లి ప్రస వించిన అరగంటలోపు బిడ్డకు పాలివ్వాలన్నారు. ముర్రుపాలు తాగడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఉండడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.

విస్తృతంగా తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



తల్లిపాల వారోత్సవాల ర్యాలీలో పాల్గొన్న సీడీపీఓ, అంగన్‌వాడీ కార్యకర్తలు

అనంతరం అంగన్‌వాడీ కేంద్రా లను సందర్శించి గర్భవతులు, బిడ్డల ఎత్తు, బరువును పరిశీ లించారు. కిశోరాబా లికలు, 6 నెలల నుంచి 3 సంవత్సరాలలోపు పిల్లలకు టేక్‌హోం కింద కోడి గుడ్లు అందజేశారు. ఎంఆర్ వ్యా క్సిన్ల కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ఐసీడీఎస్ పరిధిలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనాల పురోగతిని పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగాకు భారతదేశం పుట్టినిల్లు

మడకశిర టౌన్: నిజమైన ఆధ్యాత్మిక పాఠాలు ప్రపంచానికి అందించిన ఘనత భారతదేశానిదేనని ప్రపంచం అనుసరిస్తున్న యోగాకు భారతదేశం పుట్టినిల్లని బ్రిటన్‌కు చెందిన ఆంగ్ల అధ్యాపకురాలు జాయిస్‌ఫేవిర్ అన్నారు. శుక్రవారం మడకశిర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా సామాజిక సేవా సంస్థల మాస్టర్ ట్రైనర్ బ్రెండాన్ ఫెవి యర్, బ్రిటన్ విద్యార్థి అమిలియాతో కలిసి ఎన్ఎస్ఎస్, ఆంగ్ల విభాగం సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిట్టబండ ఆంజనేయ స్వామి ఆలయం లోప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిం చారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.సు బ్బయ్య, ఎన్ఎస్ఎస్ పీఓ రంగ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంగ్ల అధ్యాపకురాలు జాయిస్‌ఫేవిర్

మహిళా సంఘాల బలోపేతానికి కృషి



సమావేశంలో పాల్గొన్న మండల సమాఖ్య మహిళ సంఘు సభ్యులు

అమరాపురం: మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయను న్నట్లు ఏసీ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం లోని హేమామండల సమాఖ్య కార్యాలయంలో 15వ వార్షికోత్సవ సమా వేశాన్ని హేమామండల సమాఖ్య అధ్యక్షులు లక్ష్మీదేవి అధ్య క్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీ శ్రీదేవి, జిల్లామైక్రో ఫైనాన్స్ గ్రూప్ మేనేజరు శ్రీరాములు మా ట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. మండలానికి దాదాపు కోటిరూపాయల రుణాలు అందించి మహిళా సంఘాల బలోపే తానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏపీఎం ముత్యాలప్ప, మండల సమాఖ్య కార్యదర్శి జయ శీల, కోశాధి కారి రంగమ్మ, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి ఆర్థికసాయం



మడకశిర అర్బన్: మండలంలోని గౌడనహళ్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే విద్యార్థి హిందూపురం బాలయేసు కళాశా లలో డిగ్రీ చదువుతున్నాడు. ప్రమాదవశాత్తు కారు ప్రమాదంలో తలకు బలమైన గాయాలై విద్యార్థి అపస్మారక స్థితికి చేరుకు న్నాడు. పరిస్థితిని గమనించి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయ కులు విద్యార్థులచే రూ.59,150ల చందాలు సేకరించారు. ఈ మొత్తాన్ని సీఐ శుభకుమార్,ఎస్ఐ కేఎం లిం గన్న, ఎస్ఎఫ్ఐ నాయ కులు ఉమేష్‌ల చేతుల మీదుగా శుక్ర వారం శ్రీకాంత్ చికిత్సల కోసం అతని తల్లిదండ్రులకు అంద జేశారు. ఆర్థికసాయం అందిం చిన విద్యార్థులకు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి శ్రీకాంత్ తల్లిదం డ్రులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీటీసీలే జెండాను ఎగురవేయాలి

అమరాపురం: ఆగస్టు 15వతేదిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సంద ర్భంగా ప్రాథమిక పాఠశా లల్లో ఎంపీటీసీలచే జెండా ఆవిష్కరించేలా చూడాలని ప్ర ధానోపా ధ్యాయులకు ఎంఈఓ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా ఉన్నతాధి కారుల సూచనల మేరకు ప్రతి ప్రాథమిక పాఠశా లల్లో ఎంపీటీసీలు, ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీలచే జాతీయ జెండాను ఎగుర వేయాలన్నారు.

నిర్మాణ పనులు వేగవంతం చేయండి

మడకశిర రూరల్: అంగన్‌వాడీ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని సీడీపీఓ ఇందిరాదేవి పేర్కొన్నారు. శుక్రవారం సీ.కొడిగేపల్లి, నల్లనాయనిపల్లి గ్రామాల్లో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన నిర్మాణాలను పరిశీలించారు. మండల వ్యాప్తంగా సీ.కొడిగే పల్లి, నల్లనాయనపల్లి, ఏఆర్‌రొప్పం, ఛత్రం, దిగువ ఈచిలెడ్డి, గం గలవాయిపాళ్యం తదితర గ్రామాలలో పర్యటించి నిర్మాణాలను పరిశీలించారు. ఒక్కొక్కభవనం రూ.7 లక్షలతో నిర్మి స్తున్నట్లు తెలిపారు. సీడీపీఓ వెంట సూపర్‌వైజర్ తిరుపాల్ బాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

మడకశిర అర్బన్: పట్టణంలోని సరస్వతీ విద్యామందిరం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వరమహాలక్ష్మీవ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి విగ్రహానికి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి సరస్వతీ విద్యామందిరం జిల్లా కమిటీ అధ్యక్షుడు గోపాలక్రిష్ణ, స్కూల్ కమిటీ కార్యదర్శి పురుషోత్తం, హెచ్ఎం రామాంజమ్మ, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు పాల్గొని భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అం దించారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోండి

అమరాపురం: పాఠశాలలో స్థాయి నుంచే విద్యార్థినీ, విద్యార్థులు చవులతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకో వాలని స్కూల్ కమిటీ ఛైర్మన్ కవిత ఉగ్రనరసింహప్ప, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గౌడనకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచు రాధా చంద్రశేఖర్, ఉపాధ్యాయులు క్రిష్ణమూర్తి, నాగేంద్రప్ప, ఎంజా రప్ప, సుజాత, లక్ష్మీ పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

అమరాపురం: విధినిర్వహణలో అందించే మంచి సేలతోనే గుర్తింపు లభిస్తుందని వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు బసవలింగప్పకు వీడ్కోలు సభను ఏర్పాటుచేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వేశ్వర, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సీట్లు కేటాయించండి

గుడిబండ: అర్హులైన విద్యార్థినీ, విద్యా ర్థులందరికి గురుకుల రెసిడెన్షియల్ పాఠశా ల, కళాశాలలో సీట్లు కేటాయించాలని వైఎస్ ఆర్‌సీపీ నాయకులు జీబీ శివకుమార్, జీబీ కరుణాకర్, మాజీ సర్పంచు లక్కప్ప కోరా రు. శుక్రవారం గుడిబండ హాస్టల్‌ను సంద ర్శించారు. బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజతో సీట్ల భర్తీపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రూ.13.70 కోట్లతో రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

పావగడ: రూ.13.70 కోట్ల ఎమ్మెల్యే నిధులతో తాలూకాలోని వివిద గ్రామాల నుంచి పావగడ ప్రధాన రహదారి వరకు ఎమ్మెల్యే నిధులతో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే తిమ్మరాయప్ప భూమిపూజ చేశారు. మన ఊరు - మన రోడ్లు పథకం కింద ఈ రోడ్డుపనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. తాలూకాలోని 238 తాగునీటి కేంద్రాలను, 10వేల మందికి భాగ్యజ్యోతి పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. ఈసం దర్భంగా జడ్పీటీసీ సభ్యుడు వెంకటేష్, నాయకులు తిమ్మారెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

మడకశిర టౌన్: పట్టణ సమీపంలోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలు, కంపలు, చెత్తాచెదారం తొలగించారు. చెట్ల పొదల్లోని గడ్డి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ప్రిన్సిపాల్ శివకుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ గ్రామసభలు

కొత్తచెరువు : మండలంలోని మరకుంటపల్లిలో రైతుసేవలో రెవెన్యూ గ్రామసభలను అధికారులు శుక్ర వారం నిర్వహించారు. భూము లకు సంబం. దించిన 1బీ, పాసుపుస్తకాలతో పాటు వివిధ సమ స్యలపై గ్రా మసభల్లో ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ వసంతకుమార్ తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలకు 6, అడంగళ్‌లో మార్పుల కోసం 2 అర్జీలు వచ్చాయన్నారు. ఈకార్యక్ర మంలో సర్పంచ్ రమేశ్‌రెడ్డి, వీఆర్ఓ సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ఛేదిద్దాం : ఎంపీడీఓ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగరాజు

ఓబుళదేవరచెరువు : కలసికట్టుగా ఈ నెల 19 లోగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేద్దామని ఎంపీడీఓ కావలి నాగ రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాల యంలో ఆర్టీపీ సీఓలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చా లా చోట్ల అసంపూ ర్తిగా ఉన్న మరుగుదొడ్లను, నూత నంగా మంజూరు అయిన మరుగు దొడ్లను కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 19 లోగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఏపీ ఓ మంజుల, ఈసీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపం లేకుండా చూడండి


వస్త్రాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ బెస్త చలపతి

పుట్టపర్తి: విద్యార్థులకు అందించే పౌష్టికాహారంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ బెస్త చల పతి అధికారులకు సూచించారు. శుక్రవారం నగరపంచాయ తీ పరిధిలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడి సెంటర్‌లో విద్యా ర్థులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. దాత ప్రేమకు మార్ సహకారంతో 50 మంది విద్యార్థులకు వస్త్రాలు పంపి ణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కడియాల రాము, మా జీ జడ్పీటీసీ చెన్నకేశవులు, కన్వీ నర్ రామాంజినేయులు, కౌన్సిలర్ సుశీల, కమి షనర్ విజయ భాస్కర్‌రెడ్డి, సీడీపీఓ రేవతీజ్యోత్స్న, రామ్మోహన్ రెడ్డి, బాబు పాల్గొన్నారు.

విద్యార్థినులకు మినరల్ వాటర్

- సమస్యలను పరిష్కరిస్తాం.. ఎస్ఎస్ఏ పీఓ సుబ్రమణ్యం

ఓబుళదేవరచెరువు : స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఉప్పునీరు తాగునీరుగా సేవిస్తున్న విద్యార్థుల ఇబ్బందులపై ఆంధ్రజ్యోతిలో 10 న విద్యార్థులకు ఉప్పునీరే తాగునీరు అన్న కథనం ప్రచురితమైంది. దీని పై స్పందించిన ఎస్ఎస్ఏ పీఓ సుబ్రమణ్యం విద్యార్థులకు మినరల్ వాటర్ అందే విధంగా చర్యలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. మరుగుదొడ్ల గుంతలు చిన్నవిగా ఉండటంతో త్వరగా నిండి దుర్వాసన వెదజల్లుతోందని , ఆ విషయం పై సంబంధిత ఈఈ ని పంపించి ఎస్టిమేషన్ వేసి , రిపోర్ట్‌ను ఎస్‌పీడీ దృష్టికి తీసుకెళ్తామని ఎస్ఎస్ఏ పీఓ ఆంధ్రజ్యోతికి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 32 పాఠశాలలకు కాంపౌండ్‌వాల్స్ మంజూరు అయ్యాయని అందులో ఓడీసీ కూడా ఉందని అయితే బడ్జెట్‌లు లేకపోవడం వల్ల ఆలస్యం అవుతోందని, బడ్జెట్ రాగానే పనులు ప్రారంభిస్తాన్నారు.

వైద్యశాలకు మందుల వితరణ

బుక్కపట్నం: స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వైసీపీ నేత రమణారెడ్డి మందులను శుక్రవారం వితరణ చేశారు. రమ ణారెడ్డి మాట్లాడు తూ సీజనల్ వ్యాధుల దృష్ట్యా రోగులకు వైద్యం, మందులను అందించేలా తనవంతు సహకారంగా కొ రత మందులను వైద్యశాలకు అందించినట్లు తెలిపారు. దాతను డాక్టర్ సునీల్ అభినం దించారు. కార్యక్రమంలో వైసీ పీ నాయకులు పతంజలి, నాగభూ షణ, రవి, చెన్నప్ప, త్రి లోకరెడ్డి, రామాంజినేయులు, నాగభూషణ పాల్గొన్నారు.


మందులు పంపిణీ చేస్తున్న వైసీపీ నేత రమణారెడ్డి

మెరుగైన వైద్యసేవలు అందిస్తాం

సల్లావాండ్లపల్లిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి వెంకటరమణ



పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశిస్తూ.. సల్లవాండ్లపల్లిలో రోగులను పరామర్శిస్తున్న డీఎంహెచ్ఓ

ఓబుళదేవరచెరువు : జ్వరాల పట్ల ఆరోగ్య సిబ్బంది ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండి వారికి మెరుగైన సేవలు అందిం చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని సల్లావాండ్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తానే స్వయంగా ఆరోగ్య సిబ్బందితో ఇంటింటా తిరిగి జ్వరాలు, నొప్పులతో బాధ పడుతున్న రోగులకు పరామర్శించి వైద్యసే వలు అందించారు. చాలా మంది ఇళ్ళ చెంతనే మురికినీటి గుం తలు ఏర్పాటు చేసుకోవడంతో దో మలు ఉత్పత్తి అవుతు న్నా యని పేర్కొన్నారు. ఇళ్ళ వద్ద మురికినీటి కోసం ఇంకుడు గుం తలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కావలి నాగ రాజు, పంచాయతీ కార్యదర్శి ఎంపీ ప్రసాద్‌కు ఆదేశిం చా రు. రెండు రోజులలోగా ఇంకుడు గుంతలకు మార్కింగ్ వేసి , ము రికినీరు నిల్వ లేకుండా ఇంకుడు గుంతలో ఇంకిపోయేలా చర్య లు చేపట్టాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. అనం త రం డీఎంఅండ్‌హెచ్ఓ విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో జ్వ రాలు , నొప్పులు తగ్గే వరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తా మ ని, అవసరం అవుతే వైద్యాధికారి గ్రామంలో రెండు రోజు లకు ఒక మారు పర్యవేక్షించే విధంగా చర్యలు చేపడ తున్న ట్లు పేర్కొన్నారు. గ్రామంలో అందరి ఇళ్ళలో మలాథి యాన్ స్ప్రేచేశామని, దాగి ఉన్న దోమలు బయటకు వస్తాయన్నారు.

సిబ్బంది కొరత లేకుండా చూస్తాం..

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత ఉండటంతో రోగులు ఇబ్బందులు పడుతు న్నా రని ఆంధ్రజ్యోతి డీఎంఅండ్‌హెచ్ఓ దృష్టికి తీసుకెళ్ళగా దీని పై ఆయన స్పందించారు. వైద్యశాలలో రెగ్యులర్‌గా ఇద్దరు స్టాఫ్ నర్సులతో పాటు అదనంగా మరో వైద్యాధికారిని నియమి స్తు న్నట్లు ఆయన తెలిపారు. కొండకమర్లలో ప్రాథమిక ఉప కేం ద్రంలో వారానికి రెండు సార్లు వైద్యాధికారిని పంపి రోగులకు వైద్యసేవలు అందించాలని డీఎంఅండ్‌హెచ్ఓ దృష్టికి ఎంపీపీ ఇస్మాయిల్ తీసుకెళ్ళగా అందుకు ఆయన సానుకూలంగా స్పం దించారు. జిల్లా వ్యాప్తంగా 10 లక్షల మంది బాల , బాలికలకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 50 శా తం పూర్తి అయ్యిందని మిగిలిన వారికి సెప్టెంబర్ 8 లోపు పూ ర్తి చేస్తామన్నారు. ఇతనితో పాటు ఐడీఎస్‌పీ రామక్రిష్ణ, మ లేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, మలేరియా సిబ్బంది శశిధర్, లోకేశ్వరరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నాగార్జున రెడ్డి, ఎంపీహెచ్ఈఓ దేవలానాయక్, లాలేనాయక్, ఆరోగ్య కార్యకర్త మంజుల, ఎంపీపీ ఇస్మాయిల్, ఎంపీడీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పంటమార్పిడి వల్ల అధిక లాభాలు

బుక్కపట్నం: పంటమార్పిడితో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని ఏడీ గురుమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తకోట గ్రా మంలో పంటల సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈకా ర్యక్ర మంలో ఏడీ మాట్లాడుతూ...రైతులు ప్రకృతి వ్యవసా యానికి అను గుణంగా పంటలు సాగు చేయాలని, పంట మా ర్పిడితో వ్యాధులను నివారిస్తూ అధిక దిగుబడి పొంద వచ్చ న్నారు. కార్యక్రమంలో ఏఓ నటరాజ్, ఎంపీఈఓ సూర్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏడీ గురుమూర్తి

ప్రమాద మలుపులు..

అధికమవుతున్న వాహన ప్రమాదాలు.. టర్నింగ్‌ల్లోనూ లారీల అతివేగం
భయాందోళనకు గురవుతున్న కాలనీ వాసులు


రోడ్డు ప్రక్కకు దూసుకెళ్లిన లారీ


ఇళ్లలోకి దూసుకెళ్లకుండా రాళ్లను అడ్డుపెట్టిన దృశ్యం

ఓబుళదేవరచెరువు : మండలంలోని మిట్టపల్లి వద్ద ప్ర మాదకరమైన మలుపుతో ప్రజ లు భయాందోళనకు గురవు తున్నారు. ఇటీవల మలుపు వద్ద కంటైనర్ అదుపు తప్పి ఇళ్లలోకి చొచ్చుకు పోయింది. ఆ సమయంలో బయట నిద్రి స్తున్న వారికి తృటిలో ప్ర మాదం తప్పిం ది. లేకుంటే ప్రాణా లు గాలిలో కలసి పోయేవని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రమాద మలుపు వద్ద ప్రమాద సూచికలు ఉన్నప్పటికీ వేగ నియంత్రణ తక్కువగా ఉండటంతో ప్రమా దాలు తరచుగా జరుగుతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. రక్షణ కోసం కాలనీ వాసులు రోడ్డు ప్రక్కన రాళ్లను తోలించారు. అధికారులు స్పందించాలని వెంకటస్వామి, శ్రీరాములు, దస గిరి, గోవిందరెడ్డి, బాలరాజు , ముస్తఫా తదితరులు కోరారు.

సీఐగా రవికుమార్ బాధ్యతలు

కొత్తచెరువు: స్థానిక సీఐగా గుమ్మడి రవికు మార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో చిత్తూరుజిల్లా గం గవరం నుంచి కొత్తచెరువు సర్కిల్‌కు రవి కుమార్‌ను ఉన్నతాధికారులు నియమిం చా రు. ఈనేపథ్యంలో సీఐ బాధ్యతలు స్వీక రిం చడంతో సర్కిల్ పరిధిలోని కొత్తచెరువు, పుట్టపర్తిరూరల్, బుక్కపట్నం, గోరంట్ల ఎస్ ఐలు రాజశేఖర్‌రెడ్డి, ప్రసాద్, వెంకటేశ్వర్లు ఆయనను కలిశారు.

నేడు ఆదర్శపాఠశాల వసతి గృహం ప్రారంభం

పుట్టపర్తిరూరల్: మండలంలోని జగరా జుపల్లి ఆదర్శపాఠశాల వసతిగృహాన్ని మా జీమంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి శని వారం ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్ శుక్రవారం తెలిపారు. సుదూర ప్రాం తాల నుంచి విద్య కోసం వచ్చే విద్యార్థిను లకు ఈ వసతిగృహం ఎంతో ఉపయోగప డుతుందన్నారు.

పచ్చదనానికి పాటుపడతాం

పుట్టపర్తి: పచ్చదనంతో పలు ప్రయోజ నాలు, అందుకు మేము సైతం తోడ్పడతా మంటూ బీసీ ఐక్యవేదిక నాయకులు ముం దుకొచ్చారు. శుక్రవారం నాయకులు సామ కోటి ఆదినారాయణ, శివప్ప, రఘు, తిరుప తేంద్ర, సాయి, లక్ష్మీనారాయణ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్థానిక యనమలపల్లి గణేశ్‌సర్కిల్‌లో రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటారు.

విద్యార్థుల హాజరుశాతం పెంచాలి

బుక్కపట్నం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల హాజరుశాతాన్ని పెంచేలా ప్రతి ఉపా ధ్యాయుడు పనిచేయాలని సర్వశిక్షా అభి యాన్ ప్లానింగ్ కోఆర్డినేటర్ గోపాల్ నా యక్ తెలిపారు. మండలంలోని మారాల ప్రాథమిక, ఉన్నతపాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, విద్యా ర్థుల ప్రగతిపై ఆరా తీశారు. విద్యార్థులను పాఠశాలకు రప్పించేలా విద్యాబోధన చేయా లని ఉపాధ్యాయులకు సూచించారు.

పైపులు చోరీ

ఓబుళదేవరచెరువు (అమడగూరు) : మండలంలోని మహమ్మదాబాద్‌కు చెందిన కుంట్లపల్లి నరసింహులుకు చెందిన వ్యవ సాయ బోరు నీటి పైపులను గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి దొంగలించినట్లు తెలిపారు. సద్దపంటకు నీరు పారకట్టడానికి అమర్చిన 130 పైపుల్లో 50 పైపులు దొంగ లించుకుపోయారని, దీని విలువ రూ. 30 వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చే శారు. ఈ విషయాన్ని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సంకష్ట పూజలు

అనంతపురం టౌన్ : సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని శుక్రవారం సా యంత్రం నగరంలోని పలు ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. వేణుగోపాల్ నగర్‌లోని సద్గురు షిర్డిసాయి మందిరం ఆవరణలో గల గణనాథునికి వివిధరకాల పుష్పాలంకరణలు చేసి పూజలు గావిం చారు. అనంతరం భక్తాదులు సామూహికం గా సంకష్టహర వ్రతాలను ఆచరించారు.

ఎంఆర్ టీకాతో మెరుగైన ఆరోగ్యం

రాప్తాడు: మీజిల్స్, రూబెల్లా(ఎంఆర్) టీకాతో చిన్నారులు ఆరోగ్యంగా జీవిస్తారని సర్పంచ్ దగ్గుపాటి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం బండమీదపల్లి ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించి వైద్యసిబ్బందిచే విద్యార్థులకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పని సరిగా ఎంఆర్ టీకాలు వేయించాలన్నారు. పిల్లలకు టీకా వే యించడాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా స్వీకరించాలన్నారు. వైద్యసిబ్బంది బాధ్యతగా చిన్నారులందరికి టీకా వేసి ఆ రోగ్యాలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీమాలో కోత విధించడం అన్యాయం

కనగానపల్లి: వాతావరణ బీమాలో కోత విధించడం అన్యాయమని సీపీఐ రైతుసంఘం నాయకులు మహదేవ ఆరోపించారు. శుక్రవారం ఏట జగదీశ్‌ను కలిసి వాతావరణ బీమాలో రైతులకు జరిగిన అన్యాయంపై ఆయన వివరించారు. మండలంలో ఈ ఏడాది దాదాపు 12,500 మంది రైతులకు రూ.9.40 కోట్లు ఇది వరకే ప్రకటించడం జరిగిందన్నారు. అ యితే వ్యవసాయాధికారులు ప్రకటించిన మేరకు హెక్టారుకు రూ.4,971 రైతుకు అందాల్సి ఉండగా, రూ.3 వేలు చొప్పున మాత్రమే అందుతోందని ఆరోపించారు. దీంతో బీమా ప్రీమియం చెల్లించినప్పటికీ అటు ప్రభుత్వం, బీమా యాజమాన్యం రైతులను దగా చేసిందన్నారు. ప్రభు త్వం ప్రకటించిన మేరకు రైతులకు హెక్టారుకు రూ.4,971 చొప్పున అందించి న్యాయం చేయాలని ఆయన కోరారు.

గోపితోట నారాయణ, శేషయ్య పోరాటం మరువలేనివి

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గోపితోట నారాయణ, శేషయ్య పోరాటాలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట ఉద్యమంలో ప్రాణాలర్పించిన గోపితోట నారాయణ, శేషయ్యకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఓబిలేసు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మనోహర్, జిల్లా అధికార ప్రతినిధి ఓబుళమూర్తి, ఉపకార్యదర్శి విజయలక్ష్మి, నగర అధ్యక్షుడు బండి రవికుమార్, ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి మోహన్, ఉప కార్యదర్శి పరంధామ, రామాంజనేయులు పాల్గొన్నారు.

300 మందికి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ రిజిస్ట్రేషన్

ఆంధ్రజ్యోతి, అనంతపురం: తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు లూటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇళ్ల దొంగతనాలను కట్టడి చేసేందుకుగాను లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను జిల్లా పోలీసు యంత్రాంగం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రజల్లో ఆ మేరకు దానిపై చైతన్యం తెచ్చేందుకు టూ టౌన్ పోలీసులు శుక్రవారం శ్రీకారం చుట్టారు. సీఐ యల్లంరాజు ఆధ్వర్యంలో ఎస్‌ఐ శివగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసులు సిబ్బందితో కలిసి 300 మంది ఆండ్రాయిడ్ ఫోన్లలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేశారు. వారందరి వివరాలను ఎల్‌హెచ్‌ఎంఎస్‌లో రిజిస్ట్రేషన్ చేశారు. స్టేషన్ పరిధిలోని ఆదర్శనగర్, రెవెన్యూ కాలనీ, ఓబుల దేవనగర్, విద్యుత్ నగర్, అరవింద్‌నగర్, విద్యారణ్యనగర్, కల్యాణదుర్గం బైపాస్, పాపంపల్లిలలో నివాసముంటున్న 300 మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో ఉన్నారు.

టీడీపీ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న టీడీపీ మండల ఇన్‌చార్జి

రాప్తాడు: మండల కేంద్రంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను మండల ఇన్‌చార్జ్ మంత్రి పరిటాల సునీత సోదరుడు ధర్మవరపు మురళి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... త్వరితగతిన కార్యాలయం నిర్మాణం పూర్తి చేయాలని కూలీలకు సూచించారు. తద్వారా కార్యాలయంలో సమావేశాలు నిర్వహణకు అన్ని వసతులు ఉండేలా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి, టీడీపీ నాయకులు ధర్మవరపు మహేష్, ప్రసాద్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

చనిపోయిన వారికీ పింఛన్లు

-సామాజిక తనిఖీల్లో అక్రమాలు బహిర్గతం

రామగిరి: ఉపాధిహామీ పథకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై జరిగిన సామాజిక తనిఖీలో..చనిపోయిన వారికి పింఛన్లు ఇవ్వడం, మొక్కలు చనిపోయినా బిల్లులు అందించడం బహిర్గతమైంది. శుక్రవారం మండల కేంద్రమైన రామగిరిలోని షిరిడీసాయి ఆలయంలో ఉపాధిహామీ పథకం పనులు 2016, జూన్ నుంచి మే, 2017 వరకు జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీలు చేసిన వాటిపై ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధిహామీ పథకంలో 1563 పనులకు రూ.3,74,17,624, పింఛన్లు 4,118కి గానూ రూ.2,88,94,100 ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రధానంగా 11 పింఛన్లు చనిపోయిన వారికే అందించారు. సుమారు రూ.40 వేలు చనిపోయిన వారి పేరిట పంపిణీ చేయడంతో వాటిని తప్పనిసరిగా రికవరీ చేయాల్సిందేనని ఆదేశించారు. అంతేకాకుండా 140 మంది లబ్ధిదారులు 10 ఎకరాలకు పైగా భూమి ఉన్నా పింఛన్లు అందుతున్నాయని తనిఖీలో తేలింది. పంచాయతీరాజ్, ఎన్ఆర్ఈజీఎస్ కింద 24 పనులు జరగ్గా రూ.91,01,890లతో పనులు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో మొక్కలు నాటించగా దాదాపు 20-30 శాతం చనిపోయాయని, వీటిపై ఫిర్యాదు చేయగా వాటిని తిరిగి నాటించాలని సిబ్బంది ని ఆదేశించారు. సామాజిక తనిఖీలో రాష్ట్ర పరిశీలకుడు ఏడుకొండలు, పీడీ రవి, ఏపీడీ నీలిమ, విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్, ఎస్ఆర్‌పీ చెన్నకేశవులు, ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, ఎంపీడీఓ పూలనరసింహులు, డీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిపనులపై చర్చిస్తున్న అధికారులు

సక్రమంగా పనిచేయకపోతే చర్యలు

- సూపరింటెండెంట్ జగన్నాథ్

అనంతపురం వైద్యం : ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులందరూ రోగులకు తగిన వైద్యమందించాలని సూపరింటెండెంట్ జగన్నాథ్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన స్థానిక సర్వజనాస్పత్రిలోని వివిధ విభాగాల ఓపీలు, వార్డులలో రోగులకు అందించే వైద్యసేవలు.. తదితర సదుపాయాలను పరిశీలించారు. దీంతో కొన్ని వార్డులు, ఓపీల్లో ఫ్యాన్, లైట్లు సక్రమంగా లేకపోవడంతో తక్షణమే వాటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సిబ్బందికి ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులందరూ విధుల్లో సమయపాలన పాటించి రోగులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఏవరైన నిబంధనలకు విరుద్ధంగా విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ లలిత, డిప్యూటీ ఆర్ఎంఓలు విజయమ్మ, జమాల్ బాషా, శ్రీనివాస్‌శౌరి, మేనేజర్ శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎఫ్‌డీసీ రుణాల సంఖ్య పెంచాలి

-ఎస్సీ జన సంఘం రాష్ట్ర గౌరవసలహాదారుడు మల్లికార్జున

అనంతపురం సప్తగిరిసర్కిల్: నిరుద్యోగుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎస్ఎఫ్‌డీసీ రుణాల సంఖ్యను పెంచాలని ఎస్సీ జన సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుడు మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలోనే కరువులో జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. నిరుద్యోగులు వేలాది మంది ఉన్నారన్నారు. నిరుద్యోగుల కోసం ఎన్ఎస్ఎఫ్‌డీసీ రుణాలు 200 యూనిట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. ఈ ఋణాలు నిరుద్యోగులకు ఏ మాత్రం సరిపోవన్నారు.

ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఋణాల సంఖ్యను పెంచాలన్నా రు. అదే విధంగా రాష్ట్రంలోని దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, రాయలసీమ కన్వీనర్ రమేష్, నాయకులు శ్రీనివాసులు, వన్నూరప్ప, కుళ్లాయప్ప, అశోక్ పాల్గొన్నారు.

మాకొద్దీ టీచరమ్మ!

- పిల్లల్ని ఇళ్లకు తీసుకెళ్లిన తల్లిదండ్రులు

- ఆమెను బదిలీ చేసేవరకూ పంపమంటూ నిరసన

చెన్నేకొత్తపల్లి: పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించకుండా వారితో కలిసి ఆట్లాడుతున్న ఈ టీచరమ్మ మాకొద్దంటూ మండలంలోని నరసింగరాయునిపల్లి వాసులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రోజు కూడా సమయానికి బడికి వచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. గ్రామస్థులంతా శుక్రవారం బడి వద్దకు చేరుకుని తమ పిల్లల్ని ఇళ్లకు తీసుకెళ్లారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు టీచర్లు పనిచేస్తున్నారు. అందులో ఓ ఉపాధ్యాయురాలు సక్రమంగా పని చేయడం లేదంటూ కొన్నేళ్ల నుంచి గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మధ్యాహ్న భోజన సమయానికి పాఠశాలకు రావడం, కొద్దిసేపు పిల్లలతో ఆట్లాడటం, తిరిగి వెళ్లడం తప్ప ఆమె పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిన పాపాన పోలేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. చదువు చెప్పాల్సిన టీచరమ్మ ఇలా వ్యవహరిస్తే తమ పిల్లల భవిష్యత్తు ఏం కావాలని వారు ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని తమ పిల్లల్ని పాఠశాల నుంచి ఇంటికి తీసుకెళ్లా... టీచర్‌ను బదిలీ చేసే వరకు పిల్లల్ని బడికి పంపమని భీష్మించారు. ఈ విషయంపై విద్యాశాఖాధికా రులకు పలుమార్లు తెలియజేసినా ఏలాంటి స్పందన లేదన్నారు. 2014-15లో ఆమె ఇక్కడ పనిచేసిన సందర్భంలో ఒకసారి సస్పెండ్ అ య్యారని, అయినప్పటికీ మళ్లీ మా పాఠశాలకే పంపారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ మహ్మద్‌రఫీ పాఠశాలకు చేరుకుని గ్రామస్థులతో చర్చించారు. వారు శాంతించక పోవడంతో చివరికి ఎంఈఓ రాజశేఖర్ పాఠశాలకు చేరుకుని గ్రామస్థులు, తల్లిదండ్రులతో చర్చించారు. మా పిల్లలకు చదువు రావాలంటే మొ దట ఈ టీచర్‌ను బదిలీ చేయండని, అంతవరకు తాము పాఠశాలను కొనసాగనివ్వమని స్పష్టం చేశారు. దీంతో ఎంఈఓ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు.

పోలీస్‌స్టేషన్ సమీపంలో పిడుగుపాటు

కనగానపల్లి: మండల కేంద్రంలో గురువారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. కోనాపురం, మామిళ్లపల్లి, ముక్తాపురం తదితర గ్రామాల్లో చిన్నపాటి చెక్‌డ్యాంలు, కుంటల్లో వర్షపునీరు చేరింది. అయితే స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద పిడుగుపడటంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు. పోలీస్‌స్టేషన్ భవనం చాలా పాతది కావడంతో కూలుతుందేమోనని వారు ఆందోళనకు గురయ్యారు.

సకాలంలో యూనిఫాంలు అందించండి

కనగానపల్లి: యూనిఫాంలు తీసుకున్న ప్రధానోపాధ్యాయులు సకాలంలో వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాలని ఎంఈఓ అరుణమ్మ సూచించారు. ఈ ఏడాదికి సంబంధించి మండలంలోని 2,614 మంది విద్యార్థినీవిద్యార్థులకు రెండుజతల చొప్పున యూనిఫాంలు సిద్ధమయ్యాయన్నారు. వాటిని స్థానిక ఎమ్మార్సీలో ఆయా ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ పంపిణీ చేశారు. విద్యార్థులకు వెంటనే వీటిని అందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఆంజనేయులు, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయండి

కనగానపల్లి: మరుగుదొడ్లు మంజూరైన లబ్ధిదారులు వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం భానుకోట గ్రామంలో ఆయన పర్యటించి మరుగుదొడ్ల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. గ్రామానికి 328 మరుగుదొడ్లు మంజూరయ్యాయని, ఇప్పటి వరకు 70 మాత్రమే పూర్తి అయ్యాయమన్నారు. మిగిలిన వాటిని వెంటనే పూర్తి చేస్తే సకాలంలో బిల్లులు కూడా మంజూరు చేస్తామన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

కనగానపల్లి: మండలంలో పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. ఎలకుంట్ల, మామిళ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టడం జరిగింది. డ్రైనేజిలను శుభ్రం చేయడంతో పాటు అపరిశుభ్ర ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించారు. ఈఓఆర్‌డీ మమతాదేవి, కార్యదర్శులు పనులను పర్యవేక్షించారు.

ప్రత్యామ్నాయ జీవన ఇంధన వనరులను ఉపయోగించాలి

ఎస్కేయూ: అధిక జనాభా వల్ల ఇంధన కొరత ఏర్పడిందని... దీనిని ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ జీవన ఇంధనాలను విరివిగా వాడాలని ఎస్కేయూ బయోటెక్నాలజీ ఆచార్యుడు డా. మురళీధర్‌రావు పేర్కొన్నారు. కేంద్ర పెట్రోలియం శాఖ, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎస్కేయూ పూలే భవనంలో జీవన ఇంధన దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జేఎన్‌టీయూ మాజీ రిజిస్ట్రార్ హేమచంద్రారెడ్డి, హెచ్‌పీసీఎల్ మేనేజర్ వేణుమాధవ్ హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ.... జట్రోపా, వేరుశనగ, ఆముదం వంటి నూనెలు కొద్దిపాటి మార్పులతో జీవ ఇంధనాలుగా తయారవుతాయని తెలిపారు. 2030 సంవత్సరం నాటికి దాదాపు 60 శాతం జీవ ఇంధనాల వినియోగం వల్ల పెట్రోల్, డీజిల్ కొరత సమస్యను అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో శరత్‌చంద్రారెడ్డి, యాదయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి శింగనమల
శనివారం 12, ఆగస్టు 2017
13
శింగనమల | నార్పల | బుక్కరాయసముద్రం | గార్లదిన్నె | యల్లనూరు | పుట్లూరు

రేపు అగ్రిగోల్డ్ ఏజెంట్లతో సమావేశం

గార్లదిన్నె: స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో 13వ తేదీన అగ్రిగోల్డ్ ఖాతాదారులతో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల ఇన్‌చార్జి దస్తగిరి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంస్థ ద్వారా నిరుపేదలకు, వ్యాపారులకు ఉపాధి కల్పిస్తామని నమ్మించి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రులచే అగ్రిగోల్డ్‌ను ప్రారంభించారన్నారు. కోట్లాది రూపాయలు ఖాతాదారులకు చెల్లించకుండా టోకరావేసి బోర్డ్ తిప్పేశారన్నారు. దీనిపై చర్చించేదుకు ఏజెంట్లు, ఖాతాదారులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు తగవు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పుట్లూరు : నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై జగన్ చేసిన వ్యాఖ్యలు దారుణమని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ తండ్రి వయసున్న వ్యక్తిని, కాల్చి చంపమని, ఉరి తీయమని వ్యాఖ్యానించడం తగదన్నారు. రాజకీయాల్లో విలువలతో కూడిన విమర్శలు అందరికీ మేలుగుంటాయన్నారు. జగన్ దిగజారుడు మాటలే ఆ పార్టీ ఓటమికి నాంది పలుకుతుందన్నారు. అధికారంలోకి రాకముందే ఇలా ప్రవర్తిస్తుంటే వచ్చాక దౌర్జన్యాలు, హత్యలు ఎక్కువవుతాయన్నారు. సమావేశంలో నాయకులు ఆదినారాయణరెడ్డి, భక్తవత్సలనాయుడు, నరసింహులు పాల్గొన్నారు.

రేపు దుర్గాంజనేయస్వామి వద్ద ఆశ్లేషాబలి

శింగనమల : మండల కేంద్రంలోని చెరువు కట్టపై వెలసిన దుర్గాంజనేయస్వామి ఆలయం వద్ద ఆదివారం ఆశ్లేషా బలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

విద్యార్థులు సామాజిక సేవను అలవర్చుకోవాలి

శింగనమల : విద్యార్థులు సామాజిక సేవాలు అలవర్చుకోవాలని ఎస్ఐ హమీద్ ఖాన్ సూచించారు. శుక్రవారం ఆకులేడు పాఠశాల విద్యార్థులకు రెండు నోట్ పుస్తకాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్లేట్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

నార్పల : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ జయచంద్రారెడ్డి కోరారు. గ్రామాల్లో పేరుకుపోయిన అపరిశుభ్రత అన్న కథనం ఆంధ్రజ్యోతిలో ప్రచురితం కావడంతో ఆయన స్పందించారు. పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్థులు విష్వజ్వరాలబారిన పడకుండా ముందస్తుగానే గుంతలు పూడ్చివేసి, పేడదిబ్బలు తొలగించాలన్నారు. దోమలు నివారణకు ఫాగింగ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ సాల్మన్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంపీఈఓలు


మొక్కలు నాటుతున్న ఎంపీఈఓలు

పుట్లూరు : మండలకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీఈఓలు మొక్కలు నాటారు. కార్యాలయం ఆవరణలో 20 మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని సూచించారు. చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్క పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు రంగసురేష్, నాయుడు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

గార్లదిన్నె : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో శుక్రవారం రాత్రి విశ్వనాథ్ అనే యువకుడు విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం వెంటనే 108 వాహనం ద్వారా అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఉపాధి బిల్లులు త్వరలో మంజూరు : జాయింట్ కమిషనర్


రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్ శివప్రసాద్

గార్లదిన్నె: ఉపాధి బిల్లుల కోసం కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, త్వరలోనే మంజూరవుతాయని గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి పనులకు సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. మండలంలో ఎన్ని జాబ్‌కార్డులున్నాయి? ఎంతమంది పనులకు వెళుతున్నారని ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ విజయకుమార్, ఏపీడీ శైలాకుమారి, ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నార్పలలో : మండలంలోని గూగూడు, నార్పలలో శుక్రవారం ఎంపీడీఓ జయచంద్రారెడ్డి ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలకు అడిగిన చోట పనులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిల్లులు రోజుకు ఎంత పడుతున్నాయని, ఎన్ని రోజులకు బిల్లులు వస్తున్నాయని కూలీలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


గ్రామసభలో పాల్గొన్న అధికారులు, రైతులు

రైతు సేవలో రెవెన్యూ శాఖ

గార్లదిన్నె : మండల పరిధిలోని కొప్పలకొండ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలో 5 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో రైతులకు సంబంధించిన భూముల వివరాలు లేనివారు అర్జీలు ఇస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్మయి, వీఆర్ఓ పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలకేంద్రంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. గ్రామంలోని భూసమస్యలపై రికార్డుల్లో తేడాలు ఉన్నవాటికి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. సదస్సులో 4 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ చిరంజీవి, వీఆర్వో హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

గార్లదిన్నె: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆత్మకూరు రూరల్ సర్కిల్ సీఐ శివనారాయణస్వామి సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పలుగ్రామాల నుంచి ప్రజాప్రతినిధులను, గ్రామస్థులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసేవారు కమిటీగా ఏర్పడి తమ పేర్లను పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలన్నారు.

నార్పలలో : మండలంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ రాంప్రసాద్ సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకులతో మాట్లాడారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసుకునే వారు ఆ పరిధిలోని ఏడుగురితో ఉన్న కమిటీ వారు బాధ్యత తీసుకుని 20వ తేదీలోపు అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు రామచంద్రారెడ్డి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.


వినాయక ఉత్సవ సమితి సభ్యులతో మాట్లాడుతున్న సీఐ

రోగులకు అనుగుణంగా వైద్యసేవలు అందించాలి

శింగనమల : ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు అనుగుణంగా వైద్యసేవలు అందించాలని ఎంపీపీ అమృత వైద్యులకు సూచించారు. శుక్రవారం నిడదవాడ గ్రామంలో ఎంపీపీ చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రెండు వ్యాధులకు ఒకే టీకా అని ఎంఆర్ వ్యాక్సిన్‌ను 15 సంవత్సరాలలోపు పిల్లలకు వేయాలని, మెడికల్ సిబ్బంది ఏ ఒక్క పిల్లవాడిని వదలకూడదన్నారు. కార్యక్రమంలో శివప్రసాద్, త్రివేణి, బాలముని, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

జూలాకాల్వ (శింగనమల)లో : మండల వ్యాప్తంగా చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ రమణా నాయక్ సూచించారు. శుక్రవారం జూలాకాల్వ పాఠశాలలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ తిరుపాలు నాయక్, వెంకటరమణ, సరోజ, అశ్వర్థ, లక్ష్మీకుమారి, త్రివేణి, లక్ష్మీదేవి, కొండారెడ్డి, లింగే నాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ అమృత

ఇన్నోవా వాహనం చోరీ

బుక్కరాయసముద్రం : అనంతపురం పట్టణ శివార్లులోని బుక్కరాయసముద్రం గ్రామ పంచాయతీ అంబాభవానీ దేవాలయం వద్ద ఇంటి ముందున్న ఇన్నోవా వాహనాన్ని శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. సంఘటనకు సంబంధించి ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపిన వివరాలు మేరకు బుక్కరాయసముద్రానికి చెందిన మసూద్ వలీ అనే వ్యక్తి పొద్దుతిరుగుడు విత్తనాలు వ్యాపారం చేసి జీవనం సాగించేవాడు. వ్యాపారం నిమిత్తం ఇన్నోవా వాహనం కొన్నాడు. గురువారం రాత్రి ఇంటి వద్ద వాహనం పెట్టి లాక్ వేశాడు. శుక్రవారం వేకువజామున గుర్తుతెలియని దుండగలు ఇన్నోవా వాహనం అద్దాలను పగలుకొట్టి లాక్ తీశారు. అనంతరం నకలీ లాక్ పెట్టి ఎత్తుకెళ్లారు. బాధితుడు శుక్రవారం ఉదయం లేచి చూసే సరికి వాహనం కనిపించకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనపై బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం


వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు

గార్లదిన్నె: మండలంలోని కోటంక గ్రామంలో వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేకంగా అలంకరించి మహిళలచే వరలక్ష్మీ వ్రతం చేయించారు. మహిళలందరికీ దేవాలయం ఆధ్వర్యంలో ఉచితంగా పూజా సామగ్రిని అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

యల్లనూరు : వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారు వారంలోగా నిర్మించుకోవాలని ఈఓఆర్డీ శివాజీరెడ్డి కోరారు. మల్లాగుండ్ల పంచాయతీలో శుక్రవారం ఇంటింటికి తిరిగి వ్యక్తిగత మరుగుదొడ్ల వివరాలను తెలుసుకొని నిర్మాణాలు పూర్తిచేసుకున్నట్లయితే బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. లింగారెడ్డిపల్లి, గడ్డంవారిపల్లి గ్రామాల్లో కూడా మరుగుదొడ్లు లేని వారు ఎవరైనా ఉన్నట్లయితే వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీతో పాటు ఫీల్డుఅసిస్టెంటు ఉన్నారు.

శింగనమలలో : మండల వ్యాప్తంగా మరుగుదొడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ జయరాములు కోరారు. శుక్రవారం సీ బండమీదపల్లి, పెరవలిలో మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్డు నిర్మాణం అయిన వెంటనే బిల్లులు లబ్ధిదారులు ఖాతాల్లోకి జమవుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీలత, ఏపీఓ ఓబన్న, ఏపీఎం నీలామణి పాల్గొన్నారు.


నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న ఈఓఆర్డీ

డిగ్రీలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

తాడిపత్రిరూరల్ : బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరేందుకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోఆర్డినేటర్ వెంకటరాముడు కోరారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్, ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్ డిప్లొమా, రెండు సంవత్సరాల ఐటీఐ పూర్తిచేసినవారు, 2014, 2015, 2016, 2017సంవత్సరాల్లో అర్హత పరీక్షల్లో పాసైనవారు అర్హులన్నారు. బీఏ, బీకాం కోర్సుల్లో చేరేందుకు రూ.2,150, బీఎస్సీ ఎంపీసీలో చేరేందుకు రూ.5,350, బీజడ్‌సీలో రూ.5,750 ఫీజు చెల్లించాలన్నారు. ఆసక్తిగలవారు 9492411378 నెంబర్‌కు ఫోన్‌చేయాలని, లేదా కళాశాలలో సంప్రదించవచ్చని తెలిపారు. మొదటి, రెండో, మూడో సంవత్సరం ఫీజు 24వ తేదీ లోపు చెల్లించాలని ఆయన తెలిపారు.

దేవాలయాలను పునర్నిర్మించండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

తాడిపత్రిరూరల్ : కృష్ణానది పుష్కరాల సందర్భంగా విజయవాడలోని సుమారు 45 దేవాలయాలను ప్రభుత్వం దౌర్జన్యంగా ధ్వంసం చేసిందని బీజేపీ చొరవతో తిరిగి నిర్మిస్తామని ప్రభుత్వం అప్పట్లో చెప్పిందన్నారు. కానీ ఇంతవరకు వాటి ప్రస్తావన తీసుకురాకుండా ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని వీహెచ్‌పీ జిల్లా సేవాప్రముఖ్ రామాంజనేయులు ఆరోపించారు. ఇందుకు నిరసనగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా సహాయ కార్యదర్శి గణేష్‌బాబు, నరసింహులు, రాజశేఖర్, బీజేపీ నాయకులు ఆంజనేయులు, నాగేశ్వరరావు, వీరభద్ర పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి



మృతిచెందిన రైతు రాజారెడ్డి

పెద్దవడుగూరు : మండలంలోని కాశేపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి(45) అనే రైతు గుండెపోటుతో శుక్రవారం మృతిచెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు రాజారెడ్డి తనకున్న పది ఎకరాల పొలంలో పత్తిపంట సాగుచేశాడు. రెండురోజులక్రితం వర్షాలు రావడంతో పంటకు శుక్రవారం రసాయనిక ఎరువులు వేశాడు. అనంతరం ఇంటికి వచ్చి మరో పొలానికి రసాయనిక ఎరువులను ఎద్దులబండిలో వేసి పంపించాడు. ఉన్నట్లుండి గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. భార్య, తల్లి గమనించి చుట్టుపక్కలవారి సాయంతో గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కొట్టాలపల్లిలో నాకాబందీ



ఇంటిలో సోదాలు చేస్తున్న పోలీసులు

పెద్దపప్పూరు : మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున డీఎస్పీ చిదానందరెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐలు శ్రీహర్ష, సురేష్‌బాబు ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లలో సోదాలు చేశారు. అనంతరం గడ్డివాములు, కల్లాల్లో సోదాలు నిర్వహించారు. గ్రామంలోని ఇరువర్గాల వారిని పిలిపించి ఎస్ఐలు అవగాహన కల్పించారు. చిన్నచిన్న తగాదాలుంటే సామరస్యంతో పరిష్కరించుకోవాలని, లేదంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయాలన్నారు. అలా కాకుండా ఘర్షణలకు దిగితే కేసులు నమోదు చేస్తామన్నారు.

వందశాతం పంటలు నమోదు చేయాలి

తాడిపత్రిరూరల్ : మండలంలో వందశాతం పంటల నమోదును వీఆర్వోలు చేయాలని శుక్రవారం తహసీల్దార్ యల్లమ్మ సూచించారు. వారంరోజుల్లో నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు.

పట్టణ పోలీస్‌స్టేషన్‌పై ఎస్పీ ప్రత్యేక దృష్టి

పలు ఫిర్యాదులపై ఆరా

తాడిపత్రి : పట్టణ పోలీస్‌స్టేషన్‌పై ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారని విశ్వసనీయ సమాచారం. వివిధ వర్గాల నుంచి పట్టణ పోలీస్‌స్టేషన్‌పై వస్తున్న పలు ఫిర్యాదులపై ఆరాతీస్తున్నారని తెలిసింది. ప్రధానంగా పోలీస్‌స్టేషన్‌తో పలువురు సిబ్బందికి విడదీయరాని బంధం ఉందన్న ప్రచారం సాగుతోంది. పోలీస్‌స్టేషన్‌ను అంటిపెట్టుకొని విధులు నిర్వహించేందుకు ఎక్కువమంది ఆసక్తిచూపుతున్నారని ఎస్పీ దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. గతంలో ఇక్కడ పనిచేసిన వారు బదిలీపై వెళ్లినా ఏదో ఒక నెపంతో తిరిగి ఇక్కడికే వస్తున్నారని సమాచారం. గతంలో అనేక ఆరోపణలతో వెళ్లిన వారు సైతం తిరిగి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయించుకొని విధులు నిర్వహిస్తున్నారు. వీరు తప్ప పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చేందుకు జిల్లాలో మిగిలిన పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్నవారు రారా అంటూ ఒకరిద్దరు ఎస్పీకి పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారని విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం ఎస్పీ దృష్టికి వెళ్లిన వారిలో రామచంద్రారెడ్డి, రాజశేఖర్, జగదీష్, శివారెడ్డిలతో పాటు మరికొందరు ఉన్నారని తెలిసింది. గతంలో వీరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లినవారు కావడం గమనార్హం. తాడిపత్రి పరిసర మండలాల్లో పనిచేస్తూ తిరిగి బదిలీపై ఇక్కడికి వచ్చారని సమాచారం. ఇలాంటివారు తాడిపత్రి సర్కిల్‌లో కూడా అనేకమంది ఉండడం గమనార్హం. తనకందిన ఫిర్యాదులను అనుసరించి ఎస్పీ ఎలాంటి చర్య తీసుకోనున్నారో వేచిచూడాలి.

పెన్నా నదికి చేరిన వర్షపునీరు



పెన్నానదిలో పారుతున్న వర్షం నీరు

తాడిపత్రిరూరల్ : మండలంలో శుక్రవారం రాత్రినుంచి కురుస్తున్న వర్షంతో పెన్నానదికి భారీగా నీరు చేరుతోంది. సజ్జలదిన్నె వంక నుంచి పెన్నానదికి వర్షపునీరు వస్తోంది. పెన్నానదికి ఆనుకొని ఉన్న పిల్లకాలువల నుంచి నీరు వచ్చి చేరుతోంది. పట్టణంలోని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ నీటితో భూగర్భజలాలు పెరిగి తాగునీటి సమస్య తీరుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దాబాపై పోలీసుల దాడులు

తాడిపత్రిరూరల్ : మండలంలోని అనంతపురం రోడ్డు సమీపంలో ఉన్న ఓ దాబాలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి సిబ్బందితో కలిసి దాడులు చేశారు. దాడుల్లో దాబా యజమాని సాయి కుమార్‌ను అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం రహస్యంగా దాబాల్లో ఉంచిన 23 మద్యం బాటిళ్లు, ఏడు బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దాబా యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మట్కాబీటరు అరెస్టు : మండలంలోని సజ్జలదిన్నె క్రాస్ వద్ద శుక్రవారం ఉదయం మట్కా రాస్తున్న నరేంద్రరెడ్డిపై ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. అతనినుంచి మట్కాచీటీలు, రూ.20వేలు స్వాధీనం చేసుకున్నారు. బీటరుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బెల్టుషాపుపై దాడి : మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలో మద్యం అమ్ముతున్నారన్న సమాచారం రావడంతో ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి సిబ్బందితో కలిసి దాడులు చేశారు. దాడుల్లో క్రిష్ణరంగయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతనినుంచి 25 మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



డాబా యజమాని అరెస్టు చూపుతున్న ఎస్ఐ

తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

తాడిపత్రిరూరల్ : మండలంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని సీనియర్ విద్యార్థులు జూనియర్లను ఆహ్వానించారు. కేక్ కట్ చేసి ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా వచ్చిన విద్యార్థులను ఆహ్వానం పలికారు. సెక్రెటరీ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ వందశాతం అడ్మిషన్లు సాధించినందుకు సీనియర్ విద్యార్థులు అధ్యాపకబృందాన్ని అభినందించారు. ప్రతిఒక్కరికీ చదువుతోపాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని, కళాశాలలో ఈ రెండింటిలో ముందంజలో ఉంటుందన్నారు. అంతకుముందు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషప్ప, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





కేక్ కట్‌చేస్తున్న కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, నృత్యం చేస్తున్న విద్యార్థినులు

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-40, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : డీజే (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: దర్శకుడు (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్ నందా (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: నక్షత్రం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం
(సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 350 హెచ్‌పీ గ్యాస్ : 330

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శనివారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఎంపీపీ రంగయ్య

యాడికి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ రంగయ్య కోరారు. శుక్రవారం మండలకేంద్రం నుంచి లక్షుంపల్లి, పచ్చారుమేకలపల్లి రహదారి వెంబడి రోడ్డుకిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ చెట్ల వల్ల చాలా ప్రయోజనాలున్నాయన్నారు. చెట్లు కాలుష్యాన్ని నివారిస్తాయని, సకాలంలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీయం హేమలత, ఉపాధిహామీ ఏపీఓ మద్దిలేటి, టీడీపీ నాయకులు నాగమునిరెడ్డి, నరసింహులు, కులశేఖర్‌నాయుడు, హరి పాల్గొన్నారు.

15 మంది బైండోవర్

యాడికి : మండలంలోని నగరూరు గ్రామానికి చెందిన 15 మందిని తహసీల్దార్ బ్రహ్మయ్య ఎదుట శుక్రవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ కత్తిశ్రీనివాసులు తెలిపారు. గ్రామంలోని ఎస్సీకాలనీలో రస్తా విషయమై తరచూ ఘర్షణలు పడుతుండటంతో నారాయణస్వామి, నాగేంద్ర, రామాంజనేయులు, వీరాంజనేయులుతో పాటు 15 మందిని బైండోవర్ చేశామన్నారు. మరోసారి ఘర్షణలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం రోజు అందరూ హాజరుకావాలి

తాడిపత్రి : మున్సిపల్ కార్యాలయంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కౌన్సిలర్లు, సిబ్బంది తప్పక హాజరుకావాలని శుక్రవారం కమిషనర్ శివరామక్రిష్ణ కోరారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా హాజరవుతారని ఆయన తెలిపారు.

విద్యుత్ సమస్య తీర్చండి

తాడిపత్రిటౌన్ : స్థానిక నందలపాడులో ఉన్న జూటూరు కాలనీవాసులు తమ కాలనీలో వారంరోజులుగా విద్యుత్ సమస్య వేధిస్తోందని శుక్రవారం ట్రాన్స్‌కో కార్యాలయానికి వచ్చిన ఏడీఈ నాగరాజుకు వివరించారు. వారం రోజులుగా కరెంటు వస్తూపోతూ ఉందని, సరిగా ఉండడంలేదని, దీనివల్ల రాత్రివేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

పలు గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ

తాడిపత్రిరూరల్ : మండలంలోని వెంకటాంపల్లి, భోగసముద్రం, కావేటిసముద్రం గ్రామాల్లో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ యల్లమ్మ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. రైతుల వద్దనుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని అక్కడే పరిష్కరించినట్లు తహసీల్దార్ తెలిపారు. రైతులు భూసమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి


సమావేశంలో మాట్లాడుతున్న రజకసంఘం జిల్లా కార్యదర్శి లింగమయ్య, తదితరులు

యాడికి : రజకులకు ఎస్సీ జాబితాలో చేర్చాలని అనంతపురం జిల్లా రజక వృత్తిదారుల సమైక్య సంఘం ప్రధాన కార్యదర్శి లింగమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా వెనుకబడిఉన్నారని, వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. రజకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వమే దోబీఘాట్‌లను నిర్మించి నీటిసౌకర్యం, ఉచిత కరెంటు అందివ్వాలని, ఇళ్లులేని రజకులందరికీ ఇళ్లస్థలాలిచ్చి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. రజకుల సమస్యలపై 18వ తేదీన జిల్లాకేంద్రంలోని లలిత కళాపరిషత్‌లో మహాసభ నిర్వహిస్తున్నామని, సభకు కులస్థులంతా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, మండల నాయకులు లక్ష్మన్న, రాముడు, గిరి, సూరప్ప, సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేయించండి


ఎంఆర్ వ్యాక్సిన్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ అనిల్‌కుమార్

పెద్దవడుగూరు : చిన్నారులందరికీ ఎంఆర్ టీకాలు వేయించాలని కిష్టిపాడు ప్రాథమిక వైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి కోరారు. మండలంలోని మల్లేపల్లి, బుర్నాకుంట, బందార్లపల్లి, కదరగుట్టపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన 15 సంవత్సరాల్లోపు పిల్లలకు ఎంఆర్ టీకాలు వేశారు. ముప్పాలగుత్తిలో టీకా వేసే కేంద్రాన్ని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ అనిల్‌కుమార్ పరిశీలించారు. పిల్లలందరికీ ఎంఆర్ టీకాను తప్పనిసరిగా ఏయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంఓ రామచంద్ర, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో తేలికపాటి వర్షం

యల్లనూరు : మండలంలో శుక్రవారం తెల్లవారుజామున తేలికపాటి వర్షం కురిసింది. యల్లనూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో రాత్రి 12.30నుంచి 1.30గంటల వరకు వర్షం కురిసింది. ఈ వర్షంతో ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ, మినుము, మొక్కజొన్న పంటలకు కొద్దిపాటి ఉపశమనం లభించింది.

కోడిమర్రిలో జ్వరాలు

యల్లనూరు : మండలంలోని కోడిమర్రి గ్రామంలో జ్వరాలు అధికంగా కనిపిస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. నాలుగైదు రోజుల నుంచి ఈ జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. చలితో పాటు తలనొప్పి, జ్వరాలు వస్తున్నాయని చెబుతున్నారు. యల్లనూరు ఆరోగ్యసిబ్బంది మాత్రం గ్రామంలో దోమలు అరికట్టడానికి ఫాగింగ్ చేశారు.




ప్రత్యేక అలంకరణలో రాజరాజేశ్వరీదేవి, ఆనంవెల్లి, కన్యకాపరమేశ్వరీదేవి అమ్మవార్లు

ఆలయాలకు శ్రావణ శుక్రవార శోభ

తాడిపత్రిటౌన్ : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. బుగ్గరామలింగేశ్వర ఆలయంలోని రాజరాజేశ్వరి దేవి అమ్మవారు, చింతల వెంకటరమణస్వామి ఆలయంలో ఆనందవల్లి అమ్మవారు, కన్యకపరమేశ్వరిదేవి, గాయత్రిమాత, చౌడేశ్వరిదేవి, సుంకులమ్మ, గంగమ్మ, పెద్దమ్మతల్లి దేవాలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవార్లను వెండి ఆభరణాలతో విశేషంగా అలంకరించారు. కుంకుమార్చన, మహామంగళహారతి, అర్చన, అభిషేకం తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు.




విశేషాలంకరణలో సుంకులమ్మ, పెద్దమ్మ గంగమ్మ అమ్మవార్లు

బీఏఎస్‌కు 1335 దరఖాస్తులు

అనంతపురం సెంట్రల్: గిరిజన విద్యార్థుల కోసం కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్‌లో ప్రభుత్వం ద్వారా విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీఏఎస్ (బెస్ట్ అవెలబుల్ స్కూల్స్)పథకాన్ని గడువు ముగిసే సమయానికి 1335 దరఖాస్తులు అందాయి. 2017-18 ఏడాదికి సంబంధించి 481 సీట్లు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. అందులో 3,5,8 తరగతుల్లో విద్యార్థులకు న్యాయం చేసేలా ఉత్తర్వులు జారీ కావడం జరిగింది. అందులో భాగంగా 3వ తరగతికి 726, 5వ తరగతికి 663, 8వ తరగతికి 346 దరఖాస్తులు వచ్చాయి. గురువారం దరఖాస్తుల గడువు ముగియడంతో శుక్రవారం నుంచి స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనలో సిబ్బంది నిమగ్నమయ్యారు. 15వ తేదీలోపు దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు గిరిజన సంక్షేమ శాఖాధికారి కొండలరావు తెలిపారు. 19న షెడ్యూల్‌కు అనుగుణంగా తుది జాబితా ప్రకటిస్తామన్నారు.

నిరుపేదలకు భూములు పంపిణీ చేయండి


పుట్లూరు : మండలంలోని అరకటవేముల గ్రామంలో భూమి కొనుగోలు పథకం కింద గతంలో దరఖాస్తు చేసుకున్నామని, అవి వివిధ కారణాలతో నిలిచిపోయాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి లబ్ధిదారులకు భూములు పంపిణీ చేయాలని తహసీల్దార్ పుల్లన్నను బాధితులు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అరకటవేముల ఎస్సీ కుటుంబాల లబ్ధిదారులు 40 మంది ఆయనకు అర్జీ ఇచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కుటుంబానికి మూడెకరాల చొప్పున భూములు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అనసూయమ్మ, లక్ష్మీదేవి, పుల్లమ్మ, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పేదలకు వరం : వైస్ చైర్మన్

తాడిపత్రి : చంద్రన్న బీమా పేదప్రజలకు వరమని మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిపాలెంలో శుక్రవారం బాధిత కుటుంబాలకు చంద్రన్న బీమా ఆర్థికసహాయాన్ని ఆయన అందచేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న చంద్రన్నబీమా పథకం వల్ల లక్షలాదిమంది బాధిత కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. ప్రమాదవశాత్తు చనిపోతే రూ.5లక్షలు, సాధారణ మరణమైతే రూ.30వేల చొప్పున ప్రభుత్వం ఆర్థికసాయం అందచేస్తోందన్నారు. పేదప్రజలకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారావారి చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని అమలుచేస్తున్నారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రతిఒక్కరికీ ప్రమాదబీమా వర్తింపచేయాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి లక్షమందికి బీమా ప్రీమియం చెల్లించారన్నారు. ఆయన చలువ వల్ల పట్టణంలో అనేకమంది బాధిత కుటుంబాలు ఆర్థికసాయాన్ని పొందాయన్నారు. చంద్రన్నబీమా పథకం కింద రోడ్డుప్రమాదంలో మృతిచెందిన ధనుంజయ కుటుంబం, అనారోగ్యంతో మృతిచెందిన హాజీవలి కుటుంబానికి చెందిన లక్ష్మీదేవి, గౌసియాలకు మొదటి విడతగా రూ.5వేల చొప్పున ఆర్థికసాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో వార్డు కన్వీనర్ షెక్షావలి, పార్టీ అధికార ప్రతినిధి షెక్షావలి, బీమా మిత్ర పర్వీన్ పాల్గొన్నారు.


బాధితురాలికి నగదును అందజేస్తున్న వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా

బాదన్న కుటుంబికులకు ఎంపీ జేసీ పరామర్శ


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ జేసీ, టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్: వాల్మీకి సమాఖ్య డైరెక్టర్ బాదన్న ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. టీడీపీ నాయకులు ఉన్నం మారుతీచౌదరి, చౌళం మల్లికార్జున, ఆర్జీ శివశంకర్, బీకే గోవిందప్ప, జేసీ రామన్న, జయం పురుషోత్తం తదితరులతో కలిసి ఎంపీ.. బాదన్న ఇంటికెళ్లారు. కుటుంబికులను పరామర్శించారు. ఎంపీ మాట్లాడుతూ.. అంచెలంచెలుగా బీసీ నాయకుడిగా ఎదిగిన బాదన్న.. ఇతరులకు సాయం చేయబోయి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. రాజకీయ నాయకుడు తమ దగ్గరికి వచ్చే వారికి సాయం చేయాలనుకుంటాడనీ, ఇలా కూడా ముప్పు వాటిల్లుతుందని గ్రహించలేకపోయారన్నారు. బాదన్న కుటుంబానికి పార్టీతోపాటు తామందరం అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొల్లాపురప్ప, నారాయణ, గోరినాథ్‌రెడ్డి, రమేష్, రమణ పాల్గొన్నారు.

సినిమా గ్రాఫ్

ఉరవకొండ

మల్లేశ్వరి	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
బాలాజీ	: నేనే రాజు నేనే మంత్రి

రేపు వీరభద్రస్వామి కల్యాణోత్సవం

ఉరవకొండ: మండల కేంద్రంలో వెలసిన వీరభద్రస్వామి ఆలయంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి కల్యాణోత్సవాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కేశన్న, ఆలయ అభివృద్ధి కమిటీ బండయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం, ఉత్సవమూర్తుల ఊరేగింపు అనంతరం ఉదయం 11 గంటలకు కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మిరప, పత్తి సాగులో రైతుల నిమగ్నం


పొలంలో విత్తనం వేస్తున్న కూలీలు

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు, హావళిగి, కరకముక్కల, వేల్పుమడుగు, విడపనకల్లు, గడేకల్లు గ్రామాల్లో రైతులు పత్తి, మిరప విత్తనాన్ని సాగు చేశారు. రెండు రోజులుగా వర్షాలు పడుతుండటంతో పొలాలు పదును అయ్యాయని విత్తన సాగును మొదలు పెట్టారు. విత్తన సాగుతో పొలాలు రైతులు, కూలీలతో కళకళలాడాయి. త్వరలోనే జీబీసీకి నీళ్లు వస్తున్నాయని పత్తి, మిరప సాగు చేస్తున్నట్లు పలువురు రైతులు తెలిపారు.


ఖరీఫ్ పంటలకు ఊపిరి


వర్షం రాకతో పచ్చగా కళకళలాడుతున్న వేరుశనగ పైరు

- మండలంలో తేలికపాటి వర్షం
- రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

బెళుగుప్ప: అరకొర తేమలోనే సాగు చేసిన ఖరీఫ్ పంటలకు ప్రస్తుతం కురుస్తున్న తేలికపాటి వర్షాలు ఊపిరిపోస్తున్నాయి. సాగు చేసినప్పటి నుంచి చినుకు జాడలేక ఎండిపోతున్న పంటలకు గురువారం కురిసిన వర్షం ప్రాణం పోసింది. ఎండిపోతున్న వేరుశనగ, ఆముదం, కంది పంటలు కాస్త కోలుకుని పచ్చరంగు సంతరించుకున్నాయి. మండలంలో ప్రతిఏటా 45వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగుచేసేవారు. అయితే ఈ ఏడాది అరకొర వర్షానికే మండలంలోని బెళుగుప్పతండా, విరుపాపల్లి, బెళుగుప్ప, కాలువపల్లి, తదితర గ్రామాల్లో పంటలు సాగుచేశారు. శీర్పి, కోనంపల్లి, అంకంపల్లి, దుద్దేకుంట, నక్కలపల్లి, తదితర గ్రామాల్లో నేటికీ పంటలు సాగుచేయలేదు. 4,333హెక్టార్లలో వేరుశనగ పంట, 1042హెక్టార్లలో ఆముదం, 520హెక్టార్లలో కంది, 20హెక్టార్లలో ఉద్దులు, 25హెక్టార్లలో పెసర పంట సాగు చేయగా, ఈ పొలాలను ఈ క్రాపింగ్ చేసినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. ప్రస్తుతం పంటలకు తెగుళ్ల సోకకుండా అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు మున్ముందు వర్షాలు కురిస్తే ఈ ఏడాది ఆశాజనకంగా దిగుబడులు సాధించి కష్టాల నుంచి గట్టెక్క వచ్చని రైతులు ఆశగా ఉన్నారు.

ఈ వర్షంతో ఎంతో మేలు



అదునుకు పదును కానందున వేరుశనగ పంట సాగుచేయలేదు. మాకున్న పది ఎకరాల ఎర్రనేల భూమిలో ప్రస్తుతం కురిసిన వర్షానికి తేమ కావడంతో ఉలవపంట వేస్తాం.

-తిమ్మప్ప, రైతు, శీర్పి.

రెండు మూడు వర్షాలు కురిస్తే చాలు



నేను ఏడు ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేశా. గత నాలుగైదేళ్లుగా పెట్టుబడులు కూడా దక్కలేదు. గురువారం కురిసిన తేలికపాటి వర్షంతో పంట పూతదశకు వచ్చింది. మున్ముందు రెండు మూడు వర్షాలు కురిస్తే గట్టెక్కవచ్చు.

- చాంప్లా నాయక్, రైతు, బెళుగుప్పతండా .

ప్రత్యామ్నాయ పంటలకు అనుకూలం



వేరుశనగ సాగుకు అదును దాటింది. ఇప్పుడు వేసినా దిగుబడులు వచ్చే అవకాశాలు లేవు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టిసారించాలి. ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయ పంటల సాగుకు 90శాతం విత్తనాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

- పృథ్వీసాగర్, వ్యవసాయాధికారి.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : డీఎస్పీ


ఏఎస్ఐకు హెల్మెట్‌ను అందజేస్తున్న డీఎస్పీ, ఎస్ఐ

ఉరవకొండ: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పని సరిగా ధరించాలని డీఎస్పీ శ్రీధర్‌రావు పేర్కొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం పోలీసు సిబ్బందికి డీఎస్పీ హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. హెల్మెట్లు, సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదాల నుంచి బయటపడవచ్చునన్నారు. అధిక లోడ్‌తో వెళ్లే ఆటోలను సీజ్ చేయాలని ఎస్ఐ నగేష్‌బాబును ఆదేశించారు.హెల్మెట్ల పంపిణీకి ఆర్థిక సహాయం అందించేందుకు ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ నిర్వాహకుడు అవినాష్, ఏఎస్ఐలు హెడ్‌కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రైతు సేవలో రెవెన్యూ శాఖ

బెళుగుప్ప: భూ సమస్యల పరిష్కారా నికే ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ వెంకటాచలపతి తెలిపారు. మండలంలోని గుండ్లపల్లిలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామసభలో 1-బి, అడంగల్ సమస్యలను పరిష్కరించాలంటూ రెండు అర్జీలు వచ్చినట్లు వీఆర్ఓ రమేష్‌బాబు తెలిపారు. ఈ గ్రామసభలో తహసీల్దార్, వీఆర్ఓతో పాటు ఆర్ఐ భాగ్యమ్మ, టీడీపీ నాయకులు రమేష్, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

తహసీల్దార్ వెంకటాచలపతి


గుండ్లపల్లి వద్ద మొక్కలు నాటుతున్న తహసీల్దార్, వెలుగు అధికారులు

బెళుగుప్ప : మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తహసీల్దార్ వెంకటాచలపతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో వెలుగు శాఖ ఆధ్వర్యంలో వనం - మనం కార్యక్రమంలో భాగంగా శ్రీరంగాపురం, నక్కలపల్లి, గుండ్లపల్లి, బెళుగుప్పతండాల వద్ద రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మొక్కలను నాటి వదిలి వేయకుండా వాటి సంరక్షణ బాధ్యతలు కూడా తీసుకుంటేనే సత్ఫలితాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వెలుగు శాఖ ఏరియా కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, ఏపీఎం నాగేంద్రప్ప, ఆర్ఐ భాగ్యమ్మ, వీఆర్ఓ రమేష్‌బాబు, సీసీ వెంకటస్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీబాయి, టీడీపీ నాయకులు గుండ్లపల్లి రమేష్, శీర్పి మల్లికార్జున, వెలుగు సిబ్బంది శివ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ఉరవకొండ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, కవితా పోటీలను నిర్వహించారు. వ్యాస రచన పోటీల్లో భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉద్యమాల పాత్ర అనే అంశంపై పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి రాగదీపిక, ద్వితీయ బహుమతి మౌనిక, తృతీయ బహుమతి పావని సాధించారు. వక్తృత్వ పోటీల్లో పావని మొదటిస్థానం, ద్వితీయ స్థానం చందన, తృతీయ స్థానం రామాంజినమ్మ సాధించారు. కవితా పోటీల్లో మొదటిస్థానం అనిల్‌కుమార్, రెండవ స్థానం నబీరసూల్ సాధించారు. వీరికి ఆగస్టు 15వ తేదీన ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు కోదండరాముడు, తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి'

విడపనకల్లు: మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశా లలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని నియోజకవర్గం దండోరా నాయకులు తహసీల్దారు శంకరయ్యకు శుక్ర వారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దండోరా నాయకుడు ఎర్రిస్వామి మాట్లాడుతూ దండోరా నాయకుల ఆధ్వర్యంలో వీ కొత్తకోట, కరకముక్కల, పాల్తూరు గ్రామాల్లోని ప్రభుత్వ పా ఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించామన్నారు. నాణ్య మైన భోజనం లేక పోవడంతో విద్యార్థులు తినలేక పడేస్తున్నారన్నారు. విడపనకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా లేక పోవడంతో విద్యార్థులు పడేస్తున్న అన్నాన్ని గ్రామంలోని కొంత మంది పాడి పశువుల యజమానులు తీసుకెళ్తున్నారన్నారు. మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయడం లేదన్నారు. దీంతో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలకు ఉదయం ఆలస్యంగా వచ్చి సాయంత్రం మూడు గంటలకే తాళాలు వేసుకుని వెళ్తున్నారన్నారని తెలియజేశారు.

'మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయండి'

ఉరవకొండ: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ శివకుమార్ లబ్దిదారులకు సూచించారు. మండలంలోని కొకుంట్ల, లత్తవరం, బూదగవి గ్రామాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. కొకుంట్ల గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు మార్కింగ్ ఇచ్చారు.

పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లిస్తామన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మూడు వేల దాకా వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్ వాక్సినేషన్


కొనకొండ్లలో టీకా వేస్తున్న ఆరోగ్య సిబ్బంది


టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది(కూడేరు)

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 11 అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీహెచ్‌ఈఓ శ్రీరాములు, వెంకటేశ్వర్లు, ఏపీఎంఓ మరియాదాసు, ఆరోగ్య సిబ్బంది గ్రేసి, జ్యోతి, పద్మావతి, గాయత్రి, శంకరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు వైద్య సిబ్బంది శుక్రవారం ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు స్పందన మాట్లాడుతూ ఎమ్మార్ వ్యాక్సిన్ పిల్లలకు వేయించడం వల్ల తట్టు, పొంగు వ్యాధులను అరికట్టవచ్చన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకర్, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కూడేరు : మండలంలోని పలు గ్రామాల్లో మీజిల్స్, రూబెల్లా వ్యాధి నివారణకు ఎంఆర్ టీకాలు చిన్నారులకు వేశారు. శుక్రవారం కొర్రకోడు హంసపల్లి, జల్లిపల్లి, ఉదిరిపికొండ, పీఏబీఆర్ డ్యాం గ్రామాల్లో చిన్నారులకు టీకాలు వేసినట్లు డాక్టర్ తిప్పయ్య తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్వైజర్లు నాగేంద్రప్రసాద్, శాంతకుమారి, సరోజమ్మ, ఏఎన్ఎంలు కరుణమ్మ, హనుమక్క, సువర్ణ, పద్మావతి, అనసూయమ్మ, తిరుమలేశ్వరి, కవిత, మురళి పాల్గొన్నారు.